ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 04.01.2026 | సంపుటి :12 | సంచిక : 166 | పేజీలు :12 | వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## కేసీఆర్‌కు బాధ్యత లేదా?

# సభకు ఎందుకు రాడు?



ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా.. సభల్లో మాట్లాడిన దానికంటే అసెంబ్లీలో ప్రసంగించిన వాటికి విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం గతంలో బీఆర్ఎస్ నేతలు అవమానించినప్పటికీ కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్ కూడా సభకు రాకుంటే రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుంది. చట్ట సభలంటే ఆయనకు చిన్నచూపు..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సభల్లో మాట్లాడినదానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది
- ఎంతో అనుభవం ఉన్న కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా
- రెండేళ్లుగా ఆయన సభకు రాకపోవడం విచారకరం
- నాడు పార్టీ కంటే.. నా ప్రాంతమే ముఖ్యమని బయటికొచ్చా
- అసెంబ్లీలో 'నీళ్లు-నిజాలు'పై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం

**కృష్ణా జలాలపై ఆయన మాట్లాడగానే మేం అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాం**
**299 టీఎంసీలకు చాలని కేసీఆర్ చేసిన సంతకం తెలంగాణకు మరణశాసనం**
**పార్టీ కార్యాలయాల్లో ఇష్టారీతిన మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది**
**పాలమూరును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి తీరని అన్యాయం చేశారు**

హైదరాబాద్(జనంసాక్షి):కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు."ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్ల లోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడినదానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది.

మిగతా 2లో..

## సమైక్య రాష్ట్రం కంటే బీఆర్ఎస్ హయాంలోనే జలదోపిడీ

**'కాళేశ్వరానికి' ప్రాధాన్యమిచ్చి 'పాలమూరు'ను పక్కకు పెట్టారు**

- కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసింది బీఆర్ఎస్ పెద్దలే..
- పాలమూరు ఎత్తిపోతల మోటార్‌ను కేసీఆర్ ఆన్ చేసిన తెల్లారే.. ఆఫ్ చేశారు
- ఏపీ జలాలు తరలిస్తుంటే గత పాలకులు చూస్తూ కూర్చున్నారు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్(జనంసాక్షి):పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర

మిగతా 2లో..

**కరువు జిల్లా పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు..**

## పాలమూరు రంగారెడ్డికి సత్వర అనుమతులు ఇవ్వాలి

- జలవివాదాలు పరిష్కారం అయ్యేవరకు బనకచర్ల, నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు
- శాసనసభ ఏకగ్రీవ తీర్మానం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తీవ్ర కరువు ప్రాంతం, అత్యధిక వలసలకు గురైనటువంటి ప్రాంతం.. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, నాటి ప్రభుత్వం పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (పీఆర్ఎల్ఐఎస్)ను చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత గత పదేళ్ళలో ఈ ప్రాజెక్టు నిర్మాణంలో సరియైన రీతిలో పురోగతి లేకపోవడం వల్ల ప్రాజెక్టు అంచనాలు,

మిగతా 2లో..

### వెనెజువెలాపై అమెరికా

# భీకర దాడులు

**అమెరికా నిర్బంధంలో అధ్యక్షుడు మదురో**

**శనివారం తెల్లవారుజామున ఏడు చోట్ల భారీ పేలుళ్లు**



- దేశంలో అత్యయిక పరిస్థితి విధింపు
- ట్రంప్ ఆదేశాలతోనే తమ సైన్యంతో దాడులు చేశామన్న అగ్రరాజ్యం

కరాకస్(జనంసాక్షి):వెనెజువెలా బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అగ్రరాజ్యం అమెరికా ఈ దాడులకు దిగింది. రాజధాని కరాకస్‌లో శనివారం తెల్లవారుజామున ఏడు చోట్ల భారీ పేలుళ్లు సంభవించాయి. దీంతో దేశంలో అత్యయిక పరిస్థితి విధించాల్సిన పరిస్థితి తలెత్తింది. ట్రంప్ ఆదేశాలతోనే తమ సైన్యం ఈ దాడులు చేస్తోందని అమెరికా ధ్రువీకరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సైనిక స్థావరాలు, పౌర నివాసాలే లక్ష్యంగా అమెరికా శనివారం దాడులకు పాల్పడినట్లు వెనెజువెలా వెల్లడించింది. దీంతో సైనిక స్థావరాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలిపింది. దాడులు జరిగిన ప్రదేశాల్లో పరిస్థితిని సమీక్షించడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. ఈ దాడులతో దేశంలో జాతీయ అత్యయిక పరిస్థితి విధిస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు. ఈ దాడులకు వ్యతిరేకంగా వీధుల్లోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మిగతా 2లో..





## మదురో మా కస్టడీలోనే..

- వెనెజువెలా అధ్యక్షుడిని ఆయన భార్యతో సహా అదుపులోకి తీసుకుని దేశం వెలుపలకు తరలించాం
- ప్రకటించిన ట్రంప్
- వారు సజీవంగా ఉన్నారని తెలియజేసేలా ఆధారాలు ఇవ్వండి
- అమెరికాను డిమాండ్ చేసిన ఉపాధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్

2లో..

## మీరప్పుడు చేసిందే.. మీమిప్పుడు చేస్తున్నాం

**ఆనాడు విపక్షంలో ఉన్నప్పుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు మీరు హాజరయ్యారా?:హరీశ్ రావు**



హైదరాబాద్(జనంసాక్షి):మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు

మిగతా 2లో..

## కొండగట్టు నాకు పునర్జన్మ ఇచ్చింది

- అంజనేయ స్వామి ఆలయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2లో..



**మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ సభ్యుడు**



## బర్సే సుక్కా లొంగుబాటు

- రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు కూడా..
- ఆయుధాలు, నగదు స్వాధీనం.. వాటిలో హెలికాప్టర్‌లను సైతం కూల్చే భారీ ఆయుధం
- మీడియాకు వివరాలు వెల్లడించిన రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): మావోయిస్టు అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు.' 'దేవా.. హిడ్మా సొంత

మిగతా 2లో..



## సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి**

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

సుక్మా (జనంసాక్షి):ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు.మావోయిస్టుల

మిగతా 2లో..

## కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధమే

**తమిళనాట విజయ్ పార్టీ సంచలన ప్రకటన**



చెన్నై(జనంసాక్షి):తమిళనాట పొలిటికల్ హీట్ వేడెక్కింది. ఈ ఏడాది అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి పార్టీలన్నీ గెలుపుకోసం ప్రణాళికలు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిల్మ్ స్టార్ విజయ్ స్థాపించిన విజయ్ తమిళగ వెట్రి కజగం (టీవీకే) పొత్తులపై ఆపార్టీ అధికార ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. టీవీకే అధికార ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ "సెక్యులరిజం భావజాలంలో కాంగ్రెస్, టీవీకే సహజంగానే మిత్రులు, మతతత్వానికి రెండు పార్టీలు వ్యతిరేకులు, ఆ విషయాలలో రెండు పార్టీలు సహజంగానే భాగస్వాములు అంతేకాకుండా రాహుల్ గాంధీ, విజయ్ ఇద్దరు మంచి మిత్రులు ఈ విధంగా చూస్తే కాంగ్రెస్, టీవీకే రెండు పార్టీలు పొత్తుపెట్టుకోవడానికి చాలా అవకాశాలున్నాయి". అని ఆయన అన్నారు. కానీ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితుల అక్కడి కాంగ్రెస్ నేతలు పొత్తుకు అంగీకరించకపోవచ్చు అని తెలిపారు. ఒకవేళ రెండు పార్టీల మధ్య ఒప్పందం జరిగితే మైనార్టీల ఓట్లతో పాటు బీజేపీ వ్యతిరేఖ ఓట్లను చీల్చకుండా ఒకే పార్టీ పొందవచ్చు అన్నారు. అయితే ఈ పొత్తుల వ్యవహారం, సీట్ల సర్దుబాటుల గురించి మాట్లాడడం

మిగతా 9లో..



## హామీల అమలు కోరితే అరెస్టు చేస్తారా?

**ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టు సరికాదు:కేటీఆర్**

హైదరాబాద్(జనంసాక్షి):హామీలను అమలు చేయాలన్న డిమాండ్‌తో అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన ఆటో డ్రైవర్ల ఐకాస నేతలు, వేలాది మంది ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను, ఆటో యూనియన్ల నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తోందని ఆరోపించారు. వేలాది మంది ఆటో డ్రైవర్లను రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం దుర్మార్గమైన చర్యగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రశ్నిస్తే, నిర్బంధాలు, అరెస్టులతో గొంతు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో యూనియన్ల నేతలు, ఆటో అన్నలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఇవాళ

మిగతా 2లో..

## ఆరేళ్ల చిన్నారిపై అమానుషం

- గ్యాంగ్‌రేప్ చేసి టెర్రస్‌పై నుంచి తోసేసిన ఇద్దరు వ్యక్తులు
- తీవ్రగాయాలు కావడంతో చిన్నారి మృతి

2లో..

## ర్యాగింగ్, లైంగిక వేధింపులతో రాలిన మరో విద్యాకుసుమం

- హిమాచల్‌ప్రదేశ్‌లో విద్యార్థిని మృతి ..యూజీసీ సీరియస్
- ఉన్నతస్థాయి విచారణ జరపాలని ఆదేశం

2లో..

## అన్నంలో విషం కలిపి చంపేయండి'

**హాస్టల్ వార్డెన్ ఆడియో సంభాషణ వైరల్..... సస్పెండ్ చేసిన కలెక్టర్**

## డిజిటల్ నేరాల కట్టడికి కీలక ముందడుగు

**10వేల మంది క్యాడెట్లతో సైబర్ వారియర్స్ ఏర్పాటుకు ఎన్‌సీసీ ప్రణాళికలు**



న్యూఢిల్లీ(జనంసాక్షి):సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలను అనుసరిస్తూ అమాయక ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. ఇలాంటి మోసాలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా.. ఇంకా పలువురు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మోసపోతున్నారు. ఈ నేరాలకు చెక్ పెట్టేలా ఎన్‌సీసీ ప్రణాళికలు రచిస్తోంది. 10వేల మంది క్యాడెట్లతో సైబర్ వారియర్స్‌ను ఏర్పాటుచేయాలని ప్రణాళికలు చేస్తున్నట్లు ఎన్‌సీసీ డీజీ లెఫ్టినెంట్ జనరల్ వీరేంద్ర వత్స్ వెల్లడించారు. వీరిని నేషనల్ డేటాబేస్‌తో లింక్ చేయనున్నారు. దీంతోపాటు ప్రకృతి విపత్తుల సమయంలో వేగంగా స్పందించేందుకు లక్ష మంది క్యాడెట్లకు 'యువ ఆపద మిత్ర'లుగా శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. వీరిని కూడా డేటా బేస్‌తో అనుసంధానిస్తామని చెప్పారు. దానివల్ల ఏదైనా విపత్తు సంభవించినప్పుడు వారి సేవలను వినియోగించుకునే వీలు ఉంటుందని దిల్లీలో నిర్వహించిన మీడియా కార్యక్రమంలో తెలిపారు. దేశవ్యాప్తంగా నాలుగైదు హబ్స్ ఏర్పాటుచేసి, ఇక్కడ

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 04.01.2026

## మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ సభ్యుడు బర్సే సుక్కా లొంగుబాటు

గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. 8, నాలుగు బ్యారేల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు.పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం” అని డీజీపీ తెలిపారు.

## సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు

## ర్యాగింగ్, లైంగిక వేధింపులతో రాలిన మరో విద్యాకుసుమం

- హిమాచల్‌ప్రదేశ్‌లో విద్యార్థిని మృతి .. యూజీసీ సీరియస్
- ఉన్నతస్థాయి విచారణ జరపాలని ఆదేశం

**సిమ్లా(జనంసాక్షి):** సీనియర్ల ర్యాగింగ్, ప్రొఫెసర్ లైంగిక వేధింపుల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో ఓ విద్యార్థిని మృతి చెందడంపై తీవ్ర దుమారం రేగుతోంది. ఈ ఘటనను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీవ్రంగా పరిగణించింది. ఈ కేసుపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని ఆదేశించింది ఇందుకుగాను ఒక నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటుచేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది.ధర్మశాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషాదకర ఘటనను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని యూజీసీ సీనియర్ అధికారి తెలిపారు. ర్యాగింగ్ వల్లే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందనే మీడియా నివేదికల ఆధారంగా సుమోటోగా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే, విద్యార్థినిది ఆత్మహత్య కాదని.. సాధారణ మరణం అని కళాశాల అధికారులు పేర్కొన్నట్లు వివరించారు. ఈ ఘటనపై పోలీసు విచారణ కొనసాగుతోందని.. యూజీసీ ఒక నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటుచేసిందన్నారు. దోషులను వదిలిపెట్టమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమన్నారు.

ర్యాగింగ్.. లైంగిక వేధింపులు..

కళాశాలలో డిగ్రీ చదువుతున్న బాధితురాలిపై ముగ్గురు సీనియర్ విద్యార్థినులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆమెపై దాడి చేశారు. మరోవైపు ప్రొఫెసర్ అశోక్‌కుమార్ ఆ విద్యార్థినిని లైంగికంగా వేధించేవాడు. దాడిలో గాయపడిన బాధితురాలు చికిత్స పొందుతూ.. డిసెంబరు 26న ఆస్పత్రిలో ప్రాణాలు కోల్పోయింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులను, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొం టున్న ప్రొఫెసర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ‘అన్నంలో విషం కలిపి చంపేయండి’..

**హాస్టల్ వార్డెన్ ఆడియో సంభాషణ వైరల్**


**సిర్గాపూర్(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వార్డెన్ కిషన్ నాయక్ విచక్షణ మరిచారు. విద్యార్థులు తనపై ఫిర్యాదు చేశారనే కోపంతో రగిలిపోయాడు. వసతి గృహం సిబ్బందికి ఫోన్ చేసి.. ‘నా మీదనే ఫిర్యాదు చేస్తారా? వాళ్ల అన్నంలో విషం కలిపి చంపేయండి’ అంటూ హుకుం జారీ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్పందించారు. వార్డెన్ కిషన్ నాయక్‌ను సస్పెండ్ చేస్తూ అదేశాలు జారీ చేశారు.ఏం జరిగిందంటే...వార్డెన్ కిషన్ నాయక్ తీరుతో విసిగిపోయిన వసతి గృహంలోని విద్యార్థులు గురువారం రాత్రి రోడ్డెక్కారు. కట్పల్-సిర్గాపూర్ రహదారిపై బైఠాయించి వార్డెన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న స్థానిక ఎస్సై మహేశ్, సర్పంచి శ్రీనివాసరావు విద్యార్థులకు నచ్చజెప్పారు. వసతి గృహానికి వచ్చిన ఏఎస్ డబ్ల్యూవో చందా శ్రీనివాస్‌కు వార్డెన్ తీరుపై ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కిషన్ నాయక్... శుక్రవారం ఉదయం మద్యం మత్తులో వసతి గృహానికి వచ్చి పిల్లలను అసభ్య పదజాలంతో దూషిస్తూ రెచ్చిపోయారు. వసతి గృహం సిబ్బందికి ఫోన్ చేసి అన్నంలో విషం కలిపి విద్యార్థులను చంపేయమని హుకుం జారీ చేశారు. ఈ ఫోన్ సంభాషణ బయటికి రావడంతో కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.

## ఆరేళ్ల చిన్నారిపై అమానుషం

**గ్యాంగ్‌రేప్ చేసి టెర్రస్‌పై నుంచి తోసేసిన ఇద్దరు వ్యక్తులు**

**తీవ్రగాయాలు కావడంతో చిన్నారి మృతి**

**లఖ్‌నవూ(జనంసాక్షి):** ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. ఆరేళ్ల చిన్నారిపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడ్డారు. నేరం బయటపడకూడదని ఆ బాలికను టెర్రస్ పైనుంచి తోసేశారు. దీంతో తీవ్రంగా



గాయపడిన ఆ చిన్నారి ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు కోల్పోయింది. బులంద్‌షహర్‌లో జరిగిన ఈ అమానవీయ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.చిన్నారి ఇంట్లో అద్దెకుండే వారే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు వెల్లడించారు. తన కుమార్తె డాబాపైన ఆడుకునేందుకు వెళ్లిందని, తర్వాత చూస్తే వెనుక ఉన్న ఖాళీ స్థలంలో కన్పించిందని బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటిపై అద్దెకు ఉంటున్న రాజు, వీరు కశ్యప్.. ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న నిందితుల కోసం అధికారులు గాలింపులు చేపట్టగా.. నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో దాక్కొన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. వారిని అరెస్టు చేసేందుకు వెళ్లగా నిందితులు పోలీసులపై కాల్పులు జరిపారు. పోలీసుల ఎదురుకాల్పుల్లో నిందితులిద్దరూ గాయపడ్డారు. వారిని అరెస్టు చేసి ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో నిందితులిద్దరూ నేరాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది.



# కేసీఆర్‌కు బాధ్యత లేదా?.. సభకు ఎందుకు రాడు?

అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు” అని సీఎం అన్నారు. పేదరికం, నీటి కరవును ప్రత్యక్షంగా చూశానని సీఎం రేవంత్ అన్నారు. “కృష్ణా నదీ ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి. ఎంతో అనుభవం ఉన్న కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. రెండేళ్లుగా ఆయన సభకు రాకపోవడం విచారకరం. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే, కేసీఆర్ మాట్లాడగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాం” అని రేవంత్ అన్నారు.

**“నాడు పార్టీ కంటే.. నా ప్రాంతమే ముఖ్యమని బయటికొచ్చా”**

హైదరాబాద్: “నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతే పార్టీ అని నాడు బయటకొచ్చా. సీఎం కుర్చీలో ఉండి తెలంగాణకు అన్యాయం జరిగేలా ప్రవర్తించను. ఇప్పుడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపిన చరిత్ర నాది. దానిని ఆపితేనే చర్చలకు వస్తామని కండీషన్ పెట్టాం. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిందో లేదో.. నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చు” అని తెలంగాణ సీఎం రేవంత్ అన్నారు.

**ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు కలిసి పోరాడాలి**

బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పుపై 2010 నుంచి పంచాయతీ ఇంకా కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ కర్ణాటక ప్రభుత్వం మళ్లీ ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు సిద్ధమైందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి కర్ణాటకపై పోరాడాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మన మధ్య(ఏపీ, తెలంగాణ) పంచాయతీలు ఉన్నప్పటికీ కలిసిమెలిసి కర్ణాటకపై పోరాడాలని అన్నారు. అన్నదమ్ముల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ బయటి శత్రువు వస్తే కలిసి పోరాడాలన్నారు. ఉమ్మడి ఏపీలోనే మక్తల్ -నారాయణపూర్ ఎత్తిపోతలకు జీవో జారీ అయ్యిందని గుర్తుచేశారు. రాష్ట్రం విడిపోయే ముందు జారీ అయిన చివరి జీవో మక్తల్ -నారాయణపూర్ ఎత్తిపోతలకు సంబంధించిందేనన్నారు.

# సమైక్య రాష్ట్రం కంటే బీఆర్ఎస్ హయాంలోనే జలదోపిడీ

సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు.



“కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చింది” అని ఉత్తమ్ వివరించారు.

ఏపీ తరలిస్తుంటే చూస్తూ కూర్చున్నారు..

“ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చూస్తూ కూర్చుంది. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉంది” అని ఉత్తమ్ తెలిపారు.

## మీరప్పుడు చేసిందే.. మీమిప్పుడు చేస్తున్నాం

విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## డిజిటల్ నేరాలకు కట్టడికి కీలక ముందడుగు

ఎంపిక చేసిన క్యాడెట్లకు డ్రోన్, కౌంటర్ డ్రోన్ అంశాలపై శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇదిలాఉంటే.. ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్‌సీసీకి చెందిన పరేడ్ అండ్ కంటింజెంట్ కమాండర్లు తొలిసారి కత్తితో మార్చ్ చేయనున్నారు.

## హామీల అమలు కోరితే అరెస్టు చేస్తారా?

అసెంబ్లీలో ప్రభుత్వం చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కొనసాగకుండా ఉండాలంటే.. వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిందేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

**కరువు జిల్లా పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు..**

## పాలమూరు రంగారెడ్డికి సత్వర అనుమతులు ఇవ్వాలి

నిర్మాణ వ్యయాలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని పరిగణలోకి తీసుకొని ఈ శాసనసభ పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం (90 టిం.ఎం.సిలతో త్రాగునీటి, సాగునీటి కొరకు) సంబంధించిన అన్ని అనుమతులను సత్వరమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఎకగ్రీవంగా తీర్మానించారు. ఇరు రాష్ట్రాల అంతర్రాష్ట్ర జల వివాదాలన్నీ పరిష్కరించే వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టబోతున్న పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు/పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు లేదా మరే ఏ ఇతర రూపంలోనైనా గోదావరి జలాలను తరలించెందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

## కొండగట్టు నాకు పునర్జన్మ ఇచ్చింది

**జగిత్యాల బ్యూరో(జనంసాక్షి):** ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు.“అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది” అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నరాలు చచ్చుపడినా.. న్యూరాలింక్‌తో రిపేర్ సాధ్యమే

**ఇప్పటికే ఆ చిప్‌ను పలువురిలో అమర్చాం : మస్క్**

**వాషింగ్టన్(జనంసాక్షి):** మానవ మెదడులో ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చే ప్రయోగాలను ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన బ్రెయిన్-ఇంటర్‌ఫేస్ కంపెనీ న్యూరాలింక్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురికి ఆ చిప్‌ను అమర్చారు. దీనిద్వారా శరీర పనితీరును పూర్తిగా పునరుద్ధరించడం సాధ్యమవుతుందని తాజాగా మస్క్ విశ్వాసం వ్యక్తంచేశారు. మెడ, వెన్నెముకలో నరాలు చచ్చుపడినా నయం చేయడం సాధ్యమేనని వెల్లడించారు. కార్టెక్స్ (మెదడులో ఆలోచన, జ్ఞాపకశక్తి నిమగ్నమై ఉండే ప్రాంతం) నుంచి కమ్యూనికేషన్లను అనుసంధానించడానికి ఈ చిప్ సహాయపడుతుందని చెప్పారు. అలాగే పుట్టుకతోనే చూడలేనివారికి చూపును తీసుకువచ్చేలా తమ సంస్థ ప్రయోగాలు వేగంగా సాగుతున్నాయని ఇప్పటికే వెల్లడించారు. 2026లో మనుషులపై ఆ దిశగా ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. ఆ చిప్‌నకు బ్లైండ్ సైట్ అని పేరు పెట్టారు.మన మెదడు.. శరీరంలోని వివిధ అవయవాలకు నాడీ కణాల (న్యూరాన్లు) ద్వారా సంకేతాలను పంపడం, అందుకోవడం చేస్తుంది. ఈ కణాలు పరస్పరం అనుసంధానమై, ఒక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తాయి. న్యూరో ట్రాన్స్‌మిటర్లు అనే రసాయన సంకేతాలతో ఇవి కమ్యూనికేషన్ సాగిస్తాయి. ఈ ప్రక్రియలో విద్యుత్ క్షేత్రం ఏర్పడుతుంది. మెదడులోని పలు న్యూరాన్లకు సమీపంలో ఎలక్ట్రోడ్లను ఉంచడం ద్వారా వాటిలోని విద్యుత్ సంకేతాలను రికార్డు చేయడం ‘న్యూరాలింక్’ ప్రాజెక్టు ఉద్దేశం. తద్వారా వాటిని ఆధునిక యంత్రాల నియంత్రణకు ఉపయోగించాలని ఆ సంస్థ భావిస్తోంది. సూటిగా చెప్పాలంటే మెదడులోని ఆలోచన శక్తి సాయంతో మనం యంత్రాలతో అనుసంధానం కావొచ్చు. అలాగే నాడీ, కదలికలకు సంబంధించిన వ్యాధులకు చికిత్స చేయవచ్చు.

# వెనెజువెలాలో అమెరికా భీకర దాడులు

ఈ దాడులకు ముందు అమెరికా విమానయాన సంస్థలకు యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కీలక సూచన చేసింది. వెనెజువెలా గగనతలాన్ని వినియోగించొద్దని హెచ్చరించింది. తాజా పరిణామాలపై కొలంబియా ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఈ ముఠాలతో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ఆరోపిస్తుండడంతో.. అక్కడి ప్రభుత్వాన్ని కూల్చడానికి ట్రంప్ కార్యవర్గం ప్రణాళికలు రచిస్తున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు ఇప్పటికే కరేబియన్ సముద్రంలో అమెరికా భారీగా బలగాలు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించింది.

బస్ డ్రైవర్ నుంచి అధ్యక్షుడి వరకు..

**‘మదురో ప్రస్థానం’ ముగిసినట్లేనా?**

తమ దేశంలో మాదక ద్రవ్యాల సరఫరా, హింసను ప్రేరేపించేందుకు నికొలస్ మదురో నేతృత్వంలోని వెనెజువెలా ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ దేశంపై భీకర దాడులు చేపట్టారు. అధ్యక్షుడు మదురోతోపాటు ఆయన సతీమణి సీలియా ఫ్లోరెస్‌ని తమ కస్టడీలోకి తీసుకున్నట్లు ప్రకటించారు. దీంతో మదురో ప్రభుత్వాన్ని కూల్చాలన్న తన సంకల్పాన్ని ట్రంప్ దాదాపుగా నెరవేర్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బస్సు డ్రైవర్ నుంచి దేశాధ్యక్షుడి వరకు ఎదిగి.. దశాబ్దానికిపైగా దక్షిణ అమెరికా దేశాన్ని పాలించిన మదురో ప్రస్థానం ఇక ముగిసినట్లేనని కనిపిస్తోంది.

ఎవరీ మదురో..?

కారకస్‌లో 1962లో జన్మించిన మదురో.. బస్సు డ్రైవర్‌గా తన ఉద్యోగ జీవితాన్ని మొదలుపెట్టారు. ఆ తర్వాత యూనియన్ నేతగా ఎదిగారు. హ్యూగో చావెజ్ నేతృత్వంలోని యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనెజువెలా చేరిన మదురో కీలక బాధ్యతలు చేపట్టారు. చావెజ్ ప్రభుత్వంలో 2006 నుంచి 2013 వరకు విదేశాంగ మంత్రిగా పనిచేశారు. లాటిన్ అమెరికా-కరేబియన్ (ఏఎల్‌బీఏ) కూటమి ఏర్పాటులో కీలక పాత్ర వహించారు. 2012లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన.. 2013లో చావెజ్ మరణంతో తాత్కాలిక అధ్యక్షుడిగా నియమితులయ్యారు.అనంతరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో గెలుపొందిన ఆయన.. ఇప్పటివరకు అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. అయితే, ఆయా ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయన సతీమణి సీలియా ఫ్లోరెస్ న్యాయవాది. అటార్నీ జనరల్‌గా పనిచేసిన ఆమె.. మొదటి భర్తతో విడాకుల తర్వాత మదురోను వివాహం చేసుకున్నారు.

**మదురోను అమెరికా ఎందుకు టార్గెట్ చేసింది?**

తమ దేశానికి వెనుజువెలా వలసలను ప్రోత్సహిస్తోందని, నార్కో టెర్రరిజానికి పాల్పుతోందనేది ట్రంప్ ప్రధాన ఆరోపణ. ఆ దేశంలోని జైళ్లు, పిచ్చాసుపత్రులను ఖాళీ చేయించి మరీ వారిని బలవంతంగా అమెరికాకు వెళ్లేలా మదురో ప్రోత్సహిస్తున్నారనేది ట్రంప్ ఆరోపించగా.. మదురో ప్రభుత్వం ఖండించింది. దీనికితోడు అమెరికాకు పెద్దఎత్తున మాదక ద్రవ్యాల రవాణాకు కూడా వెనుజువెలానే కారణమని ట్రంప్ చేస్తున్న మరో ఆరోపణ. వెనుజువెలాకు చెందిన రెండు డ్రగ్ ముఠాలకు మదురోనే నాయకుడని ట్రంప్ పలుమార్లు విమర్శించారు.

చమురుపై అసలు కన్ను..

ప్రపంచంలోనే అత్యధికంగా చమురు నిల్వలు కలిగిన దేశాల్లో వెనెజువెలా ఒకటి. 2014 తరవాత వీటి ధరలు పతనం కావడానికి తోడు అమెరికా, ఐరోపా దేశాల ఆంక్షలవల్ల తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశంలో ఆకలికేకలు మిన్నంటాయి. ఈ క్రమంలో ఇక్కడి చమురుపై ఆధిపత్యం చెలాయించాలనుకుంటున్న ట్రంప్ సర్కార్.. ఇందుకోసం కొంతకాలంగా ప్రయత్నాలు చేస్తోంది. అందుకే అమెరికాకు డ్రగ్స్ సరఫరాలో మదురో ఉన్నాడని ఆరోపిస్తూ.. ప్రభుత్వం నుంచి దిగిపోవాలని హెచ్చరిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దేశాధ్యక్షుడిని అరెస్టు చేసేందుకు సహకరిస్తే 50 మిలియన్ డాలర్ల (ప్రస్తుతం రూ.450 కోట్లు) రివార్డు అందిస్తామని కొంతకాలం క్రితం ఆఫర్ చేసింది. అంతేకాదు వెనుజువెలా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకు, ట్రంప్‌నకు మధ్య రాజకీయంగా సన్నిహిత సంబంధాలు కూడా ఉన్నాయి. ట్రంప్ చర్యలకు ఆమె బహిరంగంగానే మద్దతు ఇచ్చారు. ఇటీవల నోబెల్ శాంతి బహుమతి ఆమెకు వచ్చిన సమయంలో వారిద్దరూ ఫోన్‌లో సంభాషించుకున్నారు. ఈ క్రమంలోనే నేరుగా రంగంలోకి దిగిన ట్రంప్ సైన్యం.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మదురోను కస్టడీలోకి తీసుకోవడం గమనార్హం.

## మదురో మా కస్టడీలోనే

- వెనెజువెలా అధ్యక్షుడిని అదుపులోకి తీసుకుని దేశం వెలుపలకు తరలించాం
- ప్రకటించిన ట్రంప్
- వారు సజీవంగా ఉన్నారని తెలియజేసేలా ఆధారాలు ఇవ్వండి
- అమెరికాను డిమాండ్ చేసిన వెనెజువెలా ఉపాధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ డిమాండ్

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికా- వెనెజువెలా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. యూఎస్ సైన్యం శనివారం తెల్లవారుజామున వెనెజువెలా రాజధాని కరాకస్‌పై భీకరదాడులు జరిపిన సంగతి తెలిసిందే వాటిని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ధ్రువీకరించారు. అలాగే ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి తమ కస్టడీలో ఉన్నారని వెల్లడించారు. వారిద్దరిని వెనెజువెలా వెలుపలకు తరలించినట్లు వెల్లడించారు. దీనిపై అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నామని తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్టు చేశారు. అమెరికా సైన్యానికి చెందిన డెల్టా ఫోర్స్ ఈ ఆపరేషన్‌లో భాగమైంది. తమ అధ్యక్షుడిని అమెరికా కస్టడీలోకి తీసుకోవడంపై వెనెజువెలా ఉపాధ్యక్షుడు డెల్సీ రోడ్రిగ్జ్ స్పందించారు. మదురో, ఆయన సతీమణి ఇప్పుడు ఎక్కడున్నారో తమకు తెలియదని చెప్పారు. వారు సజీవంగా ఉన్నారని తెలియజేసేలా ఆధారాలు ఇవ్వాలని అమెరికాను డిమాండ్ చేశారు. 1989 తర్వాత ఒక లాటిన్ అమెరికన్ దేశంలో అమెరికా నేరుగా జోక్యం చేసుకోవడం ఇదే తొలిసారి. ఆ ఏడాది పనామాపై దాడిచేసి, మిలిటరీ నేత మాన్యుయెల్ నోరిగాను పదవీచ్యుతుడిని చేసింది. ఈ పరిణామాల వేళ వెనెజువెలా పక్కదేశమైన కొలంబియా అప్రమత్తమైంది. ఆ దేశ సరిహద్దుల్లో బలగాలను మోహరించింది.

**ఇక సైనిక దాడులు చేయబోం: అమెరికా**

మదురో అమెరికా కస్టడీకి చిక్కడంతో వెనెజువెలాలో తమ సైనిక చర్య పూర్తయిందని యూఎస్ సెనెటర్ మైక్ లీ వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ఉటంకిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరిట అమెరికా ఈ దాడులు చేసిన సంగతి తెలిసిందే. అయితే తమ చమురు కోసమే అమెరికా దాడులు చేయనుందని గతంలో వెనెజువెలా ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా.. గతంలోనే తాను దేశాన్ని వీడేందుకు సిద్ధమని మదురో చెప్పినట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. తాను, తన కుటుంబంతో సహా దేశాన్ని వీడేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అయితే తనకు, తన కుటుంబానికి ఆంక్షల నుంచి పూర్తి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారని వాటి సారాంశం. యూఎస్ విధించిన అన్ని ఆంక్షలను ఎత్తివేయడంతో పాటు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి తాను ఎదుర్కొంటున్న కేసులను మూసివేయడం వంటి వాటి గురించి వాషింగ్టన్ వద్ద ప్రస్తావించినట్లు వెల్లడించాయి

## కెనడాలో వలసదారులకు ‘వర్క్ పర్మిట్ల’ ముప్పు

సగం మంది భారతీయులే..!

**ఒట్టావా:** కెనడాలో లక్షల మంది వలసదారులు ‘వర్క్ పర్మిట్ల’ ముప్పును ఎదుర్కొంటున్నారు. 2025 డిసెంబర్‌తో దాదాపు 10 లక్షల మంది పర్మిట్ల కాలపరిమితి తీరిపోగా.. 2026లో మరో 9 లక్షల మందికి ఆ గడువు ముగియనుంది. దీంతో చట్టబద్ధత కలిగిన పత్రాలు లేకుండా ఆ దేశంలో నివసించే వారి సంఖ్య అమాంతం పెరిగిపోతుంది. వీరిలో సగం మంది భారతీయులే ఉన్నారని తెలుస్తోంది. ఇమిగ్రేషన్, రిఫ్యూజీస్ అండ్ సిటిజన్‌షిప్ కెనడా డేటా ఆధారంగా ఈమేరకు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. దీనివల్ల వలసదారులు మరో వీసా పొందలేరు లేదా, శాశ్వత నివాసం పొందేవరకైనా చట్టబద్ధంగా నివాసం ఉండే హోదానైనా కోల్పోతారు. వలసలకు సంబంధించిన నిబంధనలను కెనడా కఠినతరం చేస్తూనే ఉంది. తాత్కాలిక కార్మికులు, విదేశీ విద్యార్థుల నుంచి ఆశ్రయం కోసం వస్తోన్న అభ్యర్థనల విషయంలో నిబంధనలను కఠినతరం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో వీసా గానీ, శాశ్వత నివాసం పొందడం గానీ అంత సులభమేమీ కాదని తెలుస్తోంది. ఇక, కెనడాలో ఈ స్థాయిలో వలసదారులకు ‘వర్క్ పర్మిట్ల’ ముప్పు ఎన్నడూ ఎదురుకాలేదు. అలాగే వేలల్లో స్టడీ పర్మిట్ల గడువు కూడా తీరనుంది.

# ఉద్రిక్తతకు దారి తీసిన బీజేపీ ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి

- బీఆర్ఎస్ మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఎటువంటి షరతులు లేకుండా సోయాబీన్ పంట కొనుగోలుచేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీ ఆర్ ఎస్ పార్టీ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీజేపీ ఎంఎల్ఏ పాయల శంకర్ నివాసం ముందు పెద్దఎత్తున ముట్టడి నిర్వహించారు. రైతు సమస్యలుపరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకోవడంతోపోలీసులకు ఆందోళనా కారులకు కొద్దిసేపు తోపులాట జరిగింది. మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగారామన్న మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోవడంనిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పత్తి పంటకుసరైన మద్దతు ధర ఇవ్వకుండా రైతులకు తేమశాతం పేరుతో కొర్రీలు పెట్టిందన్నారు. ఇప్పుడుసోయా బీన్ పంటను అమ్ముకుందామని రైతులుపంటను మార్కెట్ యార్డు కు తీసుకువస్తే పంటకొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తూ మరింత ఆలస్యం చేస్తూ లేనిపోని నిభందనలుపెడుతుందన్నారు. వెంటనే సోయా బీన్ పంటనుకొనుగోలు చేసి రైతు సమస్యలు పరిష్కరించాలనిడిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సత్తర పరిష్కారం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.. రైతులకు మద్దతుగా శనివారం చేపట్టిన ముట్టడి కార్యక్రమం తీవ్ర పోలీసులకు కార్యకర్తలకు మధ్య వాగ్వి దానికి చోటుచేసుకుంది.. దారితీసింది..ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే ఎంపీ ఇల్లు ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారిచేసింది. మాజీ మంత్రి జోగురామన్న బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు.. ఈ ముట్టడి తీవ్ర ఉద్దిత్తలకు దారితీసింది.. పోలీసులకు కార్యకర్తలకు మధ్య బాబు వేదం చోటు చేసుకోగా పలువురు తీవ్ర గాయాల పాలయ్యారు. మాజీమంత్రి జోగు రామన్న అరెస్టు క్రమంలో రంగు మారిన సోయాలను ప్రభుత్వం కొనాలంటూ డిమాండ్ చేశారు.. రంగు మారిన సోయా కొనుగోలు తో పాటు కిసాన్ కాపాస్ యాప్. తొలగించాలని డిమాండ్... చేశారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ శాతీయుతంగా ధర్నా కార్యక్రమానికి కొనసాగుతుంటే పోలీసులు అక్రమంగా వాగ్వేదానికి దిగుతూ అక్రమ అరెస్టులకు పాల్పడడం తగదన్నారు.. రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు... స్థానిక ఎంపీ ఎమ్మెల్యే రైతులపై సిద్ధ శుద్ధి లేకుండా డ్రామాలు నిర్వహించడం మానుకొని రైతాంగం సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంపై విఫలమవుతున్నారన్నారు.

## పోటీచేయడం అలవాటు చేసుకోవాలి

- గెలుపోటములు సహజమైనవని గుర్తించాలి
- కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్



**జగిత్యాల, జనవరి 3 (జనంసాక్షి) :** జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడ కుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచిం చారు. పోటీ పడినప్పుడే అను భవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ ప్రకారమే జరుగు తుందన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపుని చ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయా ల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు.

## సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్, సహారా ఎస్టేట్స్‌లో మహాత్మా జ్యోతిబా పూలే సతీమణి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. ఆమె ఆశయాలను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ట రవి ,ప్రవీణ్ , పూలే యువజన సంఘం అధ్యక్షుడు శ్రీధర్ గారు, ప్రవేట్ ఉద్యోగుల సంఘం నాయకుడు రాములు స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెప్సీ క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పెరికకుల ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పెప్సీ) 2026 క్యాలెండర్ తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం తార్నాక లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పెరిక కుల సమస్యల పరిష్కారం కోసం కులస్తులు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా పెప్సీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్ మాట్లాడుతూ పెప్సీ ద్వారా పెరికకుల ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అందరినీ ఒక తాటిపైకి తీసుకవచ్చే ప్రయత్నం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే 33 జిల్లాలలో కమిటీలను వేసి తద్వారా ఐక్యతను చాటుతున్నట్లు చెప్పారు. బీసీలల్లో గుర్తింపు పొందాలంటే అందరం ఐక్యంగా ఉండాలన్నారు. కులవృత్తి విధ్వంసమై, ఆర్థికంగా చతికెలబడ్డ కులానికి పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగా ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం సార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెప్సీ ముఖ్య సలహాదారు చింతం లక్ష్మినారాయణ, రాష్ట్ర కోశాధికారి అప్పని సతీష్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా పెప్సీ అధ్యక్షులు ఆకా రాధాకృష్ణ, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బెదుద వెంకటయ్య, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బండి శ్రీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి శ్రీరామ్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందే మహాయతి దూకుడు

- పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి

**ముంబై, జనవరి3 (జనంసాక్షి) :** మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఏకగ్రీవ విజయాలపై అధికార ప్రభుత్వం ఆనందం వ్యక్తంచేసింది. ఈ విజయాలపై శివసేన పార్టీ (ఉద్ధవ్ ఠాక్రే) స్పందిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, లంచం ఇవ్వడంతో ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించింది. ఇక, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి.

### మున్సిపల్ ఓటర్ జాబితాపై ఫిర్యాదులకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు

**సిరిసిల్ల (జనంసాక్షి) :** వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ప్రతిపాదికన మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డుపైన ప్రచురించామని ఆమె పేర్కొన్నారు.ఎవరికైనా తమ ఓటు తమ ఇంటి నంబర్‌కు అనుగుణంగా కాకుండా వేరే వార్డులో నమోదైతే తమ ఆక్షేపణలను జనవరి 9వ తేదీలోగా లిఖిత పూర్వకంగా ఆయా మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో ఫిర్యాదు చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఆయా వార్డులకు సంబంధించిన ఓటర్ జాబితా అక్కడ అందుబాటులో ఉంటుందని గరిమ అగ్రవాల్ తెలిపారు.

## అందెశ్రీ కుటుంబానికి అండ


**కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం**

**అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన భట్టి**

**హైదరాబాద్, జనవరి3 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్ రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## పులుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

- వేటగాళ్లు ఉచ్చు బిగించకుండా చర్యలు
- అటవీ అధికారుల హెచ్చరికలు బేఖాతరు



**ఆదిలాబాద్, జనవరి3 (జనంసాక్షి) :** ప్రకృతిని పరిరక్షించుకునే క్రమంలో పులులను కూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతని మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసి చంపడం, కరెంట్ తీగల పెట్టడం లాంటి చర్యలు తీవ్రంగా పరిగణించాలి. 2016లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుకు మగపులి బలైంది. 2018లో తిప్పేశ్వర్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా జైపూర్ మండలం శివ్వారం ఫారెస్ట్‌లోకి ప్రవేశించిన టైగర్‌ను కరెంట్‌షాక్‌తో చంపిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2014 జనవరిలో కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్‌లోని దరిగాం సమీపంలో కే4, కే15 అనే రెండు పులులు స్థానికుల విషప్రయోగానికి బలయ్యాయి. ఈ ఏడాది కాగజ్‌నగర్ డివిజన్ పెంచికల్‌పేట రేంజ్‌లోని నల్లకుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ పులి చనిపోయింది. అనంతరం దాని చర్మం, గోళ్లు, పండ్లను ఎత్తుకెళ్లారు. దీంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఇటీవల రీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చామన్‌పేట శివారులో పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పొలం వద్దకు వెళ్లగా.. ఒడ్డుపై జంతువు అడుగులు కనిపించాయి. అటవీశాఖ అధికారులు పొలం వద్దకు చేరుకొని అడుగుల గుర్తులు పులివేనని నిర్ధారించారు. బహదూర్‌ఖాన్‌పేటలోని ఓ మామిడితోటలో సైతం పులి అడుగులను గుర్తించారు. పులి సంచారంతో చామన్‌పల్లి, వెదురుగట్ట, చర్లబూత్కూర్, కొండాపూర్, ఐతరాజుపల్లి గ్రామాల ప్రజలు రాత్రి వేళ బయట తిరగొద్దని ఫారెస్ట్ ఆఫీసర్లు హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలను పెద్ద పులులు కలవరపెడుతున్నాయి. రెండు రోజుల కింద మగ పులి, తాజాగా ఆడ పులి సంచారంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించినట్లు ఆఫీసర్లు తెలిపారు. మగపులి పందికుంట రేంజ్‌నుంతి సర్వీపూర్ మీదుగా వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వెళ్లిందని, సోమవారం వచ్చింది ఆడ పులి అని రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపారు. పులుల సంచారంతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## దేవాదాయశాఖ నూతన చట్టాన్ని తీసుకురావాలి



**పాలకుర్తి, జనవరి 03 (జనంసాక్షి) :** దేవాదాయ అర్చక ఉద్యోగులు, దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ కార్యాలయం సిబ్బంది వరకు కూడా ఒకే గొడుగు కిందకు వేతన విధానం తీసుకు రావాలని. ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామయ్యర్ కు అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీ.వీ.ఆర్ శర్మ వినతి పత్రం అందచేశారు. శనివారం హన్మకొండలోని హరిత హోటల్లో ఆ సంఘం చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరి శైలజ రామయ్యర్కు ఆర్చక ఉద్యోగుల సమస్యలపై వివరించినట్లు తెలిపారు. జీవో 121 రద్దు చేయాలని దాని ద్వారా ఇంకా దేవాదాయ శాఖలో వెయ్యి మందికి పైగా తాత్కాలిక, దినసరి ఆర్యక ఉద్యోగులను ముఖ్యంగా నాలుగో తరగతి ఉద్యోగులను రెగ్యులర్ చేసే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు చెల్లించే అవకాశం ఉందని తెలిపారు.

## తెలుగు మహాసభలకు అంకురార్పణ

- శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం

**గుంటూరు, జనవరి3 (జనంసాక్షి) :** మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచ తెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

## ఫార్మాల్డి హైడ్ మాకు వద్దే వద్దు

- పరిశ్రమను అడ్డుకొని తీరుతాం
- ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన వందలాది జనం
- పోలీసుల భద్రత మధ్య ప్రశాంతంగా ప్రజాభిప్రాయ సేకరణ






**న్యాల్‌కల్, జనవరి 03 (జనం సాక్షి) :** ప్రాణాలను హరించే ఫార్మాల్డి హైడ్ రసాయన పరిశ్రమ మాకు వద్దే వద్దు.. ఎందరు అడ్డు తగిలిన పరిశ్రమను అడ్డుకొని తీరుతాం.. ఎట్టి పరిస్థితుల్లో కెమికల్ కర్మాకారాన్ని ఏర్పాటు చేయనీయం. ప్రజానీకం ఏకతాటిపై..'అందరి నోట ఒకే మాట" అంటూ.. మాకు పరిశ్రమ వద్దే వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ వాటికే ఏర్పాటుచేసిన పలు పరిశ్రమలతో.. పచ్చని పంట పొలాలు, ప్రకృతి, పర్యావరణాన్ని తీవ్ర నష్టం కలిగించాయని, తాజాగా.. రాష్ట్రంలోని తొలిసారిగా గ్రామంలో అత్యంత ప్రమాదకర కెమికల్ కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చేపడుతున్న చర్యలను అడ్డుకొని తీరుతామని తెగేసి చెప్పారు. ప్రస్తుతం ప్రశాంతమైన వాతావరణంలో ప్రజాప్రయ సేకరణ కొనసాగుతోందని, ప్రజాభిప్రాయానికి భిన్నంగా పరిశ్రమ కొనసాగిస్తే తదుపరి కార్యాచరణ ఊహించని విధంగా ఉంటుందని సభకు హాజరైన పలువురు ప్రజానికం యాజమాన్యానికి సూచించారు.

సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామ శివారులో శనివారం ఉదయం జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో.. "పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, జహీరాబాద్ ఆర్డిఓ దేవుజా, జిల్లా అదనపు పోలీస్ ఉన్నతాధికారి రఘునందన్ రావు, స్థానిక తహసిల్దార్ ప్రభులు హాజరయ్యారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పరిశ్రమ నిర్వాహకులు సభకు హాజరైన ప్రజానీకానికి అంశాల వారిగా వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి, జిల్లా ఉన్నతాధికారుల నిబంధనల మేరకు పరిశ్రమను కొనసాగనించనున్నట్లు వివరించారు. అనంతరం సభకు హాజరైన ప్రజానికంతో.. అదనపు కలెక్టర్ ప్రజాభిప్రాయాన్ని కొనసాగించారు. గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళలు, రైతులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు ముక్తకంఠంతో.. మా గ్రామ శివారులో పరిశ్రమ ఏర్పాటు వద్దే వద్దంటూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగింది. వందల సంఖ్యలో హాజరైన జనం పరిశ్రమ వద్దంటూ నినాదాలు చేశారు. పట్టిన సంతకాల సేకరణ పత్రాన్ని అదనపు కలెక్టర్ కు అందజేశారు.

### నిబంధనలు విరుద్ధంగా రసాయన పరిశ్రమ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితో.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న రసాయన పరిశ్రమ నిబంధనలు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారని, జల, వాయు, శబ్ద కాలుష్యం, స్థానిక ప్రజానీకం తో పాటు సమీప పది కిలోమీటర్ల మేర ఉన్న గ్రామాల ప్రజానీకానికి ప్రమాదం పొంచి ఉందని, ఆరోగ్య సమస్యలు తలెత్తునున్నాయని, సమీపంలో అగ్నిమాపక కేంద్రం, ఆసుపత్రుల ఏర్పాటు ఎక్కడున్నాయని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ సమితి, మానవ హక్కుల సంఘం సభ్యులు, ప్రజానీకం కోసం శాస్త్రవేత్త రాష్ట్ర కన్వీనర్ బాబురావు, టీపిజేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ రవికుమార్, సంగారెడ్డి జిల్లా చైర్మన్ వై.అశోక్ కుమార్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు లక్ష్మి, మానస, తదితరులు ప్రజానీకానికి వివరించారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి అంశాల వారీగా ప్రజానీకానికి కలిగే నష్టాలను వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు నిర్వహించిన "ప్రజాభిప్రాయ సేకరణ" కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది. జిల్లా అదనపు పోలీస్ ఉన్నతాధికారి రఘునందన్ రావు పర్యవేక్షణలో.. సంగారెడ్డి జిల్లాకు చెందిన పోలీస్ సిబ్బంది, జహీరాబాద్ డీఎస్పి సైదానాయక్, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతుతో పాటు 7 మంది సీఐలు, 26 మంది ఎస్సైలు, 110 మంది పోలీస్ సిబ్బందితో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. మల్గి గ్రామం నుండి పరిశ్రమ ఏర్పాటు స్థలం వరకు ప్రధాన కూడలి, భారీ కేడ్లు, కర్మాగారం ముఖద్వారం, గ్రామసభ వద్ద భద్రతను ఏర్పాటు చేశారు .

# హంతకులను కాపాడుతున్న రాజ్యం

***హంతకులను పట్టుకోవడం, విచారించడం, చట్ట ప్రకారం తగిన విధంగా శిక్షించడం రాజ్యం బాధ్యత, విధ్యుక్త ధర్మం కదా, హంతకులను రాజ్యం ఎలా కాపాడుతుంది అని ఎవరికైనా అనుమానం రావచ్చు. ఒక వ్యక్తి పట్ల ఒక నేరం జరిగితే ఆ వ్యక్తే ప్రతీకారం తీర్చుకోవడం అనే పద్ధతిలో సమాజం సుదీర్ఘకాలం సాగింది. నిజానికి అప్పటికి "నేరం" అనే భావన కూడా లేదు. ఒక వ్యక్తి శరీరాన్ని గాయపరచడం, ఒక వ్యక్తి ఆస్తిగా భావించేదాన్ని కొల్లగొట్టడం, ఒక వ్యక్తి ప్రాణం తీయడం వంటి చర్యలు అవి, వాటికి వెంటనే బాధితులు ప్రతీకారం తీర్చుకునేవారు. దాన్ని 'కంటికి కన్ను' 'పంటికి పన్ను' పద్ధతి అంటారు. ఇటువంటి అనేకానేక చర్యలను సంఘ వ్యతిరేక నేరాలుగా భావించి, ఆ నేరాలను అరికట్టే బాధ్యత రాజ్యమే తీసుకోవడం, అందుకోసం చట్టాలు తయారు చేయడం, న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయడం మానవ సమాజ పరిణామక్రమంలో జరిగాయి.***

మరీ ముఖ్యంగా ఒక వ్యక్తి హత్య అనేది అసాధారణమైన నేరం అని, తిరిగి పరిహారం ఇవ్వడానికి వీలులేని నేరం అని, సమాజం పట్ల నేరం అని, అందువల్ల హత్య జరగగానే, హతుల బంధు మిత్రులు ప్రతీకారం తీర్చుకునే అవకాశం లేకుండా రాజ్యమే నిందితులను పట్టుకుని, నిస్సందేహమైన సాక్ష్యాధారాలతో, చటం నిర్దేశించిన పద్ధతిలో విచారించి, చట్టంలో విధించిన శిక్షలు విధించాలని ఆధునిక రాజ్యాలన్నీ అంగీకరించి పాటిస్తున్నాయి. కాని భారత రాజ్యం ఆధునికత నుంచి అంతకంతకూ ఎక్కువగా వెనక్కి నడుస్తున్నట్టుంది. బాధితుల పక్షాన హంతకులను విచారించి శిక్షించడం కాకుండా, హంతకులనే కాపాడదలచుకున్నట్టుంది. హంతకులకు సహకరించడం, హంతకులను వెంటనే పట్టుకోకపోవడం, పట్టుకున్నా విచారణ సక్రమంగా జరపకపోవడం, సాక్ష్యాధారాలు సక్రమంగా సమకూర్చకపోవడం, కేసు కొట్టుడు పోయి, హంతకులు నిర్దోషులుగా విడుదలయ్యేట్టు చూడడం, ఒకవేళ పొరపాటున ఏదైనా న్యాయస్థానం శిక్ష విధిస్తే, ఆ హంతకులను వీలయినంత త్వరగా పూర్తిగానో, పెరోల్ మీదనో విడుదల చేయడం, విడుదలైన హంతక ఖైదీలకు పూలదండలు వేసి, జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై నినాదాలతో, సంబరాలు జరపడం గత పది సంవత్సరాల సంఘ్ పరివార్ పాలనలో యథావిధిగా, అంతకంతకూ ఎక్కువగా జరిగిపోతున్న పరిణామాలు.

ఇప్పుడు యోగి ఆదిత్య నాథ్ పాలనలోని ఉత్తర ప్రదేశ్ డబుల్ ఇంజన్ సర్కార్ ఇంకొక అడుగు ముందుకు వేసింది.

జనమే సాక్షి

పది సంవత్సరాల కింద జరిగిన ఒక దుర్మార్గమైన హత్య కేసును, ఐదు సంవత్సరాల కిందనే చార్జెస్ ఫ్రేమ్ అయి (విచారణకు ముందస్తుగా నేరారోపణలు నిర్ధారణ చేసే అంతిమ ప్రక్రియ), విచారణ తక్కుతూ తారుతూ తాత్సారంతో సాగుతున్న కేసును, ఇప్పుడు అసలు మొత్తంగా ఉపసంహరించుకో బోతున్నామని ప్రభుత్వమే న్యాయస్థానానికి నివేదించింది. హత్య జరిగింది గాని హంతకులుగా ప్రాసిక్యూషన్ పది సంవత్సరాలుగా చెపుతున్న నిందితులు ఇక కేసు నుంచి కూడా తప్పించుకుంటారు. హత్య మిథ్య, హంతకులు మిథ్య, హత్య కేసు మిథ్య. సంఘ్ పరివార్ ఒక్కటే నిజం.

ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ హత్య కేసును ఉపసంహరించుకుంటున్నామని 2025 అక్టోబర్ 15న న్యాయస్థానంలో ఒక దరఖాస్తు ఇచ్చారు. హతుని కుటుంబ సభ్యుల వాంగ్మూలాలలో వైరుధ్యాలున్నాయని, నిందితుల దగ్గర స్వాధీనం చేసుకున్న ఆయుధాలతో పదునైన, మారణాయుధాలు లేవనీ, హతుడికీ, నిందితులకూ మధ్య అంతకు ముందు ఏదైనా శతృత్వంగాని, వ్యతిరేకత గాని ఉన్నట్టు సాక్ష్యాధారాలు లేవనీ, అందువల్ల ఈ కేసులో పస లేదని గుర్తించామనీ ప్రాసిక్యూషన్ తన దరఖాస్తులో రాసింది. అందువల్ల నిందితుల మీద నేరారోపణలను రద్దు చేసి వారిని విడుదల చేయాలని వాదించింది. తాను పెట్టిన కేసును తానే ఉపసంహరించుకుంటున్నానని, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 321 ప్రకారం న్యాయస్థానం అనుమతితో ప్రాసిక్యూషన్ ప్రకటించవచ్చు. అలా ప్రకటించడానికి ప్రాసిక్యూషన్ కూ, ప్రభుత్వానికీ అధికారం ఉండవచ్చు. కాని అది న్యాయ సమ్మతమా, చట్టబద్ధమా, నాగరికమా? ఒక హత్య జరిగాక హంతకులకు శిక్ష ఉండాలనే కనీస సామాజిక సూత్రాన్ని పాటించబోనని, హంతకులను రక్షిస్తానని, విడుదల చేస్తానని, విచారణ ఎదుర్కొనే కష్టం కూడా వారికి కలిగించబోనని చెప్పడం సంఘ్ పరివార్ ప్రభుత్వానికే చెల్లింది.

ప్రాసిక్యూషన్ వాదననూ, అందుకు ప్రతి వాదననూ విన్న సూరజ్‌పూర్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు అదనపు జిల్లా జడ్జి సౌరభ్ ద్వివేది డిసెంబర్ 3న ప్రభుత్వ దరఖాస్తును తిరస్కరించారు. ఆ దరఖాస్తుకు చట్టబద్ధత, న్యాయబద్ధత లేదని ప్రకటించారు. ఆ అభ్యర్థన అసంబద్ధమైనదని, నిరాధారమని నిర్ధారించారు. ఈ కేసు చాలా ముఖ్యమైనదని, విచారణ






త్వరితగతిన ప్రతి రోజూ జరపాలని ఆదేశించారు. జనవరి 6 నుంచి ఈ కేసు విచారణ ప్రతి రోజూ జరగనుంది. ఇలా హంతకులను తప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నించగా, కింది స్థాయి న్యాయస్థానమైనా, వెన్నెముక ఉన్న, చట్టప్రకారం పోదలచిన న్యాయమూర్తి చొరవ వల్ల ప్రభుత్వ ప్రయత్నం విఫలం కావడం ఇప్పటికైతే ఆహ్వానించదగిన విషయం. ఇది కొనసాగుతుందా, ఆ న్యాయమూర్తిని అక్కడే అలాగే ఉండి విచారణ జరపనిస్తారా, ఆయన మీద ఏదైనా చర్య తీసుకుని, ఈ కేసు నుంచి తప్పించి, తమ మాట వినే మరొక న్యాయమూర్తి చేత విచారణ జరిపించి, హంతకులందరూ నిర్దోషులే అని విడుదల చేస్తారా ? అవన్నీ భవిష్యత్తు తేలుస్తుంది. కాని ఇప్పటికైతే ఈ వ్యవహారంలో సంచలనాత్మక ప్రాధాన్యత సంతరించుకున్న ఈ కేసు వివరాల లోకి వెళితే మరిన్ని సంచలనాత్మక విషయాలు బైటపడతాయి.

అసలు ఈ హత్య పది సంవత్సరాల కింద జరిగినది. ఉత్తర ప్రదేశ్‌లో దాద్రి సమీపంలోని బిసాద గ్రామంలో 2015 సెప్టెంబర్ 28 రాత్రి 52 సంవత్సరాల మహమ్మద్ అఖ్లాఖ్ సైఫీ అనే వ్యక్తిని ఒక హిందూ మూక కొట్టి చంపేసింది. అఖ్లాఖ్ ఒక ఆవు దూడను ఎత్తుకు వచ్చి చంపేశాడని, ఆ మాంసాన్ని ఇంట్లో దాచి ఉంచాడని గ్రామంలోని దేవాలయం మైక్ లో రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ఆ తర్వాత మూక ఆయన ఇంట్లో చొరబడి, ఆయన ఇంట్లో రిఫ్రిజిరేటర్ లో గోమాంసం ఉందని ఆరోపించారు. రిఫ్రిజిరేటర్ లో ఉన్నది మేక మాంసమని కుటుంబం చెపుతున్న మాటలను వినిపించుకోకుండా, ఆయననూ కొడుకు 22 సంవత్సరాల డానిష్ నూ బైటికి లాగి కొట్టారు, తన్నారు, కత్తులతో పొడిచారు. వారు తీసుకువచ్చిన కర్రలతో, ఇటుకలతో, కత్తులతో, ఇనుప చువ్వలతో ఈ హింసాకాండ చాలాసేపు సాగింది. ఈ మూకదాడిని ఆపడానికి ఇరుగు పొరుగువారు ప్రయత్నించారని, కాని ఆపలేకపోయారని వార్తలు వచ్చాయి. ఆ మూకలో ఆ గ్రామస్తులూ, అఖ్లాఖ్ ను రోజూ చూస్తున్నవారూ, ఎరిగినవారూ ఉన్నారు. అఖ్లాఖ్ కుటుంబం కనీసం 70 సంవత్సరాలుగా ఆ గ్రామంలో నివసిస్తున్నది. సంఘ్ పరివార్, హిందుత్వ శక్తులు ఎట్లా ఒకే గ్రామంలో తరతరాలుగా, అన్నదమ్ముల్లా సహజీవనం చేస్తున్నవారిని శత్రువులుగా, చంపేసేటంత కసి రగిలేవారిగా మార్చగలవో ఉదాహరణ ఆ ఘటన. పోలీసులకు వెంటనే సమాచారం అందినప్పటికీ ఒక గంట తర్వాత తీరిగ్గా అక్కడికి చేరారు. పోలీసులు చేరేప్పటికి అఖ్లాఖ్ మరణించాడు. డానిష్ తీవ్రంగా గాయపడి ఉన్నాడు.

కుటుంబ సభ్యులు, ప్రత్యక్ష సాక్షులు చెప్పిన ప్రకారం మొదట పది మంది మీద ఎఫ్ఐఆర్ నమోదయింది. అందులో ఎనిమిది మందిని అక్టోబర్ 1కల్లా అరెస్టు చేశారు. ఆ అరెస్టులకు నిరసనగా గ్రామస్తులలో కొందరు గ్రామంలో బీభత్సం సృష్టించారు. వాహనాలు తగులబెట్టారు, కొన్ని దుకాణాలు తగులబెట్టారు. నిరసనకారులను చెదరగొట్టడానికి పోలీసులు గాలిలోకి కాల్పులు జరపవలసి వచ్చింది. గ్రామంలో ప్రొవిన్షియల్ ఆర్మ్డ్ కానిస్టేబులరీ, రాపిడ్ ఆక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు.

కొందరు యువకులు తనపై ఒత్తిడి తెచ్చి, దేవాలయ మైక్ వాడుకున్నారని, గ్రామంలో ఒక గోహత్య జరిగిందని, అందరూ దేవాలయం దగ్గరికి చేరుకోవాలని మైక్ లో ప్రకటించారని పూజారి చెప్పాడు. అక్టోబర్ 3 కల్లా ఈ హింసాకాండతో స్థానిక బిజెపి నాయకుడి కొడుకు విశాల్ సింగ్ రాణా, అతని సమీప బంధువు శివం ఉన్నారని తేలి, అరెస్టు చేశారు. మొత్తానికి చివరికి కేసులో 19 మంది నిందితులను చూపారు. వారిలో 16 మంది బెయిల్ మీద బైటికి రాగా, వారిని యోగి ఆదిత్యనాథ్ తన ఎన్నికల ప్రచారానికి ప్రత్యేకంగా కోరి పిలిపించుకున్నాడు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ వంటి సంఘ్ పరివార్ సంస్థలు, స్వయంగా ఆర్ఎస్ఎస్ ఈ నిందితులకు అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని ప్రకటించాయి. నిందితులను "లౌకికవాదం అనే వ్యాధిని" ఆపడానికి, గోమాతను రక్షించడానికి ప్రయత్నించిన హీరోలుగా ప్రశంసించారు. ప్రస్తుతం ఆ 19 మంది నిందితులలో 14 మంది సజీవంగా ఉన్నారు. అందరికందరూ బెయిల్ మీద బైటనే ఉన్నారు. ఇది దేశంలో సంఘ్ పరివార్ పాలన మొదలయిన తర్వాత మొట్టమొదటి మతోన్మాద మూకదాడి కావడంతో, గోహత్య పేరుతో ప్రజలను రెచ్చగొట్టి జరిపించిన హింసాకాండ కావడంతో పెద్ద ఎత్తున నిరసన చెలరేగింది. అప్పటికి ఉత్తర ప్రదేశ్ లో అధికారంలో సమాజవాది పార్టీ ఉన్నప్పటికీ, హింసాకాండలో సంఘ్ పరివార్ - భారతీయ జనతా పార్టీ ప్రమేయం స్పష్టంగా ఉండడంతో అన్ని ప్రతిపక్ష పార్టీలూ విమర్శలు గుప్పించాయి. అప్పటికే ఎం ఎం కల్బుర్గి, నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారే ల హత్యలతో పెరుగుతున్న మూకదాడుల మీద ఆగ్రహంతో ఉన్న మేధావులు, రచయితలు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు అఖ్లాఖ్ హత్యను రానున్న చీకటి రోజులకు సంకేతంగా భావించారు. ఆ హత్య జరిగిన వారం రోజులకు, అక్టోబర్ 6న నయనతారా సెహగల్ తన సాహిత్య అకాడమీ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేశారు. అలా అవార్డ్ వాపసీ అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా మొదలయింది. అశోక్ వాజపేయి, రహమాన్ అబ్బాస్ వంటి ఎందరో రచయితలు అవార్డ్ వాపస్ చేశారు.

అక్టోబర్ 7న స్వయంగా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఈ ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ, వందలాది సంవత్సరాలుగా ఈ దేశాన్ని సుస్థిరంగా ఉంచిన నాగరికతలో సహనమూ, బహుళత్వమూ మౌలిక అంశాలని అన్నారు. రెండు రోజుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ కూడా రాష్ట్రపతి ఉపన్యాసాన్ని ప్రస్తావిస్తూ, "హిందువులు, ముస్లింలు పేదరికానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలి గాని, ఒకరితో ఒకరు కొట్లాడుకోగూడదని" అన్నాడు. అఖ్లాఖ్ హత్య ఘటన దుఃఖదాయకమైనదని అంటూనే, అందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు తప్పు పడుతున్నారని ప్రశ్నించాడు. అంతగా ప్రచారంలోకి వచ్చిన, ఒకరి ఆహారపుటలవాట్లను ప్రశ్నించి, ఆ కారణం మీద హత్య చేస్తామని సంఘ్ పరివార్ నిర్లజ్జగా చూపిన విషాద ఘటన అది. భారత సమాజ సహజీవన, బహుళత్వ చరిత్ర మీద మాయని మచ్చ అది.

అటువంటి దురంతం మీద సంఘ్ పరివార్ కు పశ్చాత్తాపం లేదు సరిగదా, మాసిపూసి, మారేడుకాయ చేసి, హంతకులను విచారణ నుంచే తప్పించదలచింది.



**ఎన్ వేణుగోపాల్**
**ఎడిటర్, వీక్షణం**

## వ్యవసాయాన్ని స్థిరమైన వ్యవస్థగా

# మార్చాల్సిన అవసరం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు సాంకేతిక పురోగతి, గ్లోబలైజేషన్ ప్రభావంతో వేగంగా మారుతున్నప్పటికీ, భారతదేశ ఆర్థిక స్థిరత్వానికి ఇప్పటికీ ప్రధాన ఆధారం వ్యవసాయ రంగమే. కోట్లాది మందికి ఉపాధిని అందించే ఈ రంగం కేవలం ఆహార ఉత్పత్తికే పరిమితం కాకుండా, గ్రామీణ సమాజానికి సామాజిక, ఆర్థిక భద్రతను కల్పించే వ్యవస్థగా కొనసాగుతోంది. 2019లో ప్రారంభమైన కోవిడ్ మహమ్మారి ఈ సత్యాన్ని మరింత స్పష్టంగా చాటింది. నగర కేంద్రిత ఉపాధి నమూనాలు ఒక్కసారిగా కుప్పకూలిన వేళ, గ్రామీణ భారతదేశానికి ఆశ్రయంగా నిలిచింది వ్యవసాయ రంగమే.

లాక్‌డౌన్ కాలంలో ఐటి, పారిశ్రామిక, నిర్మాణ రంగాల్లో లక్షలాది ఉద్యోగాలు నశించగా, వలస కార్మికులు పెద్ద సంఖ్యలో గ్రామాలకు తిరిగి వచ్చారు. కోవిడ్ ముగిసిన తర్వాత కూడా ఈ వలస పూర్తిగా తిరుగులేదని గణాంకాలు చెబుతున్నాయి. 2020 నుండి 2022 మధ్య కాలంలో గ్రామీణ శ్రామిక శక్తిలో సుమారు 5 కోట్ల 60 లక్షల మంది చేరగా, 2023?25 మధ్యకాలంలో కూడా వ్యవసాయంపై ఆధారపడే జనాభా వాటా తగ్గకుండా కొనసాగుతోంది. 2025 నాటికి వ్యవసాయ రంగంలో ఉపాధి వాటా సుమారు 47 నుండి 48 శాతం మధ్యలో కొనసాగుతుందని అంచనాలు సూచిస్తున్నాయి. ఇది వ్యవసాయం అకస్మాత్తుగా లాభదాయకమైంది కాబట్టి కాదు, కానీ వ్యవసాయాన్ని వదిలి వెళ్లే ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు తగినంత బలంగా లేవన్న వాస్తవాన్ని సూచిస్తుంది.

2004-05 నుండి 2018-19 మధ్య పట్టణాలకు వలస వెళ్లిన సుమారు 6 కోట్ల 60 లక్షల మంది వ్యవసాయ శ్రామికులు, 2019 తర్వాత ఐదేళ్లలో 6 కోట్ల 80 లక్షల మందికి పైగా గ్రామాలకు తిరిగి రావడం భారత అభివృద్ధి నమూనాపై కీలక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రజలను వ్యవసాయం నుంచి బయటకు నెట్టడం అభివృద్ధి వ్యూహం కాదని ఈ పరిణామం స్పష్టంగా నిరూపించింది. వ్యవసాయాన్ని ఆకర్షణీయంగా, స్థిరంగా, లాభదాయకంగా మార్చినప్పుడే గ్రామీణ నిరుద్యోగ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుంది. ఆర్థిక సర్వే 2024-25 ప్రాథమిక అంచనాల ప్రకారం, దేశ జనాభాలో సుమారు 64 నుండి 65 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. వ్యవసాయంపై నేరుగా లేదా పరోక్షంగా ఆధారపడే జనాభా వాటా ఇప్పటికీ 50 శాతానికి సమీపంలో ఉంది. ఈ పరిస్థితుల్లో గ్రామీణాభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం జాతీయ ఆర్థిక స్థిరత్వానికే ప్రమాదకరం. వ్యవసాయం కేవలం ఉపాధి రంగం మాత్రమే కాకుండా, దేశ ఆహార భద్రతకు ప్రాణవాయువుగా కొనసాగుతోంది. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న దేశంలో దేశీయ ఉత్పత్తికి ప్రత్యామ్నాయం లేదు.

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోతే వ్యవసాయం నిలబడదు. కనీస మద్దతు ధరల అమలు, మార్కెట్ మౌలిక వసతులు, నిల్వ సామర్థ్యం, విలువ జోడింపు వ్యవస్థలు బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. 2025 నాటికి వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ, రైతు ఆదాయం అదే స్థాయిలో పెరగడం లేదన్నది ప్రధాన సమస్య. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల ప్రభావం రైతును మరింత అస్థిరతకు గురిచేస్తోంది. కాబట్టి పంటల బీమా, వాతావరణ అనుకూల సాగు విధానాలు, దీర్ఘకాలిక రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యూహాలు తప్పనిసరి కావాలి. రైతు చేసే అప్పు వినియోగానికి కాదు, పెట్టుబడికే అన్న సత్యాన్ని విధాన రూపకర్తలు గుర్తించాలి. భూమి సాగులో ఉండాలంటే రైతుకు రుణ భద్రత, మార్కెట్ భరోసా ఉండాలి. గ్రామీణ కుటీర పరిశ్రమలు, పశు పోషణ, ఉద్యానవన సాగు, ఆహార ప్రాసెసింగ్ రంగాలను వ్యవసాయంతో అనుసంధానించడం ద్వారా ఆదాయ వైవిధ్యం సాధ్యమవుతుంది. ఇది గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ద్వారా 2025 నాటికి 9 కోట్లకు పైగా మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా మారారు. బ్యాంక్ లింకేజ్ ద్వారా పూచీకత్తు రహిత రుణాలు, అధిక తిరిగి చెల్లింపు శాతం గ్రామీణ మహిళల ఆర్థిక క్రమశిక్షణను నిరూపిస్తున్నాయి. గ్రామీణ మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 2018?19లో 19.7 శాతం నుండి 2023?24 నాటికి 30 శాతం దాటిందని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. ఇది వ్యవసాయ వృద్ధి, ప్రాథమిక సౌకర్యాల విస్తరణకు నిదర్శనం. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుబంధ ఆస్తులను సృష్టించడం ద్వారా దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతోంది. ఫామ్ పాండ్లు, పశువుల షెడ్‌లు, వర్మీకంపోస్టు గుంతలు వంటి ఆస్తులు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతూ, వలసలను తగ్గించడంలో సహాయపడుతున్నాయి. 2024?25లో వ్యవసాయ వృద్ధి మెరుగుపడటంతో ఉపాధి హామీ పథకం డిమాండ్ కొంత తగ్గడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సాధారణ స్థితికి చేరుతున్న సూచనగా చూడవచ్చు.

1996లో ప్రపంచ బ్యాంక్ సూచించినట్లుగా కోట్లాది మందిని వ్యవసాయం నుంచి పట్టణాలకు తరలించాలన్న ఆలోచనకు భిన్నంగా, గాంధీజీ ప్రతిపాదించిన గ్రామ స్వరాజ్య భావన నేటి పరిస్థితుల్లో మరింత ప్రాసంగికంగా మారింది. నాబార్డ్ 2023-24 నివేదిక ప్రకారం వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా వాటా 57 శాతం వరకు చేరడం, వ్యవసాయం ఇంకా భారతదేశానికి ఆధారభూత రంగమేనని స్పష్టం చేస్తోంది. మొత్తంగా చూస్తే, వ్యవసాయాన్ని భారం అని చూడే దృష్టికోణాన్ని విడిచిపెట్టి, ఉపాధి, ఆహార భద్రత, సామాజిక స్థిరత్వానికి మూలస్తంభంగా భావించాల్సిన అవసరం ఉంది. రైతు ఆదాయం పెరగకపోతే సంక్షేమ వ్యయం పెరుగుతుంది, సామాజిక అసమానతలు తీవ్రమవుతాయి. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆధునీకరించి, స్థిరమైన లాభదాయకమైన వ్యవస్థగా మార్చడం కాలం కోరుతున్న అనివార్య బాధ్యత. అదే భారతదేశ భవిష్యత్తుకు భరోసా.

2.ఈ మొత్తం పరిణామాలను సమగ్రంగా పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశ అభివృద్ధి భవితవ్యం వ్యవసాయ భవితవ్యంతో విడదీయరాని బంధంతో ముడిపడి ఉంది. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ వేగవంతమైన వృద్ధిని సాధించవచ్చన్న భావన గత రెండు దశాబ్దాల అనుభవంలో విఫలమైంది. నగర కేంద్రిత అభివృద్ధి నమూనా కోట్లాది మందికి స్థిరమైన ఉపాధిని కల్పించలేకపోయింది. ఆ లోటును భర్తీ చేసిన రంగం ఒక్కటే ? వ్యవసాయం.

గ్రామీణ భారతదేశం కేవలం ఉపాధి నిలయం మాత్రమే కాదు, సామాజిక స్థిరత్వానికి పునాది. రైతు పొలంలో నిలబడితే గ్రామం నిలబడుతుంది, గ్రామం నిలబడితే దేశం నిలబడుతుంది. ఈ సత్యాన్ని పాలసీ స్థాయిలో గుర్తించకపోతే ఆర్థిక అసమానతలు మరింత తీవ్రతరం అవుతాయి. వ్యవసాయం లాభదాయకం కాకపోతే రైతు ఆదాయం తగ్గుతుంది, రైతు ఆదాయం తగ్గితే సంక్షేమ వ్యయం పెరుగుతుంది, చివరకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారంగా మారుతుంది.

రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవడం కేవలం వ్యవసాయ సమస్య కాదు, అది మార్కెట్ వ్యవస్థ వైఫల్యం. ఈ వైఫల్యాన్ని సరిదిద్దే బాధ్యత ప్రభుత్వాలదే. ధరల స్థిరత్వం, పెట్టుబడి భద్రత, రిస్క్ రక్షణ లేకుండా వ్యవసాయాన్ని భవిష్యత్తు రంగంగా మార్చడం సాధ్యం కాదు. ప్రకృతి వైపరీత్యాల ముందు రైతు ఒంటరిగా నిలబడుతున్న పరిస్థితి ఇక కొనసాగకూడదు. వాతావరణ మార్పుల యుగంలో వ్యవసాయం మరింత జాగ్రత్తగా పాలించాల్సిన రంగంగా మారింది. నీరు, నేల, విత్తనాలు, పంటల వైవిధ్యం వంటి అంశాలను పాలసీల కేంద్రంలో ఉంచాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక పరిష్కారాలకన్నా దీర్ఘకాలిక వ్యవసాయ భద్రతే లక్ష్యంగా ఉండాలి. గ్రామీణ యువతకు వ్యవసాయం ఆకర్షణీయంగా మారకపోతే, నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమవుతుంది. కాబట్టి వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో, మార్కెట్ అనుసంధానంతో, విలువ జోడింపు అవకాశాలతో కలిపి చూడాలి. వ్యవసాయం సంప్రదాయ జీవనాధారం మాత్రమే కాదు, ఉపాధి సృష్టించే ఆర్థిక రంగంగా మారాలి. మహిళల భాగస్వామ్యం లేకుండా గ్రామీణాభివృద్ధి ఊహకే పరిమితం అవుతుంది. స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పడిన సామాజిక మూలధనాన్ని వ్యవసాయ విలువ గొలుసులోకి తీసుకురావడం అత్యవసరం. మహిళల ఆర్థిక సాధికారత కుటుంబ స్థిరత్వానికి, గ్రామీణ అభివృద్ధికి కీలకంగా మారుతోంది. ఉపాధి హామీ పథకాలు ఉపశమన సాధనాలుగానే కాకుండా, వ్యవసాయ ఉత్పాదకతను పెంచే ఆస్తుల సృష్టికి ఉపయోగపడాలి. ఈ దిశగా పాలసీ అమలు జరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో దీర్ఘకాలిక మార్పు సాధ్యమవుతుంది. ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలు ప్రతిపాదించిన అభివృద్ధి నమూనాలు భారతదేశ వాస్తవాలకు అనుగుణంగా లేకపోయాయని కాలమే నిరూపించింది. గాంధీజీ ప్రతిపాదించిన గ్రామ కేంద్రిత అభివృద్ధి దృష్టికోణమే నేటి పరిస్థితులకు మరింత సార్థకంగా కనిపిస్తోంది. మొత్తంగా చెప్పాలంటే వ్యవసాయాన్ని భారంగా భావించే దృష్టికోణం నుంచి బయటకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. వ్యవసాయం అవకాశాల రంగంగా మారినప్పుడే నిరుద్యోగం తగ్గుతుంది, ఆహార భద్రత నిలుస్తుంది, సామాజిక సమతుల్యత కాపాడబడుతుంది. రైతు గౌరవం, రైతు భద్రత దేశ భవిష్యత్తుకు పునాది.

అందుకే వ్యవసాయాన్ని స్థిరమైన లాభదాయకమైన వ్యవస్థగా మార్చడం ఒక ఎంపిక కాదు, అనివార్య అవసరం.



**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# ఆధునిక జీవనంలో విలువల క్షీణత



మారుతున్న కాలంలో.. కదులుతున్న బంధాలు కాలం మారుతోంది. మార్పు సహజం. కానీ ఆ మార్పు మన జీవన విధానాన్నే కాదు - మన ఆలోచనా ధోరణిని, బంధాలను, విలువలను కకూడ మార్చేస్తోంది.ఒకప్పుడు కుటుంబం అంటే భద్రత, సంరక్షణ, సంస్కారం. నేడు అదే కుటుంబం వ్యక్తుల సమాహారంగా మిగిలిపోతోంది. ప్రపంచీకరణ, ఆధునీకరణ, సాంకేతిక విప్లవం మన జీవితాన్ని సౌకర్యవంతం చేశాయన్నది వాస్తవం. అయితే ఆ సౌకర్యాల వెనుక మనిషి-మనిషి నుంచి దూరమవుతున్న చేదు నిజం దాగి ఉంది. వేగం పెరిగింది-కానీ సంబంధాల లోతు తగ్గింది.

**అభివృద్ధి పేరిట-విలువల బలి**

అభివృద్ధి అంటే కేవలం ఎత్తైన భవనాలా? వేగవంతమైన రహదారులా? లేక ఆదాయ గణాంకాలా?అభివృద్ధి నిజంగా మనిషిని మరింత మానవీయుడిగా మార్చకపోతే ? అది పురోగతేనా?నేటి సమాజంలో "నేను" అనే భావన "మనం" అనే భావనను మింగేస్తోంది. వ్యక్తి స్వేచ్ఛ పేరుతో సామూహిక బాధ్యత, కుటుంబ ధర్మం పక్కకు నెట్టబడుతోంది.ఈ నేపథ్యంలో భారతీయ కుటుంబ వ్యవస్థ ఎదుర్కొంటున్న మార్పులను-వాటి కారణాలు, ప్రభావాలను లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.

**ఒకనాటి ఉమ్మడి కుటుంబం-నేటి ఒంటరి గృహం**

ఒకప్పుడు భారతీయ కుటుంబం అంటే బహుళ తరాల సమ్మేళనం. తాత?బామ్మల అనుభవం, తల్లిదండ్రుల బాధ్యత, పిల్లల చైతన్యం కలిసిన జీవన పాఠశాల. సమస్య వచ్చినా పరిష్కారం ఇంట్లోనే దొరికేది. ఆనందం అయితే అందరిదీ.బాధ అయితే పంచుకునేదీ.కానీ నేడు ఆ ఉమ్మడి కుటుంబం జ్ఞాపకంగా మిగిలింది. ఉద్యోగాలు, పట్టణ జీవనం, ఆర్థిక ఒత్తిళ్లు ? ఇవన్నీ కలిసి చిన్న కుటుంబాల సంఖ్యను పెంచాయి. ఫలితంగా భావోద్వేగ భద్రత కంటే భౌతిక సౌకర్యాలకే ప్రాధాన్యం పెరిగింది.కుటుంబంలో మారుతున్న అధికార సమీకరణ గతంలో కుటుంబ నిర్ణయాలు పెద్దల ఆధ్వర్యంలో సమిష్టిగా జరిగేవి. నేడు స్త్రీ?పురుషులు కలిసి నిర్ణయాలు తీసుకునే సమానత్వ విధానం పెరిగింది. ఇది ఒక సానుకూల పరిణామమే.అయితే అదే సమయంలో మహిళలపై ద్వంద్వ బాధ్యతలు పెరిగాయి. ఇంటి పని -కార్యాలయ పని రెండింటినీ సమన్వయం చేసుకుంటూ మహిళలు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. సమానత్వం పేరుతో భారం మాత్రం అసమానంగా మారింది.

**వివాహ వ్యవస్థలో పెను మార్పులు**

వివాహం ఒక సామాజిక బంధం నుంచి వ్యక్తిగత నిర్ణయంగా మారింది. ప్రేమ వివాహాలు, సహజీవనం, వివాహాన్ని ఆలస్యం చేయడం లేదా పూర్తిగా తిరస్కరించడం వంటి ధోరణులు పెరుగుతున్నాయి. స్వలింగ భాగస్వామ్యాలపై చర్చలు, అంగీకారాలు కూడా సమాజంలో కొత్త దశను సూచిస్తున్నాయి. కానీ ఈ మార్పుల మధ్య బాధ్యత, సహనం, త్యాగం వంటి విలువలు క్రమంగా కరిగి పోతున్నాయి. ఫలితంగా విడాకుల రేటు గణనీయంగా పెరిగింది. ఇది వ్యక్తిగత నిర్ణయంగా కనిపించినా, దీని ప్రభావం పిల్లలపై, సమాజంపై తీవ్రంగా ఉంటుంది.

వృద్ధులు - కుటుంబం నుంచి సమాజం వరకు ఒంటరివారు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ చట్టం 2007 ప్రకారం వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ సంతాన బాధ్యత. కానీ వాస్తవంలో వృద్ధులు ఆశ్రమాలకే పరిమిత మవుతున్నారు.పిల్లలు ఉద్యోగాల్లో నిమగ్నమై, తమ ప్రపంచంలో తాము బిజీగా ఉండగా-వృద్ధులు ఒంటరితనం, నిరాశకు గురవుతున్నారు.ఇది చట్టపరమైన సమస్య మాత్రమే కాదు,సాంస్కృతిక వైఫల్యం.

**సాంకేతికత- అనుసంధానమా? దూరమా?**

మొబైల్, సోషల్ మీడియా కుటుంబ సభ్యులను ఎప్పుడూ కలిపి ఉంచుతున్నాయా! అనిపిస్తుంది. కానీ అదే సాంకేతికత ముఖాముఖి సంభాషణలను తగ్గించి, బంధాలను ఉపరితల స్థాయికి పరిమితం చేస్తోంది. ఇప్పుడు కృత్రిమ మేధ(ఏఐ) యుగంలోకి అడుగుపెడుతున్న వేళ..మానవ సంబంధాలకు మరింత సవాళ్లు ఎదుర్కోనున్నాయో! సత్ఫలితాలు ఇవ్వనున్నాయో? రాబోవు కాలం నిర్ణయిస్తుంది.సానుకూల-ప్రతికూల ప్రభావాల సమీక్ష సానుకూలంగా చూస్తే-పిల్లల విద్యపై శ్రద్ధ, తల్లిదండ్రుల పాత్ర పెరగడం, మహిళల స్వతంత్రత వంటి అంశాలు కనిపిస్తున్నాయి.అదే సమయంలో తరాల మధ్య దూరం, పిల్లల మానసిక ఒత్తిడి, వృద్ధుల నిర్లక్ష్యం, మహిళలపై అధిక భారం వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి.ఇవి అన్నీ వ్యక్తివాదం పెరిగిన దుష్పరిణామాలే.

**విలువైన సమాజ నిర్మాణం ఉమ్మడి బాధ్యత**

ఇంటి గోడల మధ్య బంధాలు కూలితే -సమాజ భవనానికి పునాది ఎక్కడ నిలుస్తుంది?మనిషి ఎంత ఎత్తుకు ఎదిగినా,విలువలు లేకపోతే అది ఎదుగుదల కాదు,ఒంటరితనం.అభివృద్ధి వేగానికి బ్రేక్ అవసరం లేదు,కానీ దిశ తప్పకుండా కావాలి."నేను" నుంచి "మనం" వైపు, వ్యక్తి నుంచి కుటుంబం వైపు..స్వేచ్ఛ నుంచి బాధ్యతవైపు మళ్లీ ప్రయాణం మొదలు పెట్టినప్పుడే భారతీయ సమాజం తన అసలైన శక్తిని తిరిగి పొందుతుంది.విలువలతో కూడిన కుటుంబాలే రేపటి వెలుగైన సమాజాన్ని నిర్మిస్తాయి.అదే మన ముందున్న మార్గం,అదే మన ముందున్న బాధ్యత.

**మేకిరి దామోదర్**
**సామాజిక విశ్లేషకులు,**
**వరంగల్, ఫోన్ :9573666650**

# తప్పుల తడకగా మున్సిపల్ ఓటరు ముసాయిదా

- తక్షణమే తప్పులను సరి చేయాలి
- బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నం
- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 3 (జనం సాక్షి) :** మెదక్ పట్టణంలో 32 వార్డుల ఓటరు లిస్టు డ్రాఫ్ట చేసి పొందుపర్చిన జాబితలో తీవ్ర తప్పిదాలు ఉన్నాయని వాటిని సవరించాలని బిఆర్ఎస్ పట్టణ నాయకులు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ అన్నారు. శనివారం మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు,నాయకులతో కలిసి మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రచురించిన ఓటరు ముసాయిదా జాబితలో పూర్తిగా తప్పులు ఉన్నాయని అన్నారు. ఒక వార్డుకు సంబంధించిన ఓటర్లు మరో వార్డులో రావడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో డ్రాఫ్ట చేసిన విధంగా చేయడం లేదని అన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అధికారులు ఫీల్డ్ లోకి వెళ్ళి 2020 ఏ విధంగా ఉందో డోర్ టు డోర్ , క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి జాబితాను సిద్ధం చేయాలని ఈ సందర్బంగా కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ లు ఆర్కే.శ్రీనివాస్, మాయ.మల్లేశం,న్యాయవాది జీవన్ రావు,నాయకులు ప్రభు రెడ్డి, మోచి. కిషన్,ఏనుగుల.రాజు, మెడిశెట్టి.శంకర్, గోపాల్, ఫాజిల్, రుక్మ చారి,మెహన్,లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలి

- ఎంఈఓ ఉమారాణి




**మెదక్, జనవరి 3 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో పేద, బడుగు... బలహీనవర్గాల పిల్లల అభివృద్ధికి సామాజిక స్పృహతో ఉపాధ్యాయులు పనిచేసి ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలని కొల్చారం మండల విద్యాధికారి ఉమారాణి అన్నారు. జిల్లాలోని కొల్చారం మండలం పోతనశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి పి టి ఎఫ్ క్యాలెండర్ ను శనివారం టి పి టి ఎఫ్ స్టేట్ కౌన్సిలర్ ఈ సంగయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య మాట్లాడుతూ పి ఆర్ సి ని ప్రభుత్వం వెంటనే ప్రకటించి కరువు బత్యం రిలీజ్ చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలన్నారు. 20 సంవత్సరాల కంటే ముందు నియమించబడ్డ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టిపిటిఎఫ్ సంఘం నిరంతరం ఉద్యమిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జీవరత్నం, సునీత, పోచయ్య సిద్ధిరాములు తులసి, శ్రీరాములు, యాదగిరి, దిగంబర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్టిఎల్ లో ఏర్పాటు చేసిన గేట్ తొలగింపు



**తూప్రాన్, జనవరి 3 (జనం సాక్షి) :** మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి చెరువు కబ్జాకు గురైన విషయం విషయంపై గ్రామస్తుల ఆందోళన వ్యక్తం చేయడంతో ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు స్పందించి గేటును తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఉదయం నియో సీడ్ పరిశ్రమ కబ్జా చేసి ఎఫ్టీఎల్ పెట్టిన గేట్ ను తో తొలగించారు. మనోహరబాద్ మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పల్లి చెరువు కబ్జా చేసి గేట్ ఏర్పాటు చేసిన విషయం వార్తలు రావడంతో నియో సీడ్ యాజమాన్యం గేటును తొలగించడంతో గ్రామస్థులు చుట్టూ ప్రక్కల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు గేటు తొలగించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## సమస్యలు అభివృద్ధిపై ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు



**రాజేంద్రనగర్, జనవరి 3 (జనం సాక్షి) :** మణికొండ డివిజన్లు, నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, పౌర సమస్యలపై చర్చించేందుకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కోండా విశ్వేశ్వర్ రెడ్డి ని శనివారం సీనియర్ బీజేపీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిని పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల సన్నాహాలు, పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఎంపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అల్కాపూర్ టౌన్షిప్?ఓఆర్ఆర్ లింక్ రోడ్డు సమస్యపై చర్చించగా, ఈ అంశంపై ఇప్పటికే రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ను కలిశానని, త్వరలోనే పరిష్కారం చూపుతానని ఎంపీ హామీ ఇచ్చారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సిద్ధప్ప, సీనియర్ నాయకులు బీరప్ప, డా. శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, చిరంజీత్ ఘోష్తో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా విద్యాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం

- మండల విద్యాధికారి ఉమారాణి



**మెదక్, జనవరి 3 (జనం సాక్షి) :** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉమారాణి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సమానత్వం, చైతన్యం సాధ్యమవుతుందని పేర్కొంటూ, సావిత్రిబాయి పూలే గారి అడుగుజాడల్లో నడుస్తూ జ్ఞానజ్యోతులను వెలిగిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది సాయికుమార్, రాజశేఖర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఆర్టియు గోడపత్రిక ఆవిష్కరించిన ఎంఈఓ



మెదక్, జనవరి 3 (జనం సాక్షి) : కొల్చారం మండలం కేంద్రంలో పి ఆర్ టి యు గోడ పత్రికను మండల విద్యాధికారి ఉమారాణి మండల తాసిల్దార్ శ్రీనివాస చారి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కర్ణాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాశం వెంకటేశం, దుర్గయ్య, జీవరత్నం, అంబికా సోని, ఉపాధ్యాయులు శశాంక్ అరవింద్ యాదవ రెడ్డి, శ్రీరామ్, ఏ లేశం నరేష్ చారి, వీర్ కుమార్, వెంకటేశం, సుకన్య ,రేణుక, ఆకాంక్ష సత్యలక్ష్మి ,నవనీత, దివ్య ప్రమీల, ప్రియాంక, గీత రాజశేఖర్ ,సాయి పాల్గొన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం అయినటువంటి సావిత్రి భాయ్ జయంతిని పురస్కరించుకొని కొల్చారం మండల విద్యాధికారిని ఉమారాణి, పి ఆర్ టి యు టీఎస్ కొల్చారం శాఖ ఘనంగా సన్మానించారు.

## వరిపంట సాగును పాడుచేశరంటూ పోలీసులకు ఫిర్యాదు



**ఊరుకొండ, జనవరి 3 (జనం సాక్షి) :** తమ వ్యవసాయ పొలంలో తాము సాగుచేసిన వరిపంట సాగును గ్రామానికి చెందిన పాలి భాగస్తులు పిన్నంశెట్టి వెంకటమ్మ, అజయ్ కుమార్, శివ కుమార్ లు పాడుచేశారని.. పొలం యజమానులు పాపిశెట్టి జ్యోతి, భారతిలు శనివారం ఊరుకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారి మాట్లాడుతూ.. వ్యవసాయ పొలానికి సంబంధించిన పాస్ బుక్, రిజిస్ట్రేషన్ దాక్యు మెంట్లు ఉన్నప్పటికీ.. తహసిల్దార్ కార్యాలయం నుండి పొజిషన్ సర్టిఫికెట్ తీసుకుని వస్తేనే కేసు నమోదు చేయడం జరుగుతుందని.. లేని పక్షంలో కేసు నమోదు చేయడం జరుగదు అని.. తేల్చి చెప్పారు. పొజిషన్ సర్టిఫికెట్ జనవరి 6వరకు పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని.. లేని ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగదు అని పోలీసులు తెలిపినట్లు బాదితులు తెలిపారు.ఎవరైతే పంట నష్టం చేశారు వాళ్లు 2018లో కొంత భాగం అమ్ముకొని బౌండరీ చేయించారు మిగతా పొలం కూడా అమ్మిన దాని పక్కననే ఉంటది కానీ వీళ్లు కక్షపూరితంగా మా పొలం కావాలని మాది అని చెప్పి దౌర్జన్యంగా పోలీసులు , రాజకీయ నాయకుల అండతో మా పంటను నాశనం చేశారని తెలిపారు కేసు పెడితే కూడా పోలీసులు పట్టించుకోవడంలేదని బాధితులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, జనవరి 3 (జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. పనుల్లో నాణ్యత లోపం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సున్నపు వసంతం, గ్రామ సర్పంచ్ పామెన రాములు, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, గుడి మల్కపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్లు రామచంద్రయ్య గౌడ్, పడాల ప్రభాకర్, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యుటీఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**మాగనూర్, జనవరి 3 (జనం సాక్షి) :** మాగనూరు జెడ్పీ హైస్కూల్ లో శనివారం ఎంఈఓ మురలీధర్ రెడ్డి చేత నూతన సంవత్సర టీఎస్ యుటిఎఫ్ 2026 క్యాలెండర్,డైరీ ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్య లన్నీ పరిష్కార మయ్యే దిశగా ఉపాధ్యాయులందరూ సహకరిస్తే ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి, బకాయిలు, డీఏలను హెల్త్ కార్డులను సకాలంలో సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి జిల్లా కార్యదర్శి రాజేష్ కుమార్ మండల నాయకులు శంకర్ దుబ్బన్న రాకేష్ శర్మ జమ్మన్న నరసింహులు సంధ్య విజయలక్ష్మి రమా మహేశ్వరి దేవి సంజన అనిత వెంకట్ రాములు రవి గోపాల్ సరస్వతి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణను కలిసిన బీజేపీ నాయకులు



**ఊర్కొండ, జనవరి 3 (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మను బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండలంలోని రేవెల్లి గ్రామనికి చెందిన యువకులు భారతీయ జనతాపార్టీలోకి డీకే అరుణమ్మ గారి సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల బిజెపి అధ్యక్షులు కే రాజేందర్ గౌడ్,పాలమూరు కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు ఓర్స్ ఆంజనేయులు,మండల ప్రధాన కార్యదర్శి పరుశురాం ,కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సైబర్ బాధితులకు ఊరట

- 7.36 లక్షల రిఫండ్
- ఆర్డర్ కాపీలు అందజేసిన నేరెడ్ మెట్ పోలీసులు



**మల్కాజిగిరి, జనవరి 3 (జనంసాక్షి) :** సైబర్ నేరగాళ్ల బారిన పడి నగదు కోల్పోయిన 37 మంది బాధితులకు నేరెడ్ మెట్ పోలీసులు ఊరటనిచ్చారు. బాధితులు పోగొట్టుకున్న 7,36,000 నగదును కోర్టు ద్వారా ప్రాసెస్ చేయించి, దానికి సంబంధించిన రిఫండ్ ఆర్డర్ కాపీలను శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు సైబర్ నేరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటిపి వివరాలను పంచుకోవద్దని కోరారు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురైతే, వెంటనే గోల్డెన్ అవర్ తొలి గంట లో స్పందించి వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్కు సకాలంలో ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. బాధితులకు నగదు రీఫండ్ చేయడంలో చురుగ్గా వ్యవహరించిన సైబర్ స్టాఫ్ కానిస్టేబుల్ కాంతయ్య, ఉమెన్ పీసీ స్వప్నారెడ్డిలను అభినందించారు.

# కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం




**చేర్యాల, జనవరి 3 (జనంసాక్షి) :** చేర్యాల మండలం కడవేర్గు ప్రాథమిక పాఠశాలలో "రూమ్ టూ రీడ్" అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా శనివారం ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని చేర్యాల మండల విద్యాధికారి బైర నరేందర్ తో కలిసి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గొంటి బుచ్చయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కడవేర్గు గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే విద్య పట్ల అభిరుచి పెంచుకొని చదువులో రాణించాలని కోరారు. మండల విద్యాధికారి బి.నరేందర్ మాట్లాడుతూ.. మండలంలో ఏడు పాఠశాలలను సదరు స్వచ్ఛంద సంస్థ ఎంపిక చేయడం జరిగిందని, గ్రంథాలయంలో 600 వరకు పుస్తకాలు విద్యార్థుల పఠన స్థాయికి అనుగుణంగా ఉన్నాయని, విద్యార్థులందరూ వారికి కేటాయించిన సమయంలో పుస్తకాలను చదివి పఠన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కడవేర్గు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజమణి గారు మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బాల బాలికలు సమాజంలో వస్తున్నటువంటి మార్పులను ఎప్పటికప్పుడు అర్థం చేసుకొని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే జయంతి పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నూతనంగా గ్రామంలో ప్రజా ప్రతినిధులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన గ్రామ సర్పంచ్ రమేష్ గారితో పాటు, ఉప సర్పంచ్ జంగ సురేందర్, వార్డు సభ్యులు గదరాజు ఇందిర లను పాఠశాల తరఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడవేర్గు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజమణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మద్దూరి పుష్ప, ఉపాధ్యాయులు బి.అజయ్ కుమార్, వి.వేణుగోపాల్, కె.ప్రశాంత్ కుమార్, సిఆర్ పిఎం.రవీందర్, లిటరసి ఫెసిలిటేటర్ ఉదయశ్రీ, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హైదర్షాకోట్లో బీఆర్ఎస్లోకి భారీ చేరికలు



**రాజేంద్రనగర్, జనవరి 3 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో చేరారు. హైదర్ షాకోట్ డివిజన్కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు నగేష్, ప్రవీణ్, సురేష్, దామోదర్ గోపాల్, రవి, జగదీశ్ చారి, లింగన్న, బలవంత్ ముదిరాజ్తో పాటు వారి అనుచరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి గంగానీ రవికుమార్, మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్, జ్యోతి, మాధవి, మల్లీశ్వరి, శాంతి కుమార్, మహేష్, చంద్రశేఖర్, రాజకుమార్, మహేందర్ గోవర్ధన్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సాధన సాకారానికి మహిళలు ముందుకు రావాలి

● **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి) :** నిరుద్యోగ యువత, మహిళలకు వనపర్తి జిల్లాలోని స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి, కొన్ని సంస్థలలో ఉద్యోగం పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం ఉదయం మర్రికుంట మెడికల్ కళాశాల పక్కన ఉన్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టగొడుగుల సాగు శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరాలంటే జిల్లాలోని మహిళలు స్వయం ఉపాధికి ముందుకు రావాలని సూచించారు. ఆర్సెటి ద్వారా మహిళలకు, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ పొందిన వారికి వివిధ సంస్థలో ఉపాధి అవకాశాలు సైతం కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు యూనిట్లు పెట్టుకొని పారిశ్రామికవేత్తలుగా మారేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు సైతం ఉలిస్తున్నాయన్నారు. పి.యం. ఈ.జి.వై ద్వారా 20 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఉపాధి పొందుతూ మరొకరికి ఉపాధి కల్పించాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ ద్వారా ఇస్తున్న శిక్షణ పై గ్రామీణ స్థాయిలో ప్రచారం కల్పించి మరింతమంది శిక్షణకు ముందుకు వచ్చే విధంగా చూడాలన్నారు. పుట్టగొడుగుల సాగు పై జనవరి 3నుండి 12వ తేదీ వరకున్ 10 రోజుల పాటు ఇవ్వనున్న శిక్షణ కార్యక్రమంలో బాగా నేర్చుకొని యూనిట్లు ప్రారంభించి ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు. మొదటి విడతలో వన్ జి.పి. వన్ బిసి సఖి శిక్షణ కార్యక్రమం ద్వారా బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక విద్యా, సైబర్ నేరాల పై శిక్షణ పొంది ఉత్తీర?త సాధించిన 28 మంది మహిళలకు కలెక్టర్ తన చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సెటి ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, డి.పి.యం.నాగమల్లిక, ఆర్సెటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత




**వనపర్తి బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి) :** రోడ్డు సేఫ్టీ నిబంధనల పై ప్రతి ఒక్కరికి, తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి బి మానస పిలుపునిచ్చారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ బాయ్స్ పాఠశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు ప్ల కార్డులను ప్రదర్శిస్తూ రోడ్డు సేఫ్టీ పై ఏ ఎంవిఐ సైదులు నాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అనే అంశంపై విద్యార్థులకు త్వరలో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామని ఈ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు డిటిఓ కార్యాలయం నుండి బహుమతులు అందజేస్తామని, డిటిఓ మానస తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ శ్రీను. వెంకటేశ్ పాఠశాలల ప్రిన్సిపాల్లు ఉన్నారు.

## మహిళల హక్కుల పోరాటానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే..



**రేవల్లి, జనవరి 3 (జనంసాక్షి) :** మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి మహిళల ఆర్థిక స్వతంత్రానికి, కుల వివక్షతకు కృషి చేసిన మహనీయురాలని గోపాల్ పేట్ సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న అన్నారు. శనివారం గోపాల్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందరరేగా నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయురాలుగా సేవలు అందించారని అన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళల విద్య కోసం కృషి చేస్తూ ఎన్నో పాఠశాలలు,సామాజిక సేవలు చేశారని కొనియాడారు. అనంతరం స్కూల్ సిబ్బంది గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్నకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, వారి సిబ్బంది గోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై దుష్ప్రచారాన్ని ఆపాలి

**హుస్నాబాద్, జనవరి 3 (జనం సాక్షి) :** రాజ్యాంగబద్ధంగా అమలులో ఉన్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ (ఇబిూ) రిజర్వేషన్లపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే కుట్రలను సాగనివ్వబోమని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐలినేని మల్లిఖార్జున రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. జనవరి 11న హనుమకొండలో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర స్థాయి "ఓసి ల సింహగర్జన సమరభేరి" బహిరంగ సభ ఏర్పాట్లపై శనివారం హుస్నాబాద్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని దుష్ట శక్తులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై దుష్ప్రచారం చేస్తూ ఆయా కులాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాలతో ఓసీలను బలహీనపరచాలనే కుయుక్తులను తీవ్రంగా ఖండించారు. ఓసీలకు ఇప్పటికీ రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా ఆర్థిక అంగబలం కారణంగా ఓసి అభ్యర్థులు గెలవలేకపోయారని తెలిపారు. జనరల్ స్థానాల్లో సైతం 50 శాతం సీట్లు సాధించలేకపోయిన పరిస్థితి బాధాకరమన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలన్నదే ఓసి జేఏసీ లక్ష్యమని స్పష్టం చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఓసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల్లో వయోపరిమితిని పెంచాలని, ఈడబ్ల్యూఎస్‌కు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే అదే వర్గానికి భర్తీ చేయాలని కోరారు. అలాగే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ అర్హత పరీక్షలో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కనీస మార్కులను 90 నుంచి 70కి తగ్గించాలని, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేందుకు జనవరి 11న సాయంత్రం 3 గంటలకు హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఓసి జేఏసీ ఆధ్వర్యంలో లక్ష మందితో



భారీ "ఓసి ల సింహగర్జన" బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఓసి వర్గీయులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు, ప్రచార సామగ్రిని నిర్వాహకులకు అందజేశారు. సమావేశంలో నాయకులు రేమిడి వెంకట్రాం రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగం, తిరుపతి తదితరులతో పాటు హుస్నాబాద్ డివిజన్ ఓసి ఐకాస నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రత పోలీసు బాధ్యత

**మహబూబ్‌నగర్ క్రైమ్, జనవరి 3 (జనం సాక్షి) :** జిల్లా ఎస్.పి. డి. జానకి ఆదేశాల మేరకు హన్వాడ పోలీసు స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సల్లోనిపల్లిలో "సురక్ష పోలీసు కళాబృందం" షీటీం మరియు ఏ హేచ్ టీ యూవారి సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుంది. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల్య



వివాహాల వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్-100 లేదా 1098 కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ 18 సంవత్సరాల లోపు బాలలపై ఉద్దేశపూర్వక లైంగిక దాడులకు పాల్పడితే ఫోక్సో చట్టం 2012 ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని, మహిళా బాలిక భద్రత కోసం ప్రత్యేకించి షిటీములు పనిచేస్తున్నాయని ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఉంటే షీ టీం నెంబర్ 8712659365 సంప్రదించి సహాయం పొందాలని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. డి.జానకి సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ మధులత శాలిని, ఏ హేచ్ టీయూ ఇన్చార్జి సుజాత ఎస్ఐ ఉపాధ్యాయులు, విద్యార్థులు హన్వాడ పోలీస్ స్టేషన్ నుండి కానిస్టేబుళ్లు చంద్రశేఖర్ రెడ్డి రాఘవేందర్ షీటీం సభ్యులు శ్రీమతి జయరాణి ఏఎస్ఐ శేఖర్ నాయక్, జ్యోతి హెచ్సి, వరప్రసాద్ పి సి పోలీసు కళా బృందం సభ్యులు డి.రాములు హెచ్ సి బి.జగదీష్, బాలరాజు పాల్గొన్నారు.

## రైతుల వివరాల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

● **కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి**



**గద్వాల నడిగడ్డ, జనవరి 3 (జనం సాక్షి) :** రైతుల భూములు, పంటలు,ఇతర వివరాలు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసి యూనిక్ ఐడి ఇవ్వాలనే ఉద్దేశంతో చేపట్టిన ఫార్మర్ రిజిస్టి ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేయాలని కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో మీసేవ కేంద్రాల్లో రైతులకు సంబంధించిన వివరాలను ఫార్మర్ రిజిస్టిలో నమోదు చేసే ప్రక్రియపై విఎల్ఈ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఏవో పాల్గొని మాట్లాడారు. రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు సమర్ధవంతంగా, సులభంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు ఫార్మర్ రిజిస్టి దోహదపడుతుందన్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు, ఆధార్‌కార్డుతో లింక్ ఉన్న మొబైల్ నెంబర్ను రిజిస్టికి వినియోగించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 1.83 లక్షలకు పైగా రైతులు ఉండగా ఇప్పటిదాకా 54 శాతం మాత్రమే ఫార్మర్ రిజిస్టిలో తమ వివరాలు నమోదు చేసుకున్నారని మిగిలిన వారందరి వివరాలను త్వరితగతిన నమోదు చేయాల్సి ఉందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ సాంకేతిక అధికారి చంద్రశేఖర్ విఎల్ఈలకు క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సంగీతలక్ష్మి, ఈడిఎం శివ, ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నాగన్న స్ఫూర్తితో ప్రజల కోసం పోరాడాలి



**వనపర్తి బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి) :** సిపిఐ వనపర్తి పట్టణ మాజీ కార్యదర్శి కామ్రేడ్ బొలమోని నాగన్న స్ఫూర్తితో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. వనపర్తి భగత్‌సింగ్ నగర్‌లో మరణించిన సిపిఐ మాజీ పట్టణ కార్యదర్శి బొలెమోని నాగన్న భౌతిక కాయంపై సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా నేతలు కళావతమ్మ, పృథ్వి నాథం, చిన్న కురుమన్న, జయమ్మ, వంశీ, ఎర్రన్న తదితరులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. నాగన్న అమర్ హై, జోహార్ కామ్రేడ్ నాగన్న, నాగన్న ఆశయాలు సాధిస్తామని నినాదాలు చేశారు. వనపర్తి లో పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే అన్నారు. అనంతరం జరిగిన ప్రదర్శనలు పార్టీ నేతలు పాల్గొన్నారు. పార్టీ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. జయమ్మ గోపాలకృష్ణ ఎర్రకురుమన్న జ్యోతి వంశీ శిరీష కొండన్న రాంబాబు, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాటంతోనే జీతాలు

**వనపర్తి బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి) :** పోరాటంతోనే స్వీపర్లకు 9 నెలల పెండింగ్ జీతాలు జనవరి 1న ప్రభుత్వం ఇచ్చిందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మోష అన్నారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సమావేశం ఖయ్యూం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మోష మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వీపర్లు మాత్రమే నెలకు కేవలం రూ. 5200 అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారన్నారు. ఇంత తక్కువ వేతనం ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగికి లేదన్నారు. ఇచ్చే ఆ తక్కువ వేతనం కూడా ప్రతి నెల ఇవ్వకుండా సుప్రీంకోర్టు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని స్పష్టమైన తీర్పు ఉన్న, ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వెంటనే స్వీపర్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నెలకు రూ. 5,200 వేతనం ఇస్తున్నారని ఇంత తక్కువ వేతనం రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేదన్నారు. ఇచ్చే 5200 కూడా ప్రతినెల ఇవ్వకుండా 7 ,8 నెలలకు ఒకసారి ఇస్తున్నారని ప్రతినెల బతికేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనం ఇస్తారని స్వీపర్లకు ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వీపర్ల ఉద్యోగాలను రెగ్యులర్




చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని వసతులు కల్పించాలన్నారు. 30, 40 ఏళ్ల నుంచి చాలీచాలని వేతనానికే పనిచేస్తూ రెగ్యులర్ అవుతుందని ఆశలతో ఉన్నారన్నారు. ఉద్యోగ భద్రత కోసం జీతాల పెంపు కోసం పోరాటానికి సిద్ధం కావాలన్నారు. గోపాల్ గౌడ్ శోభారాణి రమేష్ అభిమన్యు మన్నెమ్మ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌ఓలు సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా పని చేయాలి

● **రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**గద్వాల నడిగడ్డ, జనవరి 3 (జనం సాక్షి) :** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బి.ఎల్.ఓకి ప్రతి రోజు 30-40 ఎంట్రీల లక్ష్యాన్ని కేటాయించి, ప్రతి ఇంటి వద్దకు




వెళ్లి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సందర్శనలు నిర్వహించి, టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు. సూపర్వైజర్లు కూడా ప్రతీ రోజు ఇంటి ఇంటికి వెళ్లి ఫీల్డ్ సందర్శనలు నిర్వహిస్తూ ఎంట్రీలు పూర్తి చేయాలని సూచించారు. ఏ.ఈ.ఆర్.ఓలు, ఈ.ఆర్.ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డెస్క్ వర్క్‌ను సమాంతరంగా నిర్వహిస్తూ డేటా సరిగా ఎంటర్ అయ్యేలా చూసుకోవాలని సూచించారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు 49 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, ఎస్ఐఆర్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు లక్ష్యాలు కేటాయించి,క్షేత్ర స్థాయిలో ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ అలివేలు,ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్గిలో కెమికల్ కర్మాగారాన్ని రద్దు చేయాలని అదనపు కలెక్టర్ వినతి



**న్యాల్‌కల్, జనవరి 3 (జనం సాక్షి) :** ప్రజల ప్రాణాలు, పంచభూతాలు, ప్రకృతిని నాశనం చేసే కెమికల్ రసాయన పరిశ్రమల ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని కోరుతూ పలువురు గ్రామస్తులు అదనపు కలెక్టర్ మాధురినకు వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం న్యాల్ కల్ మండలంలోని మల్గి గ్రామ శివారులో "శ్రీ ఆషా ఆల్ది" రసాయన పరిశ్రమల ఏర్పాటుకై నిర్వహించిన "పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ" కార్యక్రమంలో హాజరైన జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారిణి విజయలక్ష్మి, జహీరాబాద్ డివిజన్ ఆర్డిఓ దేవుజాలకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ముగిసిన అనంతరం మల్గి, డప్పూర్ గ్రామాలకు చెందిన ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని వినతి పత్రాన్ని అందజేశారు. కాలుష్య కర్మాగారాన్ని రద్దుచేసి ప్రజా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని విన్నవించారు.



# పొలం బాట వదిలి..

• యూరియా బాట పట్టిన రైతన్న

**ఆత్మకూర్, జనవరి 3 (జనం సాక్షి):** యూరియా కోసం రైతులకు పాట్లు తప్పడం లేదు. ఖరీఫ్ సీజన్లో ఏ విధంగా అయితే యూరియా కోసం ఇబ్బందులు పడ్డారో తిరిగి రబీ లో కూడా అవే బాధలు ఎదురవుతున్నాయి. ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఏసిఎస్ గోదాం ఎదుట యూరియా కోసం రైతులు ఉదయం నాలుగు గంటల నుంచి పడిగాపులు కాశారు. అయితే ఎకరానికి ఒక యూరియా బస్తా ఇవ్వడంతో రైతులు నాన ఇబ్బందులకు గురవుతున్నారు. పంటకు అదునుకు యూరియా వేయకపోతే పంట దిగుబడి రాక అప్పుల పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదారు ఎకరాలు ఉన్న రైతులు యూరియా అందక వారం రోజుల నుంచి గోదాం వద్దనే పడిగాడ్పులు కాస్తున్నారు. ముందు జాత నాట్లు వేసి యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు కొందరైతే ఆలస్యంగా నార్లు పోసిన రైతులు దుక్కులు దున్ని నాట్లు వేసేందుకు కూలీలను సమకూర్చుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. యూరియా దిగుమతి రావడంతో ఆయా పనులను పక్కకు పెట్టి యూరియా కోసం సొసైటీ కార్యాలయం ముందు గంటల తరబడి క్యూలో నిలుచుకోవాల్సి వస్తుంది రైతులకు సక్రమంగా పంపిణీ చేయడంలో ఎందుకు విఫలమవుతున్నారో అని రైతుల ప్రశ్నిస్తున్నారు. పైగా రైతులు దోమ్మి చేస్తున్నట్టుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పంపిణీ చేయడంలో కూడా పూర్తిగా విఫలమ వుతున్నారని రైతులు అధికారులపై మండిపడు తున్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా బుక్ చేయించి రైతులకు యూరియా పంపిణీ చేస్తామని చెప్పిన అధికారులు మరల పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేస్తున్నారు. యూరియా పంపిణీ వ్యవహారంలో సంబంధిత అధికారులు రైతులకు సమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులపై రైతులు తీవ్ర అగ్రం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదివాసులు విద్యా రంగంలో ముందుకు రాణించాలి

• గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**నూగూర్ వెంకటాపురం జనవరి3(జనం సాక్షి):** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగ న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొమరం భీమ్ కాలనీలో ఆదివాసులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడు తూ.. ఆదివాసీలని విద్యా రంగంలో ముందుకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా గొండ్వాన లా..కాలేజి ఏర్పాటు చేస్తే ఆదివాసులు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఆదివాసులు ఉన్నత విద్యల కోసం ఆర్థికంగా పెట్టలేక చదువుకోవాలంటే వెనకడుగు వేస్తున్నారని,అలా ఏజెన్సీ గ్రామాలలో ఎంతోమంది నిరుద్యోగులు మిగిలిపోతున్నారని అన్నారు.అలాగే ఆదివాసులకు వారి హక్కులు చట్టాలను తెలుసుకోవాలంటే ఖచ్చితంగా భద్రాచలం కేంద్రంగా లా కళాశాల ఏర్పాటు చేయాలని, ఇందులో భాగంగా గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మరో కొత్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

• జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు బ్యూరో,జనవరి03(జనం సాక్షి):** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించబడగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను, వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళ లు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అనంతరం మరొక విశిష్ట అతిథి ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, వారి స్ఫూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని,మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు.అనంతరం జిల్లాలోని 21 మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు.అనంతరం ఇదే వేదికపై జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు ద్వారా పదవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేయబడినటువంటి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక, సంసిద్ధత కార్యక్రమం సంబంధించినటువంటి బుక్లెట్ లు అతిథులచే ఆవిష్కరించడం జరిగింది. ఎస్హెచ్వీఆర్ (స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్) ద్వారా రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన ఆరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటుగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి,బిసి నాయకులు చింత నిప్పుల బిక్షపతి,డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ,ఏసీజీఈ వినోద్ కుమార్, కార్యాలయ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ సతీష్ చంద్రమానస్, కోఆర్డినేటర్లు బుర్ర రజిత,గుల్ల పెల్లి సాంబయ్య, అన్ని ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర

• మొక్కులు చెల్లించుకున్న కోవ వంశీయులు



**రామకృష్ణాపూర్, జనవరి 03(జనంసాక్షి):** మందమర్రి మండలం బొక్కల గుట్ట గ్రామ పంచాయతీ పరిధి గాంధారి ఖిల్లాలో కొలువుదీరిన మైసమ్మ జాతరను కోవ వంశీయులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఖిల్లాపై భాగంలో పెద్ద దర్వాజాపై కొలువైన మైసమ్మ అమ్మవారికి కోవ వంశస్థులు వారి ఆచార, సాంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించుకున్నారు. కోవ పరివార్ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుష్యమాస పౌర్ణమి రోజున మంచిర్యాల - చంద్రపూర్ జాతీయ రహదారి గాంధారి మైసమ్మ ఆలయ సమీపంలో జెండా ఆవిష్కరించిన అనంతరం ఖిల్లాలో అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. నూతన వధువులతో ఏనుగుల బావి నుండి తీసుకొచ్చిన శు ద్ధ జలంతో దేవతా మూర్తులకు స్నానమాచారింపచేసి, అమ్మవారిని అలకరించి, నైవేద్యం సమర్పిస్తామని పేర్కొన్నారు. దాదాపు 8 వందల సంవత్సరాల క్రితం గోండు రాజులు పరిపాలించిన ఆనవాళ్ళు గాంధారి ఖిల్లాలో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జాతరకు ఆర్థిక పరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. తమ ఉనికిని చాటి చెప్పే అనాటి గడీలను కొందరు స్వార్థ పరులు తమ వంశానికే చెందినవని అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ జాతరలో నిర్వహణ కమిటి అధ్యక్షులు కోవ గణపతి, పెంధోర్ శ్రీనివాస్, కోటప అనంతరావు, కోవ బాహుబాయ్ ఆత్రం మహేష్, పూసం సోనే రావు, గోండు వంశస్థులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ అభివృద్ధిలో మహిళా ఉద్యోగుల పాత్ర కీలకం

• కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె ప్రతాప్ రెడ్డి







**వరంగల్ ప్రతినిధి, జనవరి 3(జనంసాక్షి) :** మహిళా ఉద్యోగినులు తమ సంపూర్ణ శక్తి, సామర్థ్యాలను విశ్వవిద్యాలయ అభివృద్ధిలో వినియోగిస్తున్నారని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అండ్ ఎంపవర్మెంట్ సంచాలకులు డాక్టర్ దీపా జ్యోతి అధ్యక్షతన, శనివారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో నిర్వహించిన "మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవ వేడుకలను ఆయన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే గొప్ప సామాజిక సంస్కర్త అని, ఆమె చేసిన త్యాగాలు అమూల్యమైనవని అన్నారు. మహిళల కృషి సమాజ నిర్మాణంలో కీలకమని, వ్యక్తిత్వ వికాసంలో తల్లి తొలి గురువని తెలిపారు. తరగతి గది నిర్వహణలో ఉపాధ్యాయుడుఉపాధ్యాయిని మధ్య సున్నితమైన కానీ ప్రభావవంతమైన తేడా ఉంటుందని పేర్కొన్నారు. ఆనాటి పరిస్థితుల్లో మహిళా విద్య ద్వారానే సాధికారత సాధ్యమని గుర్తించిన దూరదృష్టి గల మార్గదర్శి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నేటి మహిళా స్ఫూర్తికి ఆమెనే నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద, మాట్లాడుతూ, మహిళలు మానసి కంగా, భావోద్వేగపరంగా ఎంతో బలమైన వారని అన్నారు.నేటి పురుషులు మహిళలకు సహకరిస్తుండటం అభినందనీయమని అన్నారు. మైత్రి, గార్గి వంటి మహనీయ మహిళలను అందించిన దేశం భారత దేశమని చెప్పారు. అదే కోవకు చెందిన మహిళామూర్తి సావిత్రిబాయి పూలే అని, జ్ఞానం కలిగిన మహిళతోనే గొప్ప సమాజం నిర్మితమవుతుందని స్పష్టం చేశారు. వివక్ష, అణిచివేత ఉన్న కాలంలో మహిళా విద్య ద్వారా చైతన్యం నింపిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. నేటి మహిళలు సాంకేతికతను అత్యుత్తమంగా వినియోగిం చుకోవాలని సూచించారు. అడ్డంకులను అధిగమించినప్పుడే విజయం సాధ్యమని, లోపాలను సరిదిద్దుకుంటూ క్షమాగుణంతో ముందుకు సాగాలని అన్నారు. బాలిక విద్య వల్ల సమాజంలో గణనీయమైన మార్పులు వచ్చాయని, విద్యార్థుల్లో ప్రేరణ కోసం 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వెల్లడిం చారు. నేటి అధ్యాపకులపై గొప్ప బాధ్యత ఉందని, అధికారిణిగా అనేక సమస్యలను పరిష్కరించడం కూడా ఒక పెద్ద బాధ్యతేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మమత మాట్లాడుతూ, 21వ శతాబ్దపు మహిళ ఎంతో బలమైనదని అన్నారు. పాలక మండలి సభ్యురాలు బి. సుకుమారి మాట్లాడుతూ సంస్కరణలకు ఆద్యులు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళ బాధ్యతతో పాటు ఆమె శక్తి అపారమని అన్నారు. బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ మాట్లాడుతూ ఈ శతాబ్దంలో మహిళలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ బి. దీపా జ్యోతి మాట్లాడుతూ, "జ్ఞానం అత్యంత శక్తివంతమైన ఆయుధం, మహిళలో ఆత్మవి శ్వాసమే సామాజిక సాధికారతకు సాధనం" అని అన్నారు. ఈ సత్యాన్ని తన జీవితంతో నిరూపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలేభారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ధైర్యవంతమైన సామాజిక సంస్కర్త అని పేర్కొన్నారు. బాలికలకు మరియు అణగారిన వర్గాలకు విద్య నేరంగా భావించిన కాలంలో ఆమె భయాన్ని కాదు ధైర్యాన్ని ఎన్నుకొని, జ్ఞానాన్ని ఆయుధంగా, ఆత్మవిశ్వాసాన్ని బలంగా చేసుకొని విద్యా ద్వారాలను మూసివేయ బడిన వారికి తెరిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారిపేట జాతరను పట్టించుకోరా..?

• భక్తులు వస్తున్న సౌకర్యాలు సున్నా
• అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేయాలని కోరుతున్న పరిస్థితి




**వరంగల్ బ్యూరో, జనవరి 03 (జనం సాక్షి) :** వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో ఉన్న కాజీపేట మండలం అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతం ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం కనిపిస్తుంది. ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహించే జాతరకు కావలసిన ఏర్పాట్లు ఇక్కడ ఇంకా మొదలు పెట్టకపోవడంతో ఇక్కడికి ప్రతిరోజు వస్తున్న భక్తులు ఇబ్బంది పడుతున్నారు. జాతర సమీపిస్తున్న మిగతా జాతర్ల లాగా ఇక్కడ సంబంధిత అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ లేదా ఇక్కడ సందర్శించి కావలసిన ఏర్పాట్లను చేయాల్సిన అవసరం ఉంది. అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతరకు వరంగల్ నగరంతోపాటు తిమ్మాపురం మామునూరు సింగారం ముల్కల గూడెం కొండపర్తి అయినవోలు తరాలపల్లి కుమ్మరిగూడెం కడిపికొండ సోమిడి కాజీపేట మడికొండ నక్కలపల్లి వసంతపురం మొదలైన ప్రాంతాల నుండి వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు. జిల్లాలో జరుగుతున్న మిగతా ప్రాంతాల్లోని సమ్మక్క సారలమ్మ జాతర్లలో ఆయా ప్రాంతాల అధికారులు ప్రజాప్రతినిధులు కమిటీ బాధ్యతలు పర్యవేక్షించి తగిన ఏర్పాటు చేస్తుండగా అమ్మవారిపేట జాతర ప్రాంతంలో మాత్రం ఎలాంటి ఏర్పాట్లు నేటికీ చేయకపోవడం కనిపిస్తుంది. ప్రధానంగా జాతర ప్రాంతంలో తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, ఆర్టీసీ బస్సు సౌకర్యము, విద్యుత్తు మొదలైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. రంగసాయిపేట నుండి అమ్మవారి పేటకు ఆరు సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే ఆరురీ రమేష్ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినా కూడా నేటికీ అది పూర్తి చేయకపోవడం కనిపిస్తుంది. దీంతో రంగసాయిపేట నుండి అమ్మవారిపేటకు వచ్చే రహదారి అసౌకర్యంగా అసంపూర్తిగా ఉంది. ఈ దారిని త్వరగా బీటీ రోడ్డు వేసి నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతు న్నారు. అమ్మవారిపేట జాతరను చిన్న చూపు చూడకుండా అన్ని జాతర లాగా అన్ని రకాల సౌకర్యాలు కలిగించి లక్షలా దిగా మంది భక్తులు వచ్చే ఈ జాతర పట్ల ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు జాతర కమిటీ బాధ్యులు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఇంకా జాతరకు సంబం ధించిన ధర్మకర్తల మండలి నోటిఫికేషన్ వేయలేదని తెలిసింది. నోటిఫికేషన్ త్వరగా వేసి జాతర పనులు త్వరగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





**హనుమకొండ ప్రతినిధి జనవరి 3 (జనం సాక్షి) :** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్ర మాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి విద్యా బోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన మహిళా ఉపాధ్యాయినులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వైవి గణేష్, డీఈవో గిరిరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

• ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఎర్రబెల్లి దయాకర్ రావు, చల్లా ధర్మారెడ్డి



**హనుమకొండ ప్రతినిధి జనవరి 3 (జనం సాక్షి) :** హనుమకొండ నగరంలోని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగృహం నందు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాలగడ్డపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పరకాల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగితే పరకాలలో ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే సేవలు మరువలేనివి



**నిర్మల్ బ్యూరో, జనవరి 03 (జనంసాక్షి) :** మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అనితరసాధ్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకుని శనివారం సాయంత్రం కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, డ్రాప్అవుట్లు లేకుండా ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు

• ములుగు డిసిఓ సర్దార్ సింగ్



**ములుగు బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి) :** ములుగు జిల్లా రైతులకు జిల్లా డిసిఓ సర్దార్ సింగ్ యూరియా కొరత లేదని తెలియజేశారు. జిల్లాలో రైతులకు కావాల్సినంత యూరియా ఇస్తామని, రైతులు ఎవరూ ఇబ్బందులు పడవద్దనీ తెలియ జేశారు. రైతులకు యూరియా పంపిణీ వెంటవెంటనే జరుగుతుందని రోజు తర్వాత రోజు యూరియా మీ అందుబాటు కేంద్రాల్లో ఇస్తామని తెలియజేశారు. యూరియా మీద అపోహలు వద్దు.జిల్లా రైతులకు సరిపడా యూరియా నిల్వ ఉందని తెలియజేశారు.

## రోడ్ సేఫ్టీ అవగాహన ర్యాలీ



**వరంగల్ ఈస్ట్, జనవరి 03 (జనం సాక్షి) :** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం వరంగల్ ఆర్టిఏ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోచం మైదాన్ సెంటర్ నుండి ఎంజీఎం హాస్పిటల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీని ట్రైని ఐపీఎస్ మనీషా నెహ్రా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తోపాటు వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
04 డిసెంబర్ 2026

# విద్యా, వైద్యం, సాగునీటి రంగాలపై పట్టింపు లేని ప్రభుత్వాలు

- తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత

**తుంగతుర్తి జనవరి 3 (జనం సాక్షి) :** విద్యా వైద్యం సాగునీటి రంగాలను పట్టించుకోక గత టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ వస్తుందని రాష్ట్ర తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు, శనివారం జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆమె జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి తో కలిసి సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి, తుంగతుర్తి, నూతనకల్లు మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, ఈ మేరకు అర్వపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు, సీతారాంపురం వద్ద శిథిలావస్థలో కంపచెట్లతో కూడికని ఉన్న ఎస్సారెస్పీ కాలువలు పరిశీలించారు, అనంతరం తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామం లో ఉన్న రుద్రమ చెరువుతోపాటు మండల కేంద్రంలోని అసంపూర్తిగా నిలిచిపోయిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు, సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యం సాగునీటి రంగాలను నిర్లక్ష్యం చేస్తుండటంతో ఈ ప్రాంత ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారుల ముందు చూపు లేకుండా అర్వపల్లి మండల కేంద్రంలో చెరువులో కస్తూరిబా పాఠశాల నిర్మించడంతో వర్షాకాలంలో వరదలు రావడంతో పాఠశాల ఆవరణ మొత్తం నీటితో నిండిపోవడంతో ఆ సమయంలో వారిని వేరే చోటికి తరలిస్తుండటం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ముఖ్యంగా పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవడం వల్ల దోమలు పెరిగి విద్యార్థులు జ్వరాల పాడిన పడుతున్నారని అన్నారు, తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఉన్న రుద్రమ చెరువును



రిజర్వాయర్ గా మారుస్తామని అప్పటి మంత్రి స్వయంగా వచ్చి ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చి ఆచరణలో పెట్టకపోవడంపై ఏంటని ప్రశ్నించారు, టిఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించడం వారు నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు, రుద్రమ చెరువు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉందని సుమారు ఒక కిలోమీటర్ కాలువను తవ్వితే గోదావరి జలాలు ఈ చెరువులోకి వస్తాయని అన్నారు, జిల్లాలో ఎక్కడ రిజర్వాయర్ లేదని ఈ ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మిస్తే రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యంగా భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. ఈ ప్రాంత రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్లు నిర్మించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని ఈ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేసి మరో లక్నవరంగా మారుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు ఆచరణలో పెట్టలేదని అన్నారు, ఎస్సారెస్పీ కాలువలు మరమ్మతుల్లేక కంపచెట్ల తో నిండిపోయి ఉన్నాయని ఆపరేషన్ మెయింటెనెన్స్ కింద పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం తో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాలువల మరమ్మతులకు నిధులు విడుదల చేయకపోవడంతో కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆరోపించారు, ప్రజారోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అందుకు సాక్షంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన వంద పడకల ఆసుపత్రి అని అన్నారు, నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం తుంగతుర్తి లో ఉన్న 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేస్తామని చెప్పిన హామీ మేరకు నాడు శంకుస్థాపన చేశారని తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వి నియోజకవర్గ ఎమ్మెల్యే మళ్ళీ శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టారని అన్నారు అయినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యము కావచ్చు లేదా కాంట్రాక్టర్ కు సరైన సమయంలో నిధులు రాక ఈ భవనం అర్ధాంతరంగా ఆగిపోయిందని అన్నారు. 18 నెలలలో పూర్తి కావలసిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణం రెండు సంవత్సరాలు పైగా గడుస్తున్న పూర్తి కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పనులు నిలిచిపోవడం వల్ల ఆరు మండలాల ప్రజలకు సరైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే నిధులు విడుదల చేసి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కవిత కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో శానిటేషన్ సిబ్బందిని తొలగించే జీవోను వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు, శానిటేషన్ సిబ్బంది లేకపోతే ఆస్పత్రుల్లో ఎలుకలు, బొద్దింకలు, వల్ల రోగులు ఇబ్బందులు పడతారని అన్నారు, ప్రజారోగ్యంపై ప్రభుత్వ వైఖరి మారాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించి, మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం నూతనకల్ మండల కేంద్రంలోని మిషన్ భగీరథ ప్లాంటు ను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు
- పట్టించుకోని అధికారులు



**మల్దకల్, జనవరి 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతిరోజు విధిగా డ్రైనేజీ నిర్వహణ చేపట్టాల్సిన అధికారులు అలసత్వం వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేపట్టకపోవడంతో సక్రమంగా కొనసాగడం లేదని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి.డ్రైనేజీలు నిండి అంగన్వాడి కేంద్రం ముందు రోడ్డుపై మురుగు నిలుస్తున్నా మురుగునీరుతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మురికి నీరు రోడ్డుపైనే నిలుస్తుండడంతో పరిసరాలు దుర్గంధం వెదజలతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై నిలుస్తున్న డ్రైనేజీ నీరులో దోమలు,ఈగలు,పందులు సైతం వీరవిహారం చేస్తున్నాయనిస్థానికులు మండిపడుతున్నారు. దోమలు,ఈగలు ఇండ్లలోకి రావడం వలన ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం అయితే చాలు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.ఇటీవలే కురిసిన వర్షాలకు డ్రైనేజీ పూర్తిగా పాడైపోయింది.మురుగునీరు పోవడానికి కొన్నిచోట్ల కాలువలు ఉన్న అవి పూడుకుపోయి నిరుపయోగంగా మారాయి. దీంతో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## భువనగిరిలో ఉచిత సమగ్ర మహిళ ఆరోగ్య శిబిరం



**భువనగిరి, జనవరి 3 (జనం సాక్షి) :** హైదరాబాద్ చాప్టర్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ కుందా ప్రతిభ అధ్వర్యంలో భువనగిరి బాలుర కళాశాల భవనం నందు మహిళల ఆరోగ్యం కొరకు ఉచిత సమగ్ర మహిళ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆరోగ్యాధికారి (ఆఓఉూ) డాక్టర్ ఎం మనోహర్ విచ్చేసి ప్రారంభించారు ఈ యొక్క శిబిరంలో కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్ పరీక్షలు, గైనకాలజీ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మరియు రుతుశ్రవ పరిశుభ్రత పై అవగాహన కల్పించి అవసరమైన మందులు శానిటరీ ప్యాడ్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. చైర్ పర్సన్ కుందా ప్రతిభ మాట్లాడుతూ మహిళల సాధికారత మంచి ఆరోగ్యంతోనే సాధ్యమవుతుందని నమ్మకంతో ఈ యొక్క ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అంతేకాకుండా మా సంస్థ ద్వారా ఆరోగ్యము మరియు వెల్నెస్, నైపుణ్య అభివృద్ధి, విద్య, నాయకత్వము, మరియు సామాజిక చైతన్యాన్ని కలిగించడం ద్వారా మహిళలు నమ్మకంతో, ఆర్థికంగా, స్వాతంత్రంగా, ఆరోగ్యంతో ఆనందమైన జీవితాలు గడపడానికి కావలసిన అవకాశాలను సృష్టించి వారికి చేయూతనివ్వడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిలో భాగంగానే ఈరోజు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అని అన్నారు ఈరోజు నిర్వహించిన ఈ శిబిరానికి డాక్టర్ నవీన నట్చురాజు(రాజూష్ట్రబిష్ట్రజీశ్రీఎనీశ్రీనీణఎ), ఇన్చార్జి వీరితోపాటు డాక్టర్ నిఖిల్ ఉన్నవ (ఆర్థోపెడిక్), డాక్టర్ ఆశాలత (గైనకాలజిస్ట్), డాక్టర్ నిరోషా (మెడికల్ ఆఫీసర్), క్లియర్ విజన్ హాస్పిటల్, లార్వాన్ ఫార్మా హాస్పిటల్, భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మరియు మహిళా ఆరోగ్య వికాస్ ఫౌండేషన్ వారితో కలిసి ఈఎఅఅఎ ఈఊా బృంద సభ్యులు అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## దండు మల్కాపురం గ్రామానికి త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తాం



**చౌటుప్పల్, జనవరి 3 (జనంసాక్షి) :** గ్రామం నుండి సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు,నిరుద్యోగులు, రోగులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కంటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలోని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో గ్రామస్థులతో కలిసి సుధా ప్రమీలకు వినతిపత్రం అందజేశారు.గ్రామం నుండి బస్సులు సక్రమంగా నడవకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వారు పడుతున్న ఇబ్బందులను రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామం మీదుగా బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్థుల సమస్యలను విన్న రీజినల్ మేనేజర్ సుధా ప్రమీల సానుకూలంగా స్పందించారు. ప్రజల రవాణా ఇబ్బందులను గుర్తించామని, అతి త్వరలోనే దండు మల్కాపురం గ్రామానికి బస్సులు వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు కొత్త ఐలమ్మ లింగయ్య యాదవ్, సుంకరి విజయ్ గౌడ్, పొట్లపల్లి శివశంకర్ గౌడ్, సంగెం నర్సమ్మ చంద్రయ్య, ఒంటెద్దు లక్ష్మమ్మ,మల్కాపూర్ గ్రామ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్,రామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కలగొని శ్రీధర్ గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ శ్రీధర్, మహంకాళి లక్ష్మయ్య, జినికల అంజి, కొయ్యడ పరుశురాం, సిగా మహేష్ గౌడ్, జొన్నగంటి మల్లేష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి



నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 3 (జనం సాక్షి) : జిల్లా భౌగోళిక స్వరూపం, డయాగ్నస్టిక్ విశ్లేషణ ఆధారంగా వ్యవసాయ–వాతావరణ ప్రాంతం, వనరులకు అనుగుణంగా సమగ్రమైన ఒ స్థిరమైన వ్యవసాయం అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికేవై) కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్. ఆదేశించారు. రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్యటనకు శనివారం దిల్లీ నుంచి కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్‌తో కలిసి పీఎండిడికేవై సమితి సభ్యులతో రమణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంట తీవ్రత, ఉత్పాదకత, పంటకోత అనంతర మౌలిక సదుపాయాలు, ఉద్యానవన/మత్స్య పరిశ్రమ/పశుపోషణ మరియు రుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న ఆరేళ్ల ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని, ఆరు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాలు భౌతిక లక్ష్యమని,ఈ లక్ష్యాలను భౌతిక, ఆర్థిక పరంగా ఆరు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించి అభివృద్ధి చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మొత్తం 36 పథకాలను ఆయా మంత్రిత్వ శాఖల సహకారం తీసుకుని పురోగతి సాధించాలన్నారు. అవసరాలు నిధులు అంటూ వేచి చూడకుండా ఉన్న వనరులను వినియోగించుకుని, ప్రస్తుతం అమలు చేస్తున్న వాటికి అదనంగా ఆయా రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కేవలం వ్యవసాయ రంగం ఒక్కటే అభివృద్ధి చెందితే చాలు అని అనకుండా పథకంలోని అన్ని పారామీటర్ల ను పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి వచ్చి సమీక్ష చేస్తానని, పథకం సెంట్రల్ నోడల్ అధికారిగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతీ నెల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సభ్యులు పీఎండీడీకేవై పురోగతి పై చర్చించి సమస్యలను అధిగమించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు.రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని,ఆయా పథకాల అభివృద్ధికి నాబార్డు సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో మత్స్య సంపద, పాల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అయితే జిల్లాలోని అనుగొండ గ్రామంలో ఆక్వా పార్క్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని జిల్లా మత్స్య శాఖ అధికారి రహమాన్ నోడల్ అధికారి కి తెలిపారు. పశు సంవర్ధక శాఖ అభివృద్ధి ప్రణాళిక ను ఆ శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి వివరించారు. వారితో పాటు జిల్లాలో నదులు, రిజర్వాయర్లు, పంటల సాగు విస్తీర్ణం, ఖరీఫ్ రబీ సీజన్ లలో రైతులు పండించే వివిధ రకాల పంటల గురించి, సాగు దిగుబడి గురించి, జిల్లా జనాభా, రైతు కుటుంబాలు, ఎరువుల వినియోగం తదితర వివరాలకు జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ నోడల్ అధికారి రమణ కుమార్ క్లుప్తంగా వివరించారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు, దిగుబడి,ఉద్యాన పంటల వివరాలను జిల్లా నోడల్ అధికారి సాయిబాబా వెల్లడించారు. కాగా పీఎండీ డీకేవై ఆరేళ్ల వార్షిక ప్రణాళిక పై తయారు చేసిన పూర్తిస్థాయి నివేదిక ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెంట్రల్ నోడల్ అధికారికి చూపించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, నీటిపారుదల శాఖ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, నాబార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి, ఎల్డీఎం విజయకుమార్, డి ఎం ఓ బాలమణి, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి ప్రసాద్, డిపిఓ సుధాకర్ రెడ్డి, సైంటిస్ట్ రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## హెల్మెట్ పెట్టు.. పెట్రోల్ పట్టు..!



**పి.ఏ.పల్లి, డిసెంబర్ 3 (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు గుడిపల్లి పోలీస్ స్టేషన్ నందు గుడిపల్లి ఎస్ఐ నరసింహులు గౌడ్ పెట్రోల్ బంక్ నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ పోయాలని వారికి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ తమ వాహనాలకు రిజిస్ట్రేషన్,ఫిటునెస్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని ద్విచక్ర వాహదారులను కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదినోత్సవం



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 3 (జనం సాక్షి) :** మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ నిజలింగప్ప, అనిల్, ట్రేనర్స్ కవిత, వాణి, గౌతమి, అనూష, రాధిక, మౌనిక, సమీనా, నిఖత్ ఉన్నీసా, పావని తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో 11వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**మర్రిగూడ, జనవరి 3 (జనం సాక్షి) :** తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఇప్పటివరకు 10 విడతలుగా నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1490 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేశారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, రెండవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన మూడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నాలుగో విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ఐదవ విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన ఆరవ విడత కంటి వైద్య శిబిరంలో 198 మందికి, గట్టుప్పల్ మండల కేంద్రం లో ఏడవ విడత కంటి వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 8 వ విడత వైద్య శిబిరంలో 132 మందికి,చౌటుప్పల్ టౌన్ లో నిర్వహించిన 9 వ విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ లోని లక్కారం లో నిర్వహించిన 10వ, విడత వైద్యశిబిరంలో 128 మందికి, ఆతరువాత చౌటుప్పల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ క్యాంపుల్లో 32 మందికి ఆపరేషన్లు పూర్తి చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి ఆపరేషన్ లు చేయిస్తున్నారు... రాబోయే మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.. ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు. జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత వైద్య కంటి శిబిరాల నిర్వహణ నిరంతరాయంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 2 మున్సిపాలిటీలు , 7 మండల కేంద్రాలలో 10 ఉచిత వైద్య కంటి శిబిరాలు నిర్వహణ పూర్తయింది..ఈ 10 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 1490 మంది కంటి ఆపరేషన్లు పూర్తిచేసి, 2994 మంది కి కండ్లజోళు (కండ్లద్దాలు) అందించారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో భాదపడొద్దని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ కొనసాగుతోంది.. దాంట్లో భాగంగానే ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల గ్రామాల ప్రజలకు 11వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు..తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి..మునుగోడు, ఘట్టుప్పల్ మండలాలలోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఇప్పటికే గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రచారం నిర్వాహిస్తున్నారు స్థానిక నాయకులు. ఈ



ఉచిత కంటి వైద్యశిబిరాలలో పరీక్షలు చేయించుకుని ఆపరేషన్లకు ఎంపికైన పేషెంట్లను వెంటవెంటనే బస్సుల్లో హైదరాబాద్ తరలించి అక్కడి శంకరా కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించేలా ఏర్పాట్లు చేశారు..

### త్వరలోనే మునుగోడు కేంద్రంలో కార్పోరేట్ హంగులతో కంటి ఆసుపత్రి నిర్మాణం

ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు ఎంపికైన వారిలో కొందరు మాత్రమే హైదరాబాద్ వెళ్లి ఆపరేషన్లు చేయించుకుంటున్నారు అని ఆపరేషన్ అవసరం ఉండి కూడా కొంతమంది హైదరాబాద్ వెళ్లలేకపోతున్న పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే మనుగోడు మండల కేంద్రంలోనే కంటి పరీక్షలు నిర్వహించే విదంగా కంటి ఆసుపత్రిని నిర్మించడానికి ప్రణాళికలు వేస్తున్నారు..అన్ని సహకరిస్తే త్వరలోనే మునుగోడులో కార్పోరేట్ కంటి ఆసుపత్రి నిర్మాణం జరగనున్నట్లు సమాచారం మునుగోడు నియోజకవర్గ ప్రజలకే కాకుండా నల్గొండ జిల్లాలోని మారుమూల గ్రామం నుండి కంటి సమస్యతో వచ్చినా చూసి వెంటనే ఉచిత ఆపరేషన్ చేసి పంపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.




## బ్యాంకింగ్, లోహ, విద్యుత్ షేర్ల జోరుతో

# లాభాల్లో సూచీలు

బ్యాంకింగ్, లోహ, విద్యుత్ షేర్ల జోరుతో సూచీలు లాభాల్లో ముగిశాయి. ఎన్ఎస్ఈ ప్రామాణిక సూచీ నిఫ్టీ 50 జీవనకాల గరిష్ఠాన్ని తాకినా, వెనక్కి వచ్చింది. విదేశీ మార్కెట్ల సానుకూల సంకేతాల ప్రభావంతో దేశీయ సంస్థాగత మదుపర్ల కొనుగోళ్లు కొనసాగడమూ మార్కెట్ లాభాలకు ఉపకరించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 22 పైసలు తగ్గి రూ.90.20 వద్ద ముగిసింది. బ్రెంట్ ముడి చమురు 0.97% నష్టంతో 60.26 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4.32 లక్షల కోట్లు పెరిగి రూ.481.24 లక్షల కోట్ల (5.34 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. క్రమక్రమంగా పైకి..: బీఎస్ఈ సెన్సెక్స్ (క్రితం ముగింపు 85,188.60) ట్రేడింగ్ స్వల్ప లాభాల్లో 85,259.36 పాయింట్ల వద్ద ఆరంభమైంది. ఆ తర్వాత లాభాలను క్రమక్రమంగా పెంచుకుంటూ, ఒక దశలో 85,812.27 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరింది. చివరకు 573.41 పాయింట్ల లాభంతో 85,762.01 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 182 పాయింట్లు పెరిగి 26,328.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 26,340 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని; 26,118.40 వద్ద కనిష్ఠాన్ని తాకింది. 5 మినహా అన్నీ లాభాల్లో: సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 5 మినహా మిగతావి లాభాల్లో ముగిశాయి. ఎన్టీపీసీ 4.67%, ట్రెంట్ 2.58%, బజాజ్ ఫైనాన్స్ 1.9%, పవర్‌గ్రిడ్ 1.57%, ఎస్‌బీఐ 1.49%, మారుతీ సుజుకీ 1.47%, భెల్ 1.36% లాభపడ్డాయి. ఐటీసీ 3.79%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.04%, యాక్సిస్ బ్యాంక్ 0.16%, అల్ట్రాటెక్ సిమెంట్ 0.01% నష్టపోయాయి.

'పొగాకు' షేర్లకు నష్టాల సెగ

సిగరెట్, పొగాకు ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి అదనంగా ఎక్సైజ్ సుంకాన్ని విధించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో వీటి తయారీ కంపెనీల షేర్లకు నష్టాలు కొనసాగాయి. శుక్రవారం ఐటీసీ 3.79%, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా 1.7%, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ 1.49% పడ్డాయి. గురువారం ఐటీసీ 9.69%, గాడ్‌ఫ్రే ఫిలిప్స్ 17.09%, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ 0.6% నష్టపోయాయి.



# రియల్ ఎస్టేట్ ఏజెంట్లూ.. బీ కేర్ ఫుల్!

**న్యూఢిల్లీ:** కమిషన్లకు ఆశ పడి గృహ కొనుగోలుదారులకు ఏవేవో మాయమాటలు చెప్పి ప్లాట్, అపార్ట్‌మెంట్ విక్రయించేశామా.. చేతులు దులిపేసుకున్నామా? అంటే కుదరదు. ఎందుకంటే రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, మధ్యవర్తులు, బ్రోకర్లు టీజీ రెరాలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి. రెరా రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం నేరం. గృహ కొనుగోలుదారులకు సరైన సమాచారం అందించి వారు మోసాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, మధ్యవర్తులది. రెరా నిబంధనలు పాటించని ఏజెంట్లకు రోజుకు రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తారు. గృహ కొనుగోలుదారులకు భరోసా, పెట్టుబడులకు భద్రత కల్పించడమే తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(టీజీ రెరా) ప్రధాన లక్ష్యం. ఏజెంట్లు, మధ్యవర్తులు ఆదాయ పన్ను చట్టం 1961లోని నిబంధనలకు 43 ఆఫ్ 1961 ప్రకారం తన ఖాతా పుస్తకాలు, రికార్డులు, ఇతరత్రా పత్రాలను నిర్వహించడంతో పాటు తరచూ సమీక్షించాలి.

**ప్రాజెక్ట్‌ల రిజిస్ట్రేషన్ తప్పనిసరి..**

రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లకు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, డీటీసీపీ, యూడీఏ ఇతర స్థానిక సంస్థల అనుమతులతో పాటు రెరా రిజిస్ట్రేషన్ తప్పనిసరి. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం లేదా 8 కంటే ఎక్కువ యూనిట్లు ఉన్న రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లు రెరా అథారిటీ ఆమోదం, రిజిస్ట్రేషన్ లేకుండా ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల అమ్మకం, బుకింగ్, ఆఫర్లు, మార్కెటింగ్, ఇతర ప్రచారాలు చేయకూడదు. రెరా నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రాజెక్ట్‌లు, బిల్డర్లకు రెరా చట్టంలోని సెక్షన్-59 ప్రకారం అపరాధ రుసుములు విధిస్తుంది.

**రియల్ ఎస్టేట్.. ఫుల్ జోష్!**

ఇప్పటి వరకు టీజీ రెరాలో 10,408 ప్రాజెక్ట్‌లు నమోదయ్యాయి. 4,729 మంది ఏజెంట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 10 మంది ప్రాజెక్ట్‌లు/ఏజెంట్ల రిజి?రస్ట్రేషన్లను రద్దు చేశారు. జయాస్ ప్లాటినం, బీఆర్ మోడోల్యాండ్ అపార్ట్‌మెంట్స్, కేసినేని నార్త్‌స్కేప్, సిగ్నిఫా సిగ్నేచర్, లక్ష్మీ ఇన్ఫోబాన్ టవర్-23, ఎపిటోమ్ ఇంటిగ్రేటెడ్ సిటీ-ఫేజ్ 2, వియాన్ వన్80, గంగిడీస్ రాయల్ అడోబ్, స్పెక్ట్రా టెక్ టవర్స్ వీటిల్లో ఉన్నాయి. ఇప్పటి వరకు టీజీ రెరాలో 2,619 ఫిర్యాదులు నమోదు కాగా.. 1,709 ఫిర్యాదులను పరిష్కృతమయ్యాయి.



### బిల్డర్ నుంచి తీసుకోవాల్సిన పత్రాలు ఇవే!

బిల్డర్ నిర్మాణాన్ని పూర్తి చేయగానే కొనుగోలుదారుల్లో పలు సందేహాలు నెలకొంటాయి. ఎప్పటిలోగా బిల్డర్ అపార్ట్‌మెంట్‌ను అప్పగించాలి? అతడి నుంచి ఏయే పత్రాలు తీసుకోవాలి సంఘం నిర్వర్తించాల్సిన బాధ్యతలేమిటి? వీటిపై అవగాహన పెంచుకుంటేనే బదిలీ ప్రక్రియ ఎంతో సులువుగా జరుగుతుంది.

అపార్ట్‌మెంట్ చిన్నదైనా, పెద్దదైనా.. లగ్జరీ ప్రాజెక్ట్ అయినా నిర్మాణం పూర్తవగానే ఫ్లాట్లు కొన్నవారంతా కలిసి ఒక సంఘంగా ఏర్పడేందుకు బిల్డర్ ప్రతిపాదించాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక సంఘం పేరిట బ్యాంకు ఖాతా తెరవాలి. కొనుగోలు చేసిన వారి నుంచి వసూలు చేసిన కార్పస్ ఫండ్ మొత్తాన్ని అందులో జమ చేయాలి. నిర్మాణానికి సంబంధించిన కీలకమైన పత్రాలను బిల్డర్ నుంచి తప్పకుండా తీసుకోవాలి. బిల్డింగ్ ప్లాన్, అప్రూవల్ ప్లాన్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఆమోదం పొందిన ఫ్లోర్ ప్లాన్లు పొల్యూషన్ బోర్డు, విద్యుత్తు, జలమండలి, ఫైర్ విభాగాల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు విద్యుత్, తాగునీరు వంటి కనెక్షన్లు రిజిస్ట్రేషన్ పత్రాలు, అపార్ట్‌మెంట్‌కి సంబంధించిన డ్రాయింగులు కార్పస్‌ఫండ్, అన్ని సౌకర్యాలను సంఘానికి బిల్డర్ బదిలీ చేయాలి


ఓసీ తప్పనిసరి..

నగరంలో అపార్ట్‌మెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. కూకట్‌పల్లి, నిజాంపేట, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మదీనాగూడ, తెల్లాపూర్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, కోకాపేట, నార్సింగి వంటి నగరం నలువైపులా అనేక అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. నిర్మాణం పూర్తి కాగానే బిల్డర్ స్థానిక సంస్థ(జీహెచ్ఎంసీ/హెచ్ఎండీఏ) నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) తీసుకోవాలి. ఈ ఓసీ వచ్చాక సుమారు రెండేళ్ల వరకు బిల్డర్ అపార్ట్‌మెంట్ నిర్వహణ బాధ్యత తీసుకోవచ్చు.

సాధారణ శుభ్రత, భద్రత, బిల్లుల చెల్లింపులు, ఆస్తిపన్ను చెల్లింపులు, డీజీ(డీజిల్ జెనరేటర్) సెట్ల నిర్వహణ, నివాసితులకు కావాల్సిన ఇతరత్రా పనులపై దృష్టి సారించాల్సి ఉంటుంది. రెండేళ్లయ్యాక నివాసితులంతా కలిసి ఒక సంఘంగా ఏర్పడేందుకు బిల్డర్ ప్రతిపాదించాలి. ఫ్లాట్ కొన్నప్పుడు.. కొనుగోలుదారులు చెల్లించిన కార్పస్ ఫండ్‌ను బ్యాంకులో జమ చేయాల్సి ఉంటుంది. అలాగే ప్లాన్ ప్రకారమే బిల్డర్ నిర్మాణం చేపట్టాడని తెలియజేసే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాన్ని స్థానిక సంస్థ నుంచి తీసుకోవాలి. నిర్మాణాన్ని అప్పగించేటప్పుడు బిల్డర్ నుంచి కొత్తగా ఏర్పడిన అపార్ట్‌మెంట్ సంఘం పలు పత్రాలను తప్పకుండా తీసుకోవాలి.

### కియా సెల్టోస్ కొత్త వెర్షన్

**న్యూఢిల్లీ:** నూతన సంవత్సర సందర్భంగా ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా కొత్త తరం సెల్టోస్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ ఎస్‌యూవీ ప్రారంభ ధర రూ.10.99 లక్షలుగా ఉంది. టాప్ ఎండ్ వేరియంట్ ధర రూ.19.99 లక్షల వరకు ఉంటుంది. హెచ్‌టీఈ, హెచ్‌టీఈ(ఓ), హెచ్‌టీకే, హెచ్‌టీకే (ఓ), హెచ్‌టీఎక్స్, హెచ్‌టీఎక్స్(ఏ), జీసీఎక్స్, జీఎస్ఎక్స్(ఏ), ఎక్స్-లైన్ వేరియంట్లలో లభిస్తుంది. ఇంజిన్ ఆప్షన్ల విషయానికి వస్తే, మూడు శక్తివంతమైన మోటార్‌లతో మార్కెట్లో ప్రవేశిస్తుంది. 1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్ 113బీహెచ్‌పీ పవర్‌ని అందిస్తుంది. మరో 1.5 లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజిన్ 158బీహెచ్‌పీ పవర్‌తో డ్రైవింగ్ అనుభవాన్ని పంచుతుంది. 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ 118బీహెచ్‌పీ పవర్ ఇస్తుంది. ఈ ఇంజిన్‌లకు మ్యాన్యువల్, ఓఎంటీ, సీవీటీ, 7-స్పీడ్ డీసీటీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 6 ఎయిర్‌బ్యాగులు, లెవల్-2 ఏడీఏఎస్, ఈఎస్‌సీ, టీపీఎంఎస్(టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్), ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, 360-డిగ్రీ కెమెరా వంటి అత్యాధునిక భద్రతా ఫీచర్లలున్నాయి. 1,830 మి.మీ. వెడల్పు, 1,635 మి.మీ. ఎత్తు, 2,690 మి.మీ. వీల్‌బేస్‌తో వస్తోంది. కారు లోపల 12.3 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 12.3 అంగుళాల హెచ్‌డీ టచ్‌స్క్రీన్ సింగిల్ ప్యానెల్ విజువల్ కమాండ్ సెంటర్ ఉన్నాయి. ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్లు, 64 కలర్ యాంబియెంట్ మూడ్ లైటింగ్, డీ కట్ డ్యూయల్ టోన్ లెదర్ స్టీరింగ్ వీల్‌ను ఇచ్చారు. ఎనిమిది స్పీకర్లతో కూడిన బోస్ ప్రీమియం సౌండ్ సిస్టమ్, పనోరమిక్ సన్‌రూఫ్ సౌకర్యాలు కలిగి ఉంది.




# సిగరెట్లపై భారీ ట్యాక్స్.. వచ్చే 1 నుంచే..



**న్యూఢిల్లీ:** దేశంలో పొగరాయుళ్లకు ఖర్చు మరింత పెరగనుంది. పొగాకు ఉత్పత్తులు (సిగరెట్లు), పాన్ మసాలాపై జీఎస్టీ, పరిహారం సెస్, ఆరోగ్య సుంకాలు పెంచనున్నట్లు ఇదివరకే ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. ఫిబ్రవరి 1 నుంచి వాటిని అమలు చేయనున్నట్లు నోటిఫై చేసింది. ప్రస్తుతం సిగరెట్లపై 28 శాతం జీఎస్టీ, వివిధ రేట్లతో పరిహార సెస్ వసూలు చేస్తున్నారు. 2017 జూలైలో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి సిగరెట్లపై పన్నులు ఇదే స్థాయిలో ఉన్నాయి. ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ, అంతకు మించి ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, ఎక్సైజ్ సుంకం అమలుకానున్నాయి. ఇక బీడీల విషయానికి వస్తే 18 శాతం జీఎస్టీ అమల్లోకి వస్తుంది. పొగాకు ఉత్పత్తుల కోసం కొత్త ఎంఆర్‌పీ ఆధారిత వాల్యుయేషన్ మెకానిజంను ప్రవేశపెట్టారు. అంటే ఉత్పత్తి ప్యాకేజీపై పేర్కొన్న రిటైల్ అమ్మకపు ధర ఆధారంగా జీఎస్టీని నిర్ణయిస్తారు. ఇక గుట్కాపై 91 శాతం, నమిలే పొగాకుపై 82 శాతం, జార్దా ఘాటు పొగాకుపై 82 శాతం అదనపు ఎక్సైజ్ సుంకం విధించనున్నారు.



**సిగరెట్లపై జీఎస్టీ, సుంకాలు ఇలా..**

ఇప్పటి వరకు, సిగరెట్లపై ప్రధానంగా జీఎస్టీ, విలువ ఆధారిత లెవీ ద్వారా పన్ను విధించేవాళ్లు. ఫిబ్రవరి 1 నుంచి సిగరెట్లపై ఈ కింది ప్రమాణాలను బట్టి 1,000 సిగరెట్లరకు రూ .2,050 నుండి రూ .8,500 వరకు పన్ను విధించనున్నారు. 65 మిల్లీమీటర్ల వరకు పొడవున్న నాన్ ఫిల్టర్ సిగరెట్ల ధర సుమారు రూ .2.05 పెరుగుదలను చూస్తుంది. 65 మిమీ వరకు ఉండే ఫిల్టర్ సిగరెట్ల ధర సుమారు రూ.2.10 పెరుగుతుంది. మీడియం పొడవు (65 నుంచి 70 మిల్లీమీటర్లు) సిగరెట్ల ధర రూ.3.6 నుంచి రూ.4 వరకు పెరుగుతుంది. 70 నుండి 75 మిమీ పొడవు ఉన్న పొడవైన, ప్రీమియం సిగరెట్ల ధర సుమారు రూ .5.4 పెరుగుదలను చూస్తుంది.



# పెరిగిన ఫారెక్స్ నిల్వలు

**న్యూఢిల్లీ:** విదేశీ మారకం నిల్వలు డిసెంబర్ 26తో ముగిసిన వారంలో 3.29 బిలియన్ డాలర్లు పెరిగాయి. దీంతో మొత్తం విదేశీ మారకం నిల్వలు 696.61 బిలియన్ డాలర్లకు చేరాయి. కానీ అంతకు ముందు వారంలో విదేశీ మారకం నిల్వలు 4.36 బిలియన్ డాలర్లు పెరిగి 693.31 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. డిసెంబర్ 26తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తుల రూపంలో నిల్వలు (మొత్తం నిల్వల్లో అధిక భాగం) 184 మిలియన్ డాలర్లు పెరిగి 559.61 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. యూఎస్ డాలర్లతోపాటు యూరో, పౌండ్, యెన్ తదితర రూపంలో విదేశీ కరెన్సీ ఆస్తులున్నాయి. అయినప్పటికీ వీటి విలువను యూఎస్ డాలర్ల రూపంలో ప్రకటిస్తుంటారు. బంగారం నిల్వల విలువ 2.95 బిలియన్ డాలర్లు పెరిగి 113.32 బిలియన్ డాలర్లకు చేరింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) విలువ 60 మిలియన్ డాలర్లు పెరిగి 18.80 బిలియన్ డాలర్లకు చేరింది. ఐఎంఎఫ్ వద్ద భారత నిల్వలు 93 మిలియన్ డాలర్ల వృద్ధితో 4.87 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఆర్‌బీఐ డేటా వెల్లడించింది.

# కాంగ్రెస్‌తో పొత్తుకు సిద్ధమే..

### తమిళనాట విజయ్ పార్టీ సంచలన ప్రకటన

ఇప్పుడు సరైన పద్ధతి కాదని అన్నారు. అయితే కాంగ్రెస్-టీవీకే మధ్య ఇది వరకే మంచి సయోధ్య కుదిరిందని గతేడాది డిసెంబర్ 25న నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నేతలు హజరయ్యారని ఆయన తెలిపారు. అయితే ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఈ పొత్తు దాదాపు అసాధ్యం ఎందుకంటే ప్రస్తుతం ఇండియా కూటమిలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీ ప్రధాన భాగస్వామి అంతేకాకుండా రాహుల్ గాంధీకి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు మంచి సత్సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో టీవీకేతో కాంగ్రెస్ జతకట్టే అవకాశాలు చాలా తక్కువే అని చెప్పుకోవచ్చు. తమిళనాడులో యాక్టర్ విజయ్‌కు చాలా ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో ఈ ఫాలోయింగ్‌ని క్యాచ్ చేయడానికి 2024లో తమిళిగ వెట్రి కజగం (టీవీకే) అనే పార్టీని స్థాపించారు. స్టార్‌డమ్‌కు అనుగుణంగానే లక్షల మందితో సభలు నిర్వహించి అందరిదృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడు కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతిచెందారు. ఈ తొక్కిసలాట ఘటన అప్పుడు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.

# బీవైడీ దెబ్బకు.. టెస్లా అబ్బా..

### చైనా కంపెనీ దెబ్బకు.. వెనుకబడ్డ మస్క్ టెస్లా!

అమ్మకాల్లో అగ్రగామిగా కొనసాగిన అమెరికా కార్ల తయారీ దిగ్గజం టెస్లా డీలా పడింది. ఆటోమొబైల్ మార్కెట్లో పెరుగుతున్న పోటీ, సుంకాల ప్రభావం, మస్క్ రాజకీయ ఎత్తుగడలు అన్నీ..టెస్లా అమ్మకాలను దెబ్బతీశాయి. దీంతో బీవైడీ కంపెనీ అమ్మకాల్లో.. టెస్లాను అధిగమించి మొదటి స్థానం కైవసం చేసుకుంది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా కంపెనీ.. 2025 చివరి మూడు నెలల్లో 4,18,227 డెలివరీలను పూర్తి చేసింది. దీంతో ఏడాది మొత్తం విక్రయాలు 1.64 మిలియన్లుగా నమోదయ్యాయి. ఈ అమ్మకాలు 2024తో పోలిస్తే ఎనిమిది శాతం కంటే ఎక్కువ తగ్గుదలను సూచిస్తుంది. ఇదే సమయంలో బీవైడీ కంపెనీ.. గత సంవత్సరం 2.26 మిలియన్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించి ముందువరుసలో నిలిచింది.

**టెస్లా అమ్మకాలు తగ్గడానికి కారణం**

2024లో మస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆలింగనం చేసుకోవడం, ఆ తర్వాత ఫెడరల్ కార్మికులను విస్తృతంగా తొలగించడం వెనుక వివాదాస్పద "గవర్నమెంట్ ఎఫీషియన్సీ" ప్యానెల్‌కు నాయకత్వం వహించడం కూడా భిన్నాభిప్రాయాలకు దారితీసింది. ఆ తరువాత చాలామంది పెద్ద ఎత్తున టెస్లా సౌకర్యాల వద్ద నిరసనలు తెలిపారు. ఇది కంపెనీ కార్ల అమ్మకాలపై గణనీయమైన ప్రభావం చూపింది. మరో ప్రధానమైన కారణం ఏమిటంటే.. 'ధరలు'. బీవైడీ కంపెనీ చాలావరకు అఫర్డబుల్ మోడల్స్ విక్రయిస్తోంది. ఇందులో ఎలక్ట్రిక్ వాహనాలు, ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ వాహనాలు ఉన్నాయి. అయితే టెస్లా కంపెనీ మాత్రం.. ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తోంది. అంటే వీటి ధరలు చాలా ఎక్కువన్నమాట. ధరలు ఎక్కువగా ఉండటం వల్ల మధ్యతరగతి కొనుగోలుదారులు.. టెస్లా కార్లకు ప్రత్యామ్నాయంగా బీవైడీ కార్లను కొనుగోలు చేస్తున్నారు. చైనా ఆటోమొబైల్ మార్కెట్ గణనీయంగా వృద్ధి




చెందింది. దీంతో బీవైడీ కంపెనీ అక్కడ అతిపెద్ద మార్కెట్ షేర్ కలిగి ఉంది. టెస్లా కంపెనీకి ఈ విషయంలో అంత పెద్ద వాటా లేదని తెలుస్తోంది. దీనివల్ల అక్కడ కూడా అమ్మకాలు తక్కువ. అమెరికాలో కూడా టెస్లా అమ్మకాలు మందగించాయి. యూరప్‌లో టెస్లాకి కొన్ని మార్కెటింగ్/పాలసీ సమస్యలు ఎదురయ్యాయి.

**బీవైడీ విస్తరణ**

2003లో ప్రారంభమైన టెస్లా కంపెనీ.. ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధి, అమ్మకాల్లో ముందువరుసలో కొనసాగుతూ వచ్చింది. అయితే దీనికి చైనా వాహన తయారీ సంస్థ బీవైడీ (బిల్డ్ యువర్ డ్రీమ్స్) సంస్థ ప్రధాన ప్రత్యర్థిగా నిలిచింది. బీవైడీ కంపెనీ చైనా మార్కెట్లో మాత్రమే కాకుండా.. యూరోప్, ఆసియా, లాటిన్ అమెరికా వంటి మార్కెట్లలో కూడా తన ఉనికిని వేగంగా విస్తరిస్తోంది. ఈ విషయంలో టెస్లా చాలా వెనుకబడి ఉంది.

# రోడ్డుకు అడ్డొచ్చిందని.. మామ ఇంటినే కూల్చేశా: నితిన్ గడ్కరీ

**ఢిల్లీ(జనంసాక్షి):** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు విస్తరణ విషయమై కీలక వ్యాఖ్యలు చేశారు. రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్ అనే విధంగా రోడ్డు విస్తరణ పనుల కోసం తన మామగారి ఇంటిని కూల్చివేసినట్లు గడ్కరీ స్వయంగా వెల్లడించారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో, నెటిజన్లు స్పందిస్తూ.. నితిన్ గడ్కరీ తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఆయన సతీమణి కాంచన్ తాజాగా ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ తన వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన, షాకింగ్ విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఫరా ఖాన్ వంటమనిషి దిలీప్.. నితిన్ గడ్కరీకి ఒక విజ్ఞప్తి చేశారు. తన ఊరిలో రోడ్డు వేయమని గడ్కరీని కోరగా.. ఫరా తమాషాగా దిలీప్ ఇంటి మీద నుంచే రోడ్డు వేయండి సార్ అని ఫన్నీ కామెంట్స్ చేశారు. దీనిపై గడ్కరీ భార్య కాంచన్ స్పందిస్తూ.. అప్పుడు దిలీప్‌కు ఇల్లు ఉండదు.. మా నాన్నగారికి జరిగినట్లే జరుగుతుంది అని గుర్తుచేశారు. ఇంతలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ పనుల కోసం తన మామగారి ఇంటిని కూల్చివేసినట్లు తెలిపారు. అనంతరం, ఫరా స్పందించి.. మరి ఆయనకు కొత్త ఇల్లు కట్టించారా? అని ప్రశ్నించగా.. 'లేదు, కేవలం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రావాల్సిన పరిహారం మాత్రమే ఇచ్చాను' అని చెప్పుకొచ్చారు. దీంతో, అక్కడున్న వారంతా ఒక్కసారిగా నవ్వుకున్నారు. ఇదే సమయంలో గడ్కరీ మరో ఉదంతం గురించి మాట్లాడారు. తాను ఇటీవల కోల్‌కతా వెళ్లినప్పుడు ఒక రెస్టారెంట్‌లో చైనీస్ ఫుడ్ ఆయనకు బాగా నచ్చింది. ఆ వంటకాన్ని తన వ్యక్తిగత చెఫ్‌కు నేర్పించమని ఆయన కోరగా.. అది తమ పాలసీకి విరుద్ధమని రెస్టారెంట్ యాజమాన్యం తిరస్కరించింది. అప్పుడు గడ్కరీ..'ఈ రెస్టారెంట్ ఎవరి భూమిలో ఉందో తెలుసా?. ఇది కోల్‌కతా పోర్ట్ ట్రస్ట్ భూమి.. నేను షిప్పింగ్ మంత్రిని. మీరు నేర్పించకపోతే మీ లీజు రద్దు చేస్తాను' అని సరదాగా హెచ్చరించడంతో వారు దిగొచ్చారని చెప్పారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఎంజిఎన్ఆర్ఇజిఎపై కేంద్ర ప్రభుత్వం కుట్ర

## ఇందిరా పార్క్ వద్ద ఐఎన్టియుసి మహా ధర్నా

**హైదరాబాద్ (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఏ)ను బలహీనపరచే ప్రయత్నాలకు నిరసనగా, ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర కమిటీ – ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద ఘనంగా మహా ధర్నా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా. జి సంజీవ రెడ్డి, జాతీయ కార్యదర్శి బి. జనక్ ప్రసాద్, ఐఎల్వో గవర్నింగ్ బాడీ సభ్యులు సత్యజిత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ పేదల జీవనాధారమైన ఎంజిఎన్ఆర్ఈ జిఏను బలహీనపరచే దిశగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టీయూసీ), అగ్రికల్చర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని స్పష్టం చేశారు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకం కోట్లాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం వాటాతో అమలైన ఈ పథకాన్ని నీరుగార్చేలా కేంద్ర వాటాను 60 శాతానికి తగ్గించడం కార్మిక వ్యతిరేక ధోరణికి నిదర్శనమని విమర్శించారు. బడ్జెట్ పరిమితులు, ఖర్చులపై కఠినమైన సీలింగ్‌లు, విధాన మార్పుల ద్వారా హక్కుల ఆధారితంగా, డిమాండ్‌పై అమలవాల్సిన ఎంజిఎన్ఆర్ఇజిఏను సరఫరా పరిమితి, నిధుల కొరతతో నడిచే పథకంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం 100 రోజుల ఉపాధి హామీ ఇచ్చే ఈ చట్టం ప్రపంచంలోనే అతిపెద్ద హక్కుల ఆధారిత ఉపాధి కార్యక్రమంగా అంతర్జాతీయ గుర్తింపు పొంది ఒదని గుర్తు చేశారు. ఎంజిఎన్ఆర్ఇజిఏ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులాంటిదని పేర్కొంటూ గ్రామీణ మార్కెట్లలో కొనుగోలు శక్తి పెరగడం, వ్యవ సాయ ఆఫ్-సీజన్‌లో ఆదాయ స్థిరత్వం, పేదరికం ,నిరుద్యోగానికి వ్యతిరేకంగా ఈ పథకం శక్తివంతమైన సాధనంగా నిలిచిందన్నారు. పరిశోధ నల ప్రకారం గ్రామీణ ఉపాధి పెరిగిందని, కూలీ వేతనాలు మెరుగుపడ్డాయని, ఆహార భద్రత పెరిగిం దని, ముఖ్యంగా మహిళలు, ఎస్సీలు, ఎస్టీలకు ఆర్థిక బలం చేకూరిందని తెలిపారు. నిధుల కోతలు, ఖర్చుల సీలింగ్‌ల వల్ల పనిదినాలు తగ్గిపోవడం, వేతనాల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం జరగడం వల్ల కార్మికులు తమ చట్టబద్ధ హక్కును వినియోగించు కోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలు దళితులు, ఆదివాసీలు, మహిళా కార్మికులు, చిన్న? సన్నకారు రైతులు, కౌలు రైతులు , భూమిలేని కూలీల జీవన భద్రతపై నేరుగా దాడి చేస్తున్నాయని విమర్శించారు. ఎంజి ఎన్ఆర్ ఈజీఏ ద్వారా వేతనాలే కాకుండా గ్రామీణ భారత్ ముఖచిత్రమే మారిందని తెలిపారు. నీటి సంరక్షణ నిర్మాణాలు, చెక్‌డ్యామ్‌లు, చెరువులు, వాటర్‌షెడ్ పనులు, సాగునీటి కాలువలు, ఫామ్‌పాండ్లు, గ్రామీణ రహదారులు, పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పారిశుధ్య మౌలిక సదుపాయాల వంటి దీర్ఘకాలిక ఆస్తులు సృష్టించబడ్డాయని వివరించారు. ఇవి భూగర్భ జలాల పునఃపూరణ, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పర్యావరణ స్థైర్యం పెరగడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆర్డీ చంద్రశేఖర్, ఐఎన్టియుసి నాయ కులు నాగన్న గౌడ్, ఆదిల్ షరీఫ్, భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పాల్, రవి రాష్ట్ర నాయకులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు 2,000 మందికి పైగా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు



- కరీంనగర్ టిఆర్పీ కార్యలయంలో పార్టీ నాయకులతో సమావేశం
- ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ
- మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి సేవలు
- చిరస్మరణీయమని గుర్తుచేసిన రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా

**కరీంనగర్ జనవరి 3 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలె జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ పార్టీ నాయకుల తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై తోటి నాయకులతో కలిసి మహనీయురాలైన సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలె అని, సామాజిక వివక్ష, లింగ అసమానతలను ఎదుర్కొని విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన గొప్ప మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని పేర్కొన్నారు. ఆడపిల్లల విద్య కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఆమె ఆశయా లను ముందుకు తీసుకెళ్లడం ప్రతి సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడి బాధ్యత అని అఖిల్ పాషా తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ కూడా సావిత్రి బాయి పూలె ఆశయాలకు అనుగు ణంగా సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలు సావిత్రి బాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని రాంగాల్లో ముందుకు రావాలని కొనియా డారు. ఈ కార్యక్ర మంలో ఎఖీఖ మహిళా విభాగం జిల్లా వర్కింగ్ ప్రేసిడెంట్ షేక్ చాంద్ పాషా, టౌన్ మహిళ అధ్యక్షురాలు జింక లావణ్య, గంగాధర మండల మహిళ అధ్యక్షులు పల్లవి, కొత్తపెల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ అలీ, కొత్తపెల్లి మహిళ మండల అధ్యక్షురాలు ఓర్సు విమల, ప్రధాన కార్యదర్శి బోయిని చిత్ర, తిమ్మాపూర్ మండల మహిళ నాయకురాలు గీత శ్రీ, నాయకులు కోట సమ్మయ్య, పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

- స్వర్ణకారులు సమస్యలను తీర్చాలి
- పుస్తే మట్టేల విషయంలో స్వర్ణకారులకే పూర్తి హక్కులను ప్రకటించాలి
- పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణ రావు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



**సుల్తానాబాద్,జనవరి 3(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణుల అభ్యున్నతి కి కృషి చేయాలని విశ్వ బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు తోడ్పడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శనివారం, మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేలు విజయ రమణారావు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విశ్వ బ్రాహ్మణుల స్థితి గతులను పెంపొందించే విధంగా విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ (బోర్డు) ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం తరుపున పెన్షన్ అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అంద జేయడం జరిగిందన్నారు. జ్యూవెలరీ దుకాణాల ద్వారా స్వర్ణకారులు, చేతి వృత్తుల పై ఆధారపడే వారు నష్టపోతున్నారన్నారు. దానికి అనుగుణంగా వివాహాలలో ఆడబిడ్డలకు అందించే పుస్తేమట్టేల పూర్తి స్థాయి బాధ్యతలు స్వర్ణకారులకే అందించి, జ్యూవెలరీ దుకాణాలలో పుస్తేమట్టేల అమ్మకాలను నిషేధించే విధంగా ప్రత్యేక జీవో ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణుల పక్షాన సీఎంని కోరడం జరిగిందని దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# వృత్తి శిక్షణ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశం

### సింగరేణి ఆర్జీ.1 జిఎం లలిత్ కుమార్

**గోదావరిఖని, (జనంసాక్షి) :** సింగరేణి రామగుండం ఏరియా -1 ఆధ్వర్యంలో తిలక్ నగర్‌లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారాఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో - సింగరేణి సంస్థ అర్జీ.1 ఏరియా ఆధ్వర్యంలో యువతీ యువకులకు "ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ 30మంది, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్" 30మందికి 45 రోజుల పాటు వృత్తి శిక్షణ శనివారం పూర్తి అయింది. వ్యాలిక్టరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్.జి.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. అర్.జి.1 ఏరియా జిఎం మాట్లాడుతూ సింగరేణి ద్వార నిరుద్యోగ యువతీ, యువతులకు ఎన్నో రకాల వృత్తి శిక్షణ తరగతులను అందిస్తున్నామని, తద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాది లబిస్తుందని జిఎం తెలిపారు. ఇందు లో భాగంగా స్కిల్డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంలో సింగరేణి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ మరియు కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ 45 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుభాకాంక్షలుతెలిపారు. ఇప్పుడున్న పోటి ప్రపంపంచంలో మీరు నేర్చుకున్న కోర్సుల ద్వారా అనేక ఉద్యోగ, ఉపాది అవకాశాలు పొందాలని జి.ఎం కోరారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు.జియం.కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, దశరథం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ ఎంఎస్ఎంఇ, మస్తాన్ ఖాన్ ఎన్.జి.ఓ మరియు ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్, వి.టి.సి మేనేజర్ పి.మాధవ రెడ్డి, మురళి కృష్ణ - యస్.డి.సి ఇంచార్జ్, సీనియర్ పిఒ లు శ్రావణ్ కుమార్, సిబ్బంది శేషు, రవీందర్రెడ్డి, ట్రేనర్స్ శ్రీనివాస్, హజిమలన్ ఖాన్, టేక్నిషియన్ యాకుబ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




## సావిత్రి బాయి జన్మదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3 (జనంసాక్షి) :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు.సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మర ణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపుని చ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువా తో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం రె"ఢీ"

- కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శ్రమించాలి
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 03 (జనంసాక్షి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేశామని, ముఖ్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామని, ఆపార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని న్యూ ముకరంపురలో 64వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని గులాం అహ్మద్ ప్రారంభించారు. అజీముల్లా ఖాన్, మహమ్మద్ అక్బర్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో పలువురు యువకులు, డివిజన్ పెద్దలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. చేరిన వారికి ఎంఐఎం కండువా వేసి గులాం అహ్మద్ సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ లో 20డివిజన్లలో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, 15 కార్పొరేటర్లు గెలిపిస్తే, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి అభ్యర్థిని ఎంఐఎం నుంచి బరిలో ఉంచుతామని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పిన మాటను గుర్తు చేశారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఈసందర్భం గా గులాం అహ్మద్ హుస్సేన్‌ను, 64వ డివిజన్ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు బర్కత్ అలీ, మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన, శర్ఫుద్దీన్, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, అంజద్ ఖాన్ అసదుల్లా బేగ్, అజీముల్లా ఖాన్ మహమ్మద్ అక్బర్, డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ సమావేశాలకు రాకపోవడంపై సరికాదు : మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ సమావేశాలకు రాకపో వడం సరి కాదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బా బు అన్నారు. ఎంతో ప్రాధాన్యత ఉన్న నదీ జలాల విషయంపై చర్చ జరుగుతున్నప్పుడు వాళ్లు సభకు రాకపోవడం బాధకరం అన్నారు. శాసనసభను ఎందుకు చులకన చేస్తున్నారు..? అని మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన హక్కులను కాపాడే ప్రయత్నం చేసేం దుకు రాకపోవడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైందే సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటానికి అని చెప్పారు. శనివారం ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నదీ జాలాల అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు ఉన్న అనుమా నాలకు సమాధానం ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారన్నారు. మరి ఇవాళ ప్రధాన ప్రతిపక్ష బీఆర్ ఎస్ సభకు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ఇంత ప్రాధాన్యత గల అంశంపై చర్చిం చేందుకు రాలేదని.. శాసన సభ ను ఎందుకు చులకన చేస్తున్నా రని మండి పడ్డారు. రాష్ట్ర ప్రజలకు సమాధా చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీపై ఉందని అన్నారు.

### కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం..

# కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం "సిండికేట్ "



- రజాకర్ వారసుల పార్టీకి కరీంనగర్ అప్పగించడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం
- కరీంనగర్ రామరాజ్య పాలన తెస్తాం.. కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేస్తాం
- బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 02(జనంసాక్షి):** త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంలు ఒకటయ్యాయని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవాలనే ఆలోచనతో ఆ మూడు పార్టీలు లోపాయికారి ఒప్పందాల తో ముందుకు కొనసాగుతున్నాయని, నగరపాలక సంస్థను ఎంఐఎం చేతిలో పెట్టడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ లు రాజకీయాలు చేస్తున్నాయని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు. శనివారం రోజున కొత్తపల్లి లో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి బోయిన్పల్లి ప్రవీణ్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్పొరేషన్ ఎన్నిక కోసం బీజేపీ నేతలు అనుసరించాల్సిన విధానంపై ప్రవీణ్ రావు మార్గం నిర్దేశనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రజాకర్ వారసుల పార్టీ కాంగ్రెస్, బిఆర్ఎస్ ల అండ చూసుకొని కరీంనగర్ కార్పొరేషన్ కైవసం చేసుకుంటామని పగటి కలలు కంటుందని ఎద్దేవా చేశారు. దశాబ్ద కాలంగా కరీంనగర్లో ఎంఐఎం కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని, అలాంటి పార్టీ నేడు కరీంనగర్ కార్పొరేషన్ను కైవసం చేసుకుంటామని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాటి పాత మిత్రులు బిఆర్ఎస్, నేటి కొత్త మిత్రులు కాంగ్రెస్ తో కలిసి, లోపాయికారి ఒప్పందాలతో కార్పొరేషన్ ఎన్నికల కు వెళ్లే ఆలోచనలో ఎంఐఎం ఉందన్నారు. కరీంనగర్ పట్టణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ల రాజకీయ డ్రామాలను గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

కరీం నగర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, స్మార్ట్ సిటీతో కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలి పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన కృషి కారణంగా వందల కోట్ల నిధులతో కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయ న్నారు. కరీంనగర్‌లో రామరాజ్య పాలన తెస్తాం. కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్‌పై అవగాహన సదస్సు

**ములుగు బ్యూరో,జనవరి 03 (జనంసాక్షి):** ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగాడి శ్రీనివాస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జవహర్ నగర్ దగ్గర లో గల ఎర్రి గట్టమ్మ దగ్గర ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది.అలాగే లైసెన్స్ లేనిదే వాహనాలు నడపకూడదని ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. లైసెన్స్ లేని వాళ్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ వినోద్ రెడ్డి కానిస్టేబుల్ ప్రభాకర్ రవాణా శాఖ కార్యాలయ అధికార బృందం వాహనదారులు పాల్గొన్నారు.



## సమీకృత జిల్లా కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 3 (జనంసాక్షి):** సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.జిల్లా పాలనా ధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం కలెక్టరేట్ ఆవరణలో పారిశుధ్య తనిఖీ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా సందర్శకుల పార్కింగ్ స్థలం, ప్రధాన ద్వారం, ప్రధాన ఉద్యాన వనం తదితర ప్రాంతాలను పరిశీలించారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఐడిఓసి పరిసరాలను ఆదర్శంగా నిలపాలని జిల్లా పాలనాధికారి సూచిం చారు.ఈ సందర్భంగా అక్కడక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని గమనించి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణను ప్రతీ రోజూ పర్యవేక్షిం చాలని, ఎక్కడా కూడా అపరిశుభ్రంగా ఉండకూడదని, చెత్త చెదారం వెంట వెంటనే తొలగించాలని తిటనీఇ ప్రాంగణం కలియ తిరుగుతూ ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల పెంపకం పై దిశా నిర్దేశం చేశారు.ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేడు పున్న ధనుష్ సంతాప సభ



**జడ్చర్ల, జనవరి 3 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటకు చెందిన మాజీ వార్డు సభ్యులు పున్న సుధ కాశి విశ్వనాథ్ ల పెద్ద కుమారుడు కీ.శే పున్న ధనుష్ (18) దశదిన కర్మ, సంతాప సభను నేడు ఆదివారం వారి స్వగృహం అశోక్ నగర్ రోడ్ నెంబర్ 1 లో నిర్వహిస్తున్నట్లు కాశి విశ్వనాథ్ తెలిపారు. శనివారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ గత సంవత్సరం డిసెంబర్ 26న గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన తన కుమారుడి దశ దినకర్మ, సంతాప సభకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై ధనుష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. ఖీవనబీవబబి జూశ్రీబ బతితీ : సార్ దయచేసి వార్త మెయిన్ పేపర్ లో వచ్చేలా చూడగలరు.. ఎందుకంటే వాళ్లది ఒక ఆడ్ ఉంది. వాళ్లకు పేపర్ ఇస్తాను కాబట్టి ఈ వార్త కూడా మెయిన్ ప్రింటింగ్ లో ఉంటే బాగుంటుందని మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను..

# కర్ల రాజేష్‌ది లాక్‌అప్ డెత్తే..!





- పోలీసుల చిత్రహింసల వల్లే మరణం
- సిట్ విచారణ జరిపించాలి
- నిందితుల్ని కఠినంగా శిక్షించాలి
- మందకృష్ణ మాదిగ డిమాండ్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** కోదాడ నియోజక వర్గం చిలుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం నవంబర్ 15వ తేదీన జరిగిన కర్ల రాజేష్ మృతి కేసు తీవ్ర వివాదాస్పదంగా మారింది. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోనీ సబ్ జైలు, ఏరియా హాస్పిటల్‌ను మందకృష్ణ మాదిగ పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కేసు దేశంలో గతంలో జరిగిన లాక్‌అప్ డెత్ ఘటనలకు భిన్నంగా ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. సాధారణంగా లాక్‌అప్ డెత్ ఘటనల్లో ఫిర్యాదు నమోదు, ఎఫ్‌ఐఆర్,అరెస్ట్ అనంతరం కస్టడీలో చిత్రహింసలు జరిగి మరణాలు సంభవిస్తాయని ఆయన తెలిపారు. కానీ రాజేష్ కేసులో మాత్రం పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని అన్నారు. పోలీస్ రికార్డుల ప్రకారం, నవంబర్ 8వ తేదీ ఉదయం 10 గంటలకు రాజేష్‌పై ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు చూపించారు. అయితే అదే కేసులో రాజేష్‌ను అధికారికంగా అరెస్ట్ చేసిన సమయాన్ని నవంబర్ 9వ తేదీ మధ్యాహ్నం 1 గంటగా నమోదు చేశారు. అంటే, నవంబర్ 9వ తేదీ మధ్యాహ్నం 12:59:59 సెకన్ల వరకు రాజేష్ పోలీసుల అక్రమ నిర్బంధంలోనే ఉన్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితుల వాదన ప్రకారం, రాజేష్‌ను నవంబర్ 4వ తేదీ నుంచే పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశారని వారు చెబుతున్నారు. పోలీసులు నవంబర్ 10వ తేదీన రాజేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఫిర్యాదు, ఎఫ్‌ఐఆర్, రిమాండ్ కాపీలే తమ ఆధారాలని పోలీసులు చెబుతుండగా, బాధితులు మాత్రం రిమాండ్ సమయంలోనే రాజేష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యా డని ఆరోపిస్తున్నారు. కోర్టు ప్రాంగణంలో జడ్జి ఎదుట నిలబడే స్థితిలో కూడా రాజేష్ లేడని, అక్కడే ఇంజెక్షన్ ఇవ్వాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇది పోలీసు కస్టడీలో జరిగిన తీవ్రమైన థర్డ్ డిగ్రీ చిత్రహింసల ఫలితమేనని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నవంబర్ 16వ తేదీ నుంచి రాజేష్ మరణం పోలీసుల చిత్రహింసల వల్లే జరిగిందన్న ప్రచారం మొదలైంది. మొదట కొందరు పోలీసు అధికారులు దీనిని ఖండించినప్పటికీ, తరువాత లభించిన ఆధారాల నేపథ్యంలో ఒక అధికారిని సస్పెండ్ చేయగా, మరొక అధికారిని చిలుకూరు నుంచి సూర్యాపేట ఎస్పీ ఆఫీస్ కి అటాచ్ చేశారు. అయితే కేసును కప్పిపుచ్చే ప్రయత్నాలు జరిగాయని, నిజాలను సోషల్ మీడియాలో బయటపెడుతున్న వారిపై కేసులు పెడతామని హెచ్చరించారన్న ఆరోప ణలు కూడా ఉన్నాయి. అక్రమ నిర్బంధం, చిత్రహింసలు, ఆధారాల మార్పిడి, నిర్లక్ష్యం వంటి చర్యలు అన్నీ నేరాలేనని మందకృష్ణ మాదిగ స్పష్టం చేస్తున్నారు. అందుకే ఈ కేసు దర్యాప్తు నుంచి సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులను తప్పించి, జిల్లా పోలీసులకు సంబంధం లేని స్వతంత్ర సిట్‌ను ఏర్పాటు చేయాలని డీజీపీ శివధర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. "నేరం చేసినవారే కాదు, నేరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేసినవారూ నేరస్తులే" అని అన్నారు. రాజేష్ శరీరంపై బయట కనిపించే గాయాలు లేకుండా, లోపల తీవ్రమైన అనారోగ్యానికి గురిచేసే థర్డ్ డిగ్రీ పద్ధతులు ఉపయోగించారని వారు ఆరోపిస్తున్నారు. ఇవే చివరకు రాజేష్ మరణానికి కారణమయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రాజేష్ మృతి కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిజాలు వెలుగులోకి రావాలంటే నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా దర్యాప్తు జరగాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

# జీహెచ్‌ఎంసీ ఎన్నికల సన్నాహాల్లో డీసీసీ

### హైదరాబాద్ డీసీసీ దరఖాస్తులకు అపూర్వ స్పందన




**హైదరాబాద్, జనవరి 3 (జనంసాక్షి):** పార్టీ పదవుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించిన హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)కు విస్తృత స్థాయిలో స్పందన లభించింది. జనవరి 4 చివరి తేదీకి ముందు అనూహ్యంగా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు సమర్పించబడ్డాయని డీసీసీ అధ్యక్షుడు సయ్యద్ ఖాలిద్ సైఫుల్లా శనివారం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం, ఆసక్తికి ఇది నిదర్శనమని ఆయన చెప్పారు.తాజా దశగా, హైదరాబాద్ డీసీసీ త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఎన్నికల కోసం కార్యాచరణ రూపొందించేందుకు సిద్ధమవుతున్నట్లు ఖాలిద్ ప్రకటించారు. డీసీసీ పరిధిలోని అన్ని 44 డివిజన్ల వారీగా ఎన్నికల సన్నాహాలపై చర్చించేందుకు త్వరలోనే సమగ్ర వ్యూహ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పాతబస్తీ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలుంశ్రీతీవజీటఎ ప్రాభావం చూపడం ప్రారంభించా యని ఖాలిద్ చెప్పారు. ఇవి హైదరాబాద్ డీసీసీకి కేంద్రబిందువులుగా ఉన్న ప్రాంతాలని పేర్కొన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఉచితంగా మెరుగైన బియ్యం పంపిణీ మరియు ఇతర సంక్షేమ పథకాలతో పాతబస్తీ ప్రజల్లో 70 శాతం మంది ప్రత్యక్షంగా లాభపడుతున్నారని తెలిపారు. "భూమి స్థాయిలో మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా పాతబస్తీలోని ప్రజలు కాంగ్రెస్ పాలన ప్రయోజనాలను అనుభవిస్తున్నారు. ఇది గత ప్రభుత్వా ల్లో పూర్తిగా లోపించిపోయిన విషయం," అని ఖాలిద్ అన్నారు. ఎదురుచూస్తున్న పాతబస్తీ మెట్రో రైల్ ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నట్లు పేర్కొంటూ, నగర అభివృద్ధిపై ప్రభుత్వ ప్రతిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఖాలిద్, కాంగ్రెస్ పార్టీ దృష్టి కేవలం ఎన్నికలపై మాత్రమే కాకుండా అభివృద్ధిపై కూడా ఉందని స్పష్టం చేశారు. "పాతబస్తీ దశాబ్దాలుగా నిర్లక్ష్యం పాలైంది. కానీ ఇప్పుడు వాస్తవిక పురోగతి కనిపిస్తోంది. ఇది మొదటిపదమేగా. కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టబడిన ప్రాంతాల అభివృద్ధికి గంభీరంగా కట్టుబడి ఉంది," అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, మౌలిక సదుపా యాల పథకాల వల్ల ఏర్పడుతున్న సానుకూల దోహదం రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మారుతుందని ఖాలిద్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన అనంతరం, హైదరాబాద్ డీసీసీ కార్యవర్గ సభ్యుల తుది జాబితా త్వరలోనే ప్రకటిస్తామని ఖాలిద్ ధృవీకరించారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, సామర్థ్యాన్ని ఆధారంగా చేసుకుని ఉంటుందని తెలిపారు. ఎఐసీసీ పరిశీలకుల సూచన మేరకు మహిళలు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు. "ఈ పునఃరూపకల్పన ద్వారా కాంగ్రెస్ కేవలం తన ఆర్గనైజేషన్‌ను బలోపేతం చేయడమే కాకుండా, పట్టణ హైదరాబాద్‌లో ప్రజల నమ్మకాన్ని మళ్లీ పొందుతోంది," అని ఖాలిద్ పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోనూ ఐటీ పరిశ్రమలు విస్తరించాలి

### ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరిన దాసోజు శ్రవణ్

తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, తాను గతంలో ఐటీ పరిశ్రమలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఐటీ రంగం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్న ఆయన, ఈ పరిశ్రమ కేవలం పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ విస్తరించేలా వాతావరణాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామాల్లో కూడా ఐటీ పరిశ్రమలు ఏర్పాటు కావాలంటే అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించాలని సూచించారు. రూరల్ ఏరియాల్లో ఐటీ రంగం పెరిగితే యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడమే కాకుండా వలసలు కూడా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఉద్దేశిం చి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఐటీ పరిశ్రమలు స్థాపించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఐటీ ఇండస్ట్రీ ఖచ్చితంగా ఎదుగుతుంది. ఇప్పుడు అధికారం మీ చేతుల్లో ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్రాన్ని, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణను ముందుకు తీసుకెళ్లాలి అని దాసోజు శ్రవణ్ అన్నారు.

## ముసాయిదా ఓటర్ లిస్టులో అక్రమాలు

### కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు



**నిర్మల్ బ్యూరో, జనవరి03, (జనంసాక్షి):** నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటర్ లిస్టు తప్పుల తడకగా తయారైందని, అందులో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ బీజేపీ సీనియర్ నాయకులు శనివారం మున్సిపల్ కమిషనర్‌ను కలిశారు. గ్రామాలకు చెందిన ఓటర్లను నిర్మల్ పట్టణ వార్డుల్లో చేర్చడం, అలాగే సంబంధం లేని వ్యక్తుల ఓట్లను మెజారిటీ ఉన్న వార్డుల్లో అక్రమంగా నమోదు చేయడం జరిగిందని వారు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించి, వెంటనే తప్పులున్న ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, 2019లో ఉన్న మున్సిపల్ ఓటర్ లిస్టును ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత లిస్టును పరిశీలిస్తున్నామని తెలిపారు. గుర్తించిన అన్ని తప్పులను సరిదిద్ది, త్వరలో విడుదల చేయనున్న తుది ఓటర్ లిస్టులో అవసరమైన అన్ని సవరణలు చేస్తామని హామీ ఇచ్చారు.

## శంషాబాద్ జోన్‌లో ఆస్తి పన్ను వసూళ్లపై సమీక్ష

### మార్చి 31లోపు బకాయిలు వసూలు చేయాలని ఆదేశాలు




**రాజేంద్రనగర్, జనవరి 3 (జనంసాక్షి):** హైదరాబాద్ మహా నగరం శంషాబాద్ జోన్ పరిధిలోని ప్రజలు సకాలంలో ఆర్సి పన్ను బకాయిలు చెల్లించి, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని శంషాబాద్ (సర్కిల్ 18)జోనల్ కమిషనర్ కె చంద్రకళ, కమిషనర్ సుమన్ రావులు పేర్కొన్నారు. శనివారం జోనల్ కార్యాలయం అధ్యక్షతన ఆస్తి పన్ను బకాయిలు వసూళ్లు, పారిశుధ్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు సర్కిళ్లైన ఆదిబట్ల, బడంగ్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు కు నెట్ సమయంలో ఆశ పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ పరిధిలో మొత్తం 1,60,986 అసెస్‌మెంట్లు ఉండగా, డిమాండ్: రూ.17,042.12 లక్షలు వసూళ్లు, రూ.5, 458.38 లక్షలు బాకీ: రూ.11,583.74 లక్షలుగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మార్చి 31తో ముగిసే ఆర్థిక సంవత్సరంలోపు పెండింగ్ ఆస్తి పన్నుల ను వసూలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ ఆస్తి పన్నును ఆన్‌లైన్, డీడీ లేదా చెక్ చెల్లించవచ్చని జోనల్ కమిషనర్ తెలిపారు.

# సామాజిక రుగ్మతలను తొలగించేందుకు కృషి చేయాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జనవరి 3 (జనంసాక్షి):** విద్యార్థులకు విద్యా బోధనతోపాటు సామాజిక రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.దేశ తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. 19వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పిం చేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు పూలే విశేష కృషి చేయగా, ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు. ఆమె స్ఫూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్యవివాహాలను చేస్తున్నారని, సామాజిక రుగ్మతులను రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. బాలికలు ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధనను అందించి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, అందుకు మీరంతా కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికైన మీరంత ఇంకా బాధ్యతతో విద్యను అందించాలని అన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకానున్న జిల్లా కలెక్టర్

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**రేగోడు, జనవరి03(జనంసాక్షి):** మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వినూత్న ఆలోచనతో జిల్లా కేంద్రంతో పాటు స్థానిక మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ఈ సోమవారం నుండి ప్రజావాణి పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ రోజు కలెక్టర్ స్వయంగా రేగోడు మండల కేంద్రంలో హాజరుకానున్నారు. ప్రజల దూర బారాల్ని తగ్గించడం,ప్రజల సమయాన్ని వృధా చేయకుండా,ప్రయాణ బత్యాలని వృధా చేయకుండా ఉండేందుకు ఒక వినూత్నమైన ఆలోచన చేయడం జరిగిందని దాన్ని ప్రతిష్టపరిచేందుకు ప్రతి వారం కలెక్టర్ కూడా ఒక్కొక్క మండల కేంద్రంలో పాల్గొంటారని,సోమవారం నుంచి ఆయా మండల కేంద్రాల్లోని ప్రజలందరూ తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయలలో సమస్యల ఫిర్యాదులను అధికారులకు తెలుపవచ్చున్నారు. అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పొగమంచులో అప్రమత్తంగా ఉండండి

### సైబరాబాద్ పోలీసుల సూచన



**శేరిలింగంపల్లి, జనవరి 03 (జనంసాక్షి) :** శీతాకాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటున్నందున ప్రయాణికులు, వాహనదారులు అప్రమత్తతతో వ్యవహరించాలని సైబరాబాద్ పోలీసులు సూచిస్తున్నారు. ఈమేరకు శనివారం పోలీసు అధికారులు సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ప్రజలకు పలు సూచనలు చేశారు. చలికాలంలో అప్పుడప్పుడు పొగమంచు ముసురుకోవడంవల్ల రోడ్లపై పాదాచారులు, ద్విచక్రవాహనదారులు అప్రమత్తతతో వ్యవహరించాలని, ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా... ప్రమాదం పక్కనే ఉన్నట్లని తెలిపారు. ఈ క్రమంలో సైబరాబాద్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, హైవేలు, ప్రధాన నగర రహదారులపై అధిక జాగ్రత్త అవసరమని సూచించారు.

- పాదచారులు పొగమంచు పడే సమయంలో అవసరమైతేతప్ప రోడ్లపైకి రాకపోవడమే మంచిదన్నారు.
- రోడ్లను దాటేటప్పుడు రెండు వైపులా చూసి జాగ్రత్తగా రోడ్డు దాటాలి.
- నల్లటి లేదా ముసక బట్టలు ధరిస్తే డ్రైవర్లు ప్రయాణికులను, ఇతర వాహనదారులను గుర్తించే అవకాశాలు తక్కువ.
- రోడ్లపై వేగంగా నడవకండి, ప్రత్యేకంగా జంక్షన్లు, వంపు రోడ్ల దగ్గర జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.
- పొగమంచు పడే సమయంలో రోడ్లపైకి రాకుండా ఉండడం అత్యంత సురక్షితం.
- ద్విచక్రవాహనదారులు పొగమంచులో వేగంగా వెళ్ళకండి, నెమ్మది గా ముందుకు సాగండి.
- హెడ్‌లైట్స్, ఫాగ్ లైట్లు, టెయిల్ లైట్లు పరిశుభ్రంగా ఉంచి సరిగ్గా ఆన్ చేయండి.
- వాహనాల మధ్య కనీస సురక్షిత దూరం పాటించండి.
- బ్రేక్ ఒక్కసారిగా కాకుండా సాఫీగా వాడండి.
- టర్న్ లేదా లేన్ మార్పు ముందు ఇండికేటర్స్ ఆన్ చేయండి.
- రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించండి, హెల్మెట్ వైజర్ పరిశుభ్రంగా ఉంచండి.
- రెండు చేతులతో స్టీరింగ్ పట్టండి, డ్రైవింగ్ సమయంలో మొబైల్ లేదా ఇతర దృష్టి మళ్లించే పనులు చేయవద్దు.
- వాహన రిఫ్లెక్టర్లు స్పష్టంగా ఉంచండి.
- టార్చ్, రిఫ్లెక్టర్లు, అవసరమైన టూల్స్‌తో ఎమర్జెన్సీ కిట్ సిద్ధంగా ఉంచండి.
- గ్రిప్ ఉన్న టైర్లు వాడండి.
- విండ్‌షీల్డ్ పరిశుభ్రంగా ఉంచి డిఫాగర్ / యాంటీ ఫాగ్ మోడ్ ఉపయోగించండి.
- లేన్ మార్పులు చేయవద్దు. లేన్ మార్కింగ్‌లను గమనించండి.
- టూ-వీలర్ వాహనదారులు ఉదయం వేగంగా వెళ్ళకూడదు.
- క్రూయిజ్ కంట్రోల్ వాడకండి.
- వాహనం ఆపినప్పుడు మాత్రమే హజార్డ్ లైట్లు ఆన్ చేయండి.
- డ్రెస్ మరియు హెల్మెట్ వైజర్ పరిశుభ్రంగా ఉంచండి.
- రోడ్లలో అడ్డంకులు, వంపులు, జంక్షన్ల దగ్గర వేగాన్ని తగ్గించండి.
- పొగమంచు ప్రభావిత ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీస్ సూచనలను పాటించండి.
- ఒకసారి వేగాన్ని నెమ్మదిగా పెంచండి లేదా తగ్గించండి; ఒక్కసారిగా వేగ నియంత్రణ మార్పులు చేయకండి.
- పెద్ద వాహనాలు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు వేసుకోవాలి; హెడ్లైట్లు, టెయిల్ లైట్లు ఎప్పుడూ ఆన్‌లో ఉంచాలి.
- ఓఆర్ఆర్లో, హైవేల్లో పొగమంచు తీవ్రంగా ఉండే సమయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోండి.
- ఎమర్జెన్సీ సమయంలో ఎడమ వైపు లేన్‌లో వాహనాన్ని ఆపండి; అకస్మాత్తుగా ఆపవద్దు.
- డ్రైవర్ తగిన విశ్రాంతి తీసుకోవాలి; అలసట ప్రతిస్పందన సమయాన్ని తగ్గిస్తుంది.
- గ్రామీణ రహదారులపై సంచరించే జంతువులపై అప్రమత్తంగా ఉండండి.

## 3 వేల గజాల పార్కు స్థలాలను కాపాడిన హైడ్రా

### రూ. 35 కోట్ల విలువైన స్థలాల చుట్టూ ఫెన్సింగ్




**హైదరాబాద్ జనవరి 3 (జనంసాక్షి):** కూకట్‌పల్లి పరిధి లోని 3 వేల గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు పార్కులను హైడ్రా శనివారం కాపాడింది. ఇలా కాపాడిన భూమి విలువ రూ.35 కోట్ల వరకూ ఉంటుంది. భాగ్యనగర్ ఫేజ్3 కాలనీలో రెండు పార్కులు కబ్జాకు గరయ్యాయని హైడ్రా ప్రజావాణికి అక్కడి నివాసితుల సంక్షేమ సంఘం ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు వివిధ శాఖలతో హైడ్రా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్వే నంబరు 197తో పాటు 200లలో 36 ఎకరాలలో భాగ్యనగర్ ఫేజ్- 3 పేరిట హుడా అనుమతి పొందిన లే ఔట్ 1987లో ఏర్పడింది. 357 ప్లాట్లతో ఏర్పడిన ఈ కాలనీలో రెండు పార్కులు ఆక్రమణకు గురయి నట్టు గుర్తించారు. 2 వేల గజాల పార్కులో సగం వరకూ కబ్జా అవ్వగా.. ఎకరం విస్తీర్ణంలో ఉన్న పార్కులో వెయ్యి గజాల వరకూ ఆక్రమణకు గురైనట్టు పేర్కొంటూ నివేదిక సమర్పించారు. ఈ నివేదిక మేరకు హైడ్రా కమిషనర్ ఆదేశాలతో శనివారం ఈ ఆక్రమణలను అధికారులు తొలగించారు. రెండు పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి పార్కు స్థలాలుగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు.

## నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

### బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 3 (జనంసాక్షి):** నారాయణపేట చేనేత చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, మరింత నైపుణ్యంతో తక్కువ సమయంలో ఎక్కువ చీరలను నేసి వ్యాపారం పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్ లో నారాయణపేట చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం లో భాగంగా 72 మంది చేనేత కార్మికులకు మగ్గలు, చేనేత అధునాతన యంత్రాలు, పరికరాలు జక్కడ్స్, ఫ్రేమ్ లూన్, వైడింగ్ మిషన్, ఫిర్కం డబ్బా,ఫిట్ లను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. నారాయణపేట లో నేసిన చేనేత చీరలకు మహారాష్ట్రలో డిమాండ్ ఎక్కువగా ఉందనీ,ఎక్కువ ఆదాయం పెంచుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు, చేనేత కార్మికులకు చేనేత పథకాల పైన నేతన్నలకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ఉన్న అనుమానాలు, అపోహలను అధికారులు తొలగించాలన్నారు. ఇప్పటివరకు మూడు విడతలు పూర్తి కావాలి.. కేంద్ర ప్రభుత్వం నుంచి వర్క్ షెడ్లు కూడా వస్తాయనీ, వర్క్ షెడ్ అనేది హౌసింగ్ స్కీమ్ లో భాగం అన్నారు. ఎంతమంది కి వర్క్ షెడ్లు అవసరమో అధికారులు గుర్తించి కేంద్రానికి పంపాలని ఆదేశించారు.చేనేత కార్మికులకు పని ఒత్తిడి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. యంత్రాల ఉపయోగంతో శారీరక శ్రమ తగ్గుతుందనీ చెప్పారు. నారాయణ పేట చేనేత చీరలు మంచి క్వాలిటీ తో ఉత్పత్తి అవుతున్నాయనీ ఎగుమతి చేయగలిగితే నేతన్నలు లాభం పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్డీవో రామచం దర్ నాయక్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు బాబు, సహాయ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, హెచ్డబ్ల్యు సిఎస్ కోటకొండ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు, చిన్న జట్రాం చేనేత అధ్యక్షులు ఆంజనేయులు సొసైటీ అధ్యక్షుడు బత్తుల సతీష్, క్లస్టర్ అధ్యక్షులు శ్రీనివాస్, పాల్గొన్నారు.


# రాష్ట్రవ్యాప్తంగా 'ఐ కేర్ క్లినిక్స్'

- డే కేర్ క్యాన్సర్ సెంటర్ల తరహాలోనే ఏర్పాటు
- సరోజినీ దేవి ఐ హాస్పిటల్ 'హబ్'గా సేవలు
- శాసనమండలిలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రజలకు కంటి వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 'ఐ కేర్ క్లినిక్స్' ఏర్పాటు చేయబోతున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. శాసనమండలిలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డే కేర్ కేన్సర్ సెంటర్లు ప్రారంభించామని, కేన్సర్ స్క్రీనింగ్, డయాగ్నసిస్, కీమోథెరపీ వంటి సేవలు ఈ క్లినిక్‌లలో అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. కేన్సర్ పేషెంట్లు కీమో థెరపీ కోసం హైదరాబాద్ వరకూ రావాల్సిన అవసరం లేకుండా, జిల్లా కేంద్రాల్లోని డే కేర్ కేన్సర్ సెంటర్లలో సేవలు అందిస్తున్నామన్నారు. దీంతో ఎంఎన్‌జే హాస్పిటల్ మీద పేషెంట్ లోడ్ కూడా తగ్గిందని మంత్రి తెలిపారు. కేన్సర్ కేర్ సెంటర్ల తరహాలోనే, ప్రజలకు నిరంతర కంటి వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఐ కేర్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లడించిన ముఖ్యాంశాలు:'ఐ కేర్ క్లినిక్స్' – నూతన విధానం:ప్రస్తుత జీవనశైలి, స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో కంటి సమస్యలు అధికమవుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని కంటి వెలుగు తరహాలో తాత్కాలిక శిబిరాలకు పరిమితం కాకుండా, శాశ్వత ప్రాతిపదికన వైద్యం అందించేలా 'ఐ కేర్ క్లినిక్స్'ను ఏర్పాటు చేస్తున్నాం. ఈ క్లినిక్‌ల నిర్వహణలో సరోజినీ దేవి కంటి ఆసుపత్రి 'హబ్'గా వ్యవహరిస్తుంది. హబ్ మరియు క్లినిక్‌ల మధ్య సమన్వయం కోసం, స్క్రీనింగ్, సర్జరీలను పర్యవేక్షించడానికి ఒక ఆప్తాల్మాలజీ నిపుణుడిని 'నోడల్ ఆఫీసర్'గా నియమించడం జరిగింది. రాష్ట్రంలో కంటి వ్యాధుల తీవ్రతను అధ్యయనం చేయడానికి, సరైన చికిత్సా విధానాలను సిఫార్సు చేయడానికి ఇప్పటికే ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశాం. ఈ కమిటీ నివేదిక ఆధారంగా ఐ కేర్ సెంటర్ల పనితీరుపై, విధి విధానాలపై తుది నిర్ణయం తీసుకుంటాం. గతంలో రెండు విడతలుగా నిర్వహించిన 'కంటి వెలుగు' కార్యక్రమానికి సంబంధించిన వివరాలను మంత్రి సభ ముందుంచారు. 2018లో తొలి విడత, 2023లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారని మంత్రి వెల్లడించారు. స్క్రీనింగ్, కండ్లద్దాల పంపిణీకే కార్యక్రమాన్ని పరిమితం చేశారని మంత్రి గుర్తు చేశారు. 9.3 లక్షల మందికి కంటి ఆపరేషన్లు అవసరం అని డాక్టర్లు గుర్తించినప్పటికీ, ఆపరేషన్లు చేయించకుండానే కార్యక్రమాన్ని ముగించారని మంత్రి తెలిపారు. దశాబ్దాల క్రితమే రాష్ట్రంలో కంటి వైద్యానికి సంబంధించిన సేవలు అందుబాటులోకి నాటి ప్రభుత్వాలు తీసుకొచ్చాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. 1951లో ఏర్పాటైన సరోజినీ దేవి కంటి ఆసుపత్రి ఏడు దశాబ్దాలుగా సేవలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం 35 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, 64 ఏరియా ఆసుపత్రుల్లో కంటి వైద్య విభాగాలున్నాయి. ప్రతి జనరల్ ఆసుపత్రిలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు అందుబాటులో ఉండగా.. ఏరియా ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారు. అన్ని చోట్ల కంటి శస్త్రచికిత్సల కోసం ఆపరేషన్ థియేటర్లు సిద్ధంగా ఉన్నాయి. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం: 1976 నుంచి అమలవుతున్న జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్నాం. గత రెండేళ్లలో (2024 మరియు 2025లో కలిపి) రికార్డు స్థాయిలో 6,12,973 మందికి క్యాటరాక్ట్ (శుక్లాల) ఆపరేషన్లు విజయవంతంగా చేయించాం. పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. గత రెండేళ్లలో 33,65,832 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన 76,176 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశాం. కేవలం పరీక్షలే కాకుండా, కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరికీ అవసరమైన శస్త్రచికిత్సలు కూడా అందించి సంపూర్ణ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతానికి ఆసుపత్రులను అనుసంధానం చేస్తున్నామన్నారు. పేదవారి ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత.వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా సేవలను అందించటం వరమన్నారు. శాసన మండలి లో రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆర్ఎంపీ, పీఎంపీలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలిపారు. పేదవారి ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య , ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర విద్య , వైద్య శాఖల మంత్రిగా సేవలను అందించటం వరం గా భావిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలను అందిస్తున్న సబ్ సెంటర్స్, ఆరోగ్య మందిర్‌లను, సీహెచ్‌సీ కేంద్రాలను, ఏరియా ఆసుపత్రులను, జీజీహెచ్‌లకు అనుసంధానం చేస్తున్నామన్నారు.



# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి

**హైదరాబాద్, జనవరి 3 (జనంసాక్షి) :** పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు– చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

# అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని
- దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని డిమాండ్

**హైదరాబాద్, జనవరి 3 (జనంసాక్షి) :** హైదరాబాద్ మహా నగరాన్ని అడ్డగోలుగా విభజిస్తున్నారని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గూగల్ మ్యాప్ ఆధారంగా హైదరాబాద్‌ను విభజించినట్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానందతో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కానీ ఎంతో చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ఇష్టమొచ్చినట్లు విభజిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇతరత్రా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు. మద్దతిచ్చే పార్టీలతో కలిసి నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలను విభజిస్తున్నారని అన్నారు. జంట నగరాల ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని తలసాని ఆరోపించారు. సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చి చూడమని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. మహానగర విభజన పై కాంగ్రెస్ నాయకులకు కనీసం అవగాహన లేదని తలసాని విమర్శించారు. డివిజన్లను కూడా సరిగా విభజించలేదని అన్నారు. 24 నియోజకవర్గాలు ఉన్న మహానగరాన్ని విభజిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదని తెలిపారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం బిఆర్ఎస్ హయాంలో 150 డివిజన్లు చేశామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహానగరాన్ని ఇష్టమొచ్చినట్లు విభజిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు నగరం మొత్తం తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు. దీనిపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాడతామని తెలిపారు. అసెంబ్లీలో కూడా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంతోమంది ముఖ్య మంత్రులను, స్పీకర్లను చూశాం.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రి, స్పీకర్‌ను చూడలేదని అన్నారు.

# సమస్యలపై బిజెపి ఎమ్మెల్యే ప్రస్తావన

- చనాక కోరాట నిర్వాసిత సమస్యలపై పాయల శంకర్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి3 (జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు శనివారం ప్రారంభం అయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టులు, నిర్వాసిత రైతులకు పరిహారం, సాగునీటి సౌకర్యాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు బీజేపీ ఎమ్మెల్యేలు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతుల సమస్యలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభలో లేవనెత్తారు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు లక్షల రూపాయలే పరిహారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. పదేళ్లు అయ్యిందన్నారు. నీళ్లు రాలేదని.. పరిహారం రాలేదని ఆదిలాబాద్ రైతులు పాదయాత్రగా హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జైనాథ్‌పూర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని... ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలిసినా ఫైళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాల్లో సాగునీరు అందుతుందన్నారు. రైతులకు భారీ లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.2,000 కోట్లు కేటాయించాలని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లు విడుదల చేస్తేనే నిజాంసాగర్ కాలువల ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, స్వరాష్ట్రంలోనూ నిజామాబాద్ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నవ్వుతూనే ఉన్నారని, కానీ సమస్యలపై స్పష్టమైన చర్యలు లేవని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆరోపించారు.



### భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకం పరిచయం చేసిన ఉమర్ ఫారూఖ్ ఖాన్

**గుంటూరు (జనంసాక్షి) :** గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు విచ్చేసిన సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహకి ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మరియు భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తక రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహకి భారతీయ ముస్లిం లెజెండ్స్ భారత దేశ నిర్మాణంలో ముస్లిం దేశ భక్తుల పాత్ర పుస్తకాన్ని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ పరిచయం చేశారు. భారత దేశ నిర్మాణంలో ముస్లిం దేశభక్తులు పాత్ర పై పుస్తకశీ చూసిన సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ సామాజిక సేవకుడు కవి రచయిత కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్‌ను భుజం తట్టి ప్రశంసించారు.

# ఉమ్మడి ఏపీలోనూ ఇలా జరగలేదు

- స్పీకర్ తీరు బాధాకరమన్న గంగుల కమలాకర్



**హైదరాబాద్, జనవరి 3 (జనంసాక్షి) :** ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొని పోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు. నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మేం భజన చేయాలా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ హుందాగా నడిచిందని తెలిపారు. గత స్పీకర్ ప్రతిపక్షాలకు తగినంత సమయం ఇచ్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుత స్పీకర్ బీఆర్ఎస్ సభ్యుల గొంత నొక్కేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి భజన చేసేందుకు అసెంబ్లీకి వెళ్లాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్, సీఎం సభ సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు.

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

- మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు
- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు


**హైదరాబాద్, జనవరి 3 (జనంసాక్షి) :** మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

# ల్యాండ్ స్కేపింగ్ సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు బ్యూరో, జనవరి 3 (జనంసాక్షి) :** శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ పునరుద్ధరణ పనులు,ల్యాండ్ స్కేపింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్,డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,భక్తులను ఆకట్టుకునే విధంగా సహజ సిద్ధ ప్రకృతి వనంలా ఉండే విధంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో ప్రాకారపు రాతి స్తంభాలపై బ్రాకెట్స్ లను, ప్రధాన ఆర్చి రాతి స్తంభాలపై పిటి బీమ్స్ వెంటనే అమర్చాలని అన్నారు. జాతర సమీపిస్తున్న తరుణంలో నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని, వనదేవతల సందర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని,ఆలయ ప్రాంగణ పరిసరాలలో,జంపన్న వాగు మరియు ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఎప్పటికప్పుడు వ్యర్థాల సేకరణ,పరిశుద్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య, దేవాదాయ శాఖ అధికారి వీరస్వామి,ఎఫ్డిఓ రమేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370